20-6Pg1exHMNWJQEBPRCK.qxd:20-6Pg1exHMNWJQEBPRCK.qxd 1/1/02 6:42 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

20-6-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 141 పేజీలు: 12 వెల: 6.50


తమిళనాట కల్తీ మద్యానికి 9 మంది బలి 2లో

ఢిల్లీలో భారీగా వడగాడ్పులు: 15 మంది మృతి 4లో

# పాలన గాడిలో పెడతా

**• అధికారులు అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలి • పరిధికి మించి తప్పులు చేసిన వారిపైనే చర్యలు • ప్రతి వాగ్దానం అమలు చేస్తా: సిఎం చంద్రబాబు**



**విజయవాడ,జూన్19.ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో ప్రజలకు చేసిన ప్రతి వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.ఇప్పటికే సామాజిక ఫించనులు పెంచామన్నారు.ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకం విషయంలో నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తామన్నారు.ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పట్టుగొమ్మలుగా అధికార యంత్రాంగం వ్యవహరించాలని సూచించారు. అధికారులు అంకితభావంతో ప్రజలకు సేవ చేసే దిశలో అడుగులు ముందుకు వేయాలి తప్పించి రాజకీయ నేతలు చెప్పింది చేయ కూడదన్నారు.గత అయిదేళ్ల కొందరు అధికారుల వ్యవహరించిన తీరువల్ల ప్రభుత్వ పాలనా వ్యవస్థ అస్తవ్యస్థంగా మారిందన్నారు. సిఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి పూర్తి స్థాయిలో వివిధ శాఖలపై క్షణంగా పరిశీలిస్తూ సమీక్షించారు.ఆయా శాఖల్లో వివిధ పెండింగ్ డాక్యుమెంట్లు.ఇతరంశాలపై ఆయన సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019కి ముందు తమ ప్రభుత్వ హయంలో చేసిన అభివృద్ధి పనులు పెండింగ్ ఫైల్స్ చేరడం బాధకలిగిస్తోందన్నారు..అఖిల భారత సర్వీసులకు చెందిన కొందరు అధికారులు గత ఐదేళ్లలో వ్యవహరించిన తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని, అసంతృప్తిని వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు బాధ్యతలను స్వీకరించిన సందర్భంలోను, పలువురు ఉన్నతాధికారులు తనను కలిసి అభినందిస్తున్న వేళ ఆయన చాలా నిష్కర్షగా వ్యాఖ్యానించారు.తాను ఈ అంశాలను వేటిని పట్టించుకోను, కక్షసాధింపులు ఉండవన్నారు. అయితే పరిధికి మించి తప్పులు చేసిన వారు ఆ పరిధిలో చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాలన్నారు. కొన్ని సందర్భాల్లో ఐఎఎస్, ఐపిఎస్ వంటి గౌరవప్రదమైన సర్వీసులో ఉన్న అధికారులు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తారని తాను భావించలేదన్నారు.

'నాకేదో అన్యాయం జరిగిందన్న బాధ లేదు. నాకు జరిగిన అన్యాయం గురించి నేనెప్పుడూ మాట్లాడను. రాష్ట్రానికి జరిగిన అన్యాయం గురించి మళ్లీ మీతో వివరంగా మాట్లాడతాను' అని వారికి స్పష్టంచేశారు. వ్యవస్థలను మళ్లీ పరిపాలన గాడిలో పెడతానని అన్నారు.పరిపాలన భ్రష్టుపట్టడంలో కొందరు అధికారులు పోషించిన పాత్రపై ఆయన తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ విభాగాలన్నీ నిస్తేజమయ్యాయని, వ్యవస్థలన్నీ గాడి తప్పాయని మండిపడ్డారు. 2014-19 మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పింఛను పథకానికి పెట్టిన "ఎన్టీఆర్ భరోసా" పేరునే ఇప్పుడు కుడా కొనసాగించనున్నారు. వృద్ధులు,వితంతువు,ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు,కళాకారులకు ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల ఫించన్‌ను పెంచి ఒకేసారి రూ.4వేలు అందజేయనున్నారు. వీరికి ఏప్రిల్ నుంచే పెంపును అమలు చేయనున్నారు. జులై1 పింఛను కింద వీరికి రూ.7వేలు అందిస్తారు.ఇందులో ఏప్రిల్,మే,జూన్ నెలల్లో రూ.3వేలు మాత్రమే జమచేసినందున మిగిలిన రూ.1000ని జులైతో కలిపి ఇస్తారు. దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.3వేలను ఒకే సారి రూ.6 వేలకు పెంచారు. పూర్తి >>2



బుధవారం డిప్యూటీ సిఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్

## పంచాయతీరాజ్ వ్యవస్థ ఇక బలోపేతం 2లో

**మంత్రిగా అధికార బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్**

**పలు దస్త్రాలపై సంతకాలు చేసిన డిప్యూటీ సిఎం**

## నేడు అమరావతిలో సిఎం పర్యటన

**ఉండవల్లిలోని ప్రజావేదిక నుంచి ప్రారంభం**

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల20న రాజధాని అమరావతి ప్రాంతంలో పర్యటించనున్నారు.ఉండవల్లిలోని ప్రజావేదిక నుంచి ఉదయం 11గంటలకు పర్యటన ప్రారంభమవుతుంది. 2015 అక్టోబరు 22న ఉద్దండురాయుని పాలెంలో రాజధాని శంకుస్థాపనజరిగిన ప్రాంతాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించనున్నారు.అనంతరం సీడ్ యాక్సిస్ రోడ్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు,మంత్రులు,న్యాయమూర్తులు.,గృహ సముదాయాలు,ఐకానిక్ నిర్మాణాల కోసం పనులు మొదలుపెట్టిన సైట్‌లను పరిశీ >>2

## కొత్త డిజిపిగా ద్వారకా తిరుమలరావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్19:** ఎపి డిజిపిగా సిహెచ్ ద్వారకా తిరుమలరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. 1989 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ అధికారి ద్వారకా తిరుమలరావు, బుధవారం మధ్యాహ్నమే సిఎం చంద్రబాబును సిఎం ఆఫీస్‌లో కలిశారు. ఆ సమయంలోనే సిఎం ఆయన్ను డిజిపిగా నియమిస్తున్నట్లుగా సమాచారం ఇచ్చారని తెలుస్తోంది.

## గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు 100 రోజుల ప్రణాళిక

**దిశ స్టేషన్ల పేరుమార్చుతాం**

**హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనిత**

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దిశలో ఎవ్వరైనా వ్యవహరించాలని చూస్తే వారు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు.లైంగిక వేధింపులకు పాల్పడే వారిని అసలు వదిలేదన్నారు.దిశ చట్టాన్ని అనుసరించి ఏర్పాటైన పోలీసుస్టేషన్లు కొనసాగిస్తామన్నారు. దిశ పేరును మారుస్తామని స్పష్టం చేసారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఒక కార్యచరణతో ముందుకు వెళ్తామ >>2



బుధవారం హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వంగలపూడి అనిత




20-6pg2exHMNWJQE.qxd:20-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:48 AM Page 1





బుధవారం రాజ్‌గిర్‌లో ఉన్న నలంద విశ్వవిద్యాలయం నూతన క్యాంపస్‌ను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

# 'నలంద'కు కొత్త వెలుగు

## విశ్వవిద్యాలయాన్ని పునఃప్రారంభించిన ప్రధాని మోడీ

**పాట్నా, జూన్ 19:** అగ్నిజ్వాలలు పుస్తకాలను కాల్చగలవు, జ్ఞానాన్నిమాత్రం కాదు అని నలంద విశ్వవిద్యాలయ నూతన క్యాంపస్ ప్రారంభోత్సవ సభలో ప్రధాని మోడీ పేర్కొన్నారు. బీహార్‌లోని రాజ్‌గిర్‌లో ఉన్న నలంద విశ్వవిద్యాలయంలోని నూతన ప్రాంగణాన్ని మోడీ ప్రారంభించారు. కొత్త క్యాంపస్‌కు వెళ్లడానికి ముందు ప్రధాని యునెస్కో వారసత్వ కట్టడం నలంద మహావిహార విజిట్ చేశారు. నలందలో ఉన్న ప్రాచీన కళలకు చెందిన శిథిలాలను ఆయన పరిశీలించారు. అయితే కొత్తగా నలంద విద్యాసంస్థను 2010లో ప్రారంభించారు. 2014 నుంచి ఇది ఫంక్షనింగ్‌లో ఉంది. ప్రాచీన నలంద యూనివర్సిటీ 5వ శతాబ్దం నుంచి ఉన్నది. ఆ రోజుల్లో ప్రపంచదేశాలనుంచి విద్యార్థులు వచ్చి చదువుకునేవారు. సుమారు 800 యేళ్ల పాటు నలంద విద్యాసంస్థ వర్ధిల్లింది. అయితే 12వ శతాబ్దంలో విదేశీయుల దండయాత్రతో ప్రాచీన నలంద విద్యాసంస్థ ధ్వంసమైంది. విద్యాసంస్థ పునఃప్రారంభసభలో మోడీ మాట్లాడుతూ నలంద కేవలం భారతదేశ పునరుజ్జీవన భూమిక మాత్రమే కాదు. దీనికి ప్రపంచంతో పాటు ఆసియాలోని అనేక దేశాల వారసత్వంతో అనుబంధం ఉందని అన్నారు. నలంద విశ్వవిద్యాలయ పునర్నిర్మాణంలో మన భాగస్వామ్య దేశాలు కూడా పాలుపంచుకున్నాయని, ఆయా స్నేహపూర్వక దేశాలకు అభినందనలు తెలుపుతున్నానని మోడీ పేర్కొన్నారు. నలందలోని ఈ కొత్త క్యాంపస్ భారతదేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి పరిచయం చేయనున్నదని మోడీ పేర్కొన్నారు. బలమైన మానవ విలువలపై నిలబడే దేశం మనదని, చరిత్రను పునరుద్ధరించడం ద్వారా మెరుగైన భవిష్యత్తుకు పునాది వేయడం ఎలాగో మనకు తెలుసన్నారు. నలంద అంటే ఒక గుర్తింపు, గౌరవం, ఒక విలువ, ఒక మంత్రం, ఒక [illegible] కథ. నలంద [illegible] అగ్ని జ్వాలల్లో పుస్తకాలు కాలిపోవచ్చు, కానీ అవే అగ్ని జ్వాలలు జ్ఞానాన్ని నాశనం చేయలేవని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీహార్ గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్, సిఎం నితీశ్ కుమార్, విదేశాంగ మంత్రి జైశంకర్ పాల్గొన్నారు.

## సిఎం పర్యటన

>> లించనున్నారు. గత ప్రభుత్వం అయిదేళ్ల తన పాలనలో రాజధాని నిర్మాణాలను నిలిపివేసిందని చంద్రబాబు ఆరోపించారు. భవనాలను పాడుబెట్టారని దుయ్యబట్టారు. 70నుంచి 80శాతం నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలను సైతం గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. గతంలో ప్రతి పక్షనేతగా రాజధాని పర్యటనకు వెళ్లిన సందర్భంలో అప్పటి ప్రభుత్వం అడ్డుకుందన్నారు, ఆయన సిఎం హోదాలో రాజధాని ప్రాంతంలో పర్యటించి నిర్మాణస్థితి గతులను తెలుసుకోనున్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థ ఇక బలోపేతం

**విజయవాడ, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ స్థానికసంస్థలను, పంచాయతీరాజ్ శాఖను అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దుతామని ఏపి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్ శాఖలో వినూత్నమైన మార్పులు తీసుకుని వస్తామన్నారు. అడవుల విస్తరణ, పర్యావరణ పరిరక్షణ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాష్ట్రాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ తన నిర్దేశిత శాఖలమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పలు దస్త్రాలపై ఆయన సంతకాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకానికి ఉద్యానవన పనులను అనుసంధానించే నిధుల మంజూరు దస్త్రంపై, గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణ దస్త్రాలపై ఆయన సంతకాలు చేశారు. ఈ సందర్భంగా తమ మంత్రిత్వశాఖలో పనులు అమలులో జాప్యం జరుగకూడదన్నారు. ప్రతి అంశం విషయంలోనూ అధికారులు పూర్తి నిబద్ధతతో వ్యవహరించాలన్నారు. గ్రామీణాభివృద్ధికి మనం ప్రాధాన్యతను ఇస్తున్నామంటే, ఎక్కడెక్కడ ఏ అవసరం ఉందో ముందుగానే మనకు కచ్చితమైన సమాచారం ఉండాలన్నారు. అవినీతి లేని రీతిలో పారదర్శకతతో పనిచేయాలన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి లేదనే మాట రాకూడదన్నారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలన్నారు. పనిదినాల పెంపు, గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా నవలగా స్వీకరించి పరిష్కరించాలన్నారు. పల్లె సంపత్తిలో ఉన్నా న్నారు. తనకు కేటాయించిన శాఖలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. మంత్రిగా ప్రజల దగ్గరగా వెళ్లి సేవలు చేసే అదృష్టం తనకు దక్కిందన్నారు. ఉపాధి హామీ నిధుల సద్వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పవన్ వెల్లడించారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీని ఉపయోగించుకునేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తామన్నారు. అటవీ సంపదను కాపాడి, వన్యప్రాణాన్ని పెంపుతామని చెప్పారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. తీర ప్రాంతాల్లో మడ అడవుల సంరక్షణకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. తమ పార్టీకి చెందిన ముగ్గురు మంత్రులకు ప్రజా ప్రయోజన శాఖల బాధ్యతలు అప్పగించడం పట్ల పవన్ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చలనచిత్ర రంగానికి రాష్ట్రంలో స్నేహపూరిత వాతావరణం నెలకొల్పుతామని వివరించారు. సినీ పరిశ్రమకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంతో పాటు, ఆ రంగంలో యువత ఉపాధి అవకాశాలు దక్కేలా చూస్తానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. విశాఖ ఏజెన్సీలో మంచి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి నీటి కొరత ఎక్కడా లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. గ్రామీణ రహదారి వ్యవస్థను మహోన్నతం కల్పిస్తామన్నారు. డిప్యూటీ సిఎంగా బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాణ్‌కు మంత్రులు, కార్యదర్శులు, పలు శాఖల అధికారులు, నేతలు అభినందనలు తెలిపారు. ఆయన్ను కలిసిన వారిలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే పంచకర్ల శ్రీనివాస్ యాదవ్, తెలుగుదేశం పార్టీ పిఠాపురం నేత మాజీ ఎమ్మెల్యే వర్మ తదితరులున్నారు. వర్మ పవన్‌ను అభినందనలు తెలిపారు. భావోద్వేగానికిలోనయ్యారు. డిప్యూటీ సిఎంగా పవన్ బాధ్యతలను స్వీకరిస్తున్నట్లు తెలియడంతో భారీగా అభిమానులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు.

## గాడిలో పెడతా

>> స్థాయిలో అస్వస్థతకు గురైనవారికి, తీవ్ర అనారోగ్యంతో మంచాన పడినవారికి, వీల్‌చైర్‌లో ఉన్న వారికి అందే రూ.5వేలు ఫించను రూ.15వేలకు పెంచారు, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఫించను కింద అందే రూ.5వేలను రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కుష్ఠు కారణంగా బహుళ వైకల్యం సంభవించిన వారికి రూ.6 వేల ఫించను ఇవ్వనున్నారు. అధికారులు అలసత్వం వదిలి ఉత్సాహంగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజల ముందుకు తీసుకుని వచ్చామన్నారు. వీటిలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇంటికి మూడు గ్యాస్ సిలెండర్లు వంటి పథకాలు అమలుకు సంబంధించి నిర్మాణాత్మక కార్యచరణ కావాలన్నారు.



మధ్యప్రదేశ్‌లోని దిన్‌దోరిలో గల చంద్రవిజయ్ మహావిద్యాలయ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ దంపతులు

# విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు

## ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఉద్యోగాల పంటకు 100 రోజుల యాక్షన్ ప్లాన్: మంత్రి నారా లోకేష్

**అమరావతి, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించానికి ముందే యాక్షన్ ప్లాన్ ప్రారంభించారు. ఎన్నికల్లో అపూర్వమైన విజయం తర్వాత మరో ఆలోచనకూడా లేకుండా తన్నపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రాష్ట్ర ప్రజల కోసం తొలిరోజు నుంచి పని మొదలుపెట్టారు. ప్రజా దర్బార్‌తో ఓ వైపు నిత్యం వందలది ప్రజలు, కార్యకర్తలు, నాయకులను కలిసి వారి కష్టాల్లో పాల్పంచుకుంటూనే, హెచ్ఆర్డిమంత్రిగా విద్యా వ్యవస్థలో సమూల మార్పుల కోసం అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించారు. త్వరలోనే ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, తల్లి దండ్రులతో భేటీ అయి. వారి ఆశలు, ఆకాంక్షల మేరకు దీర్ఘకాలికంగా విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలని సంకల్పించారు. ఇందుకోసం వినూత్నమైన ఆలోచనా విధానంతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సైతం సిద్ధం చేశారు. పేద బిడ్డలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించటం, విలువలతో కూడిన విద్యనందించటం తప్ప, సంబంధంలేని పనులను ఉపాధ్యాయులకు అప్పగించరాదన్నది ఆయన ఆంతర్యంగా ఉంది.

**పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పన:** పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పన, ఏళ్ల తరబడి హయ్యర్ ఎడ్యుకేషన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించటం, కోర్టుల్లో ఉన్న చిక్కుముడులను తొలగించి, ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ చేయటం, చిన్నారులకు దేశంలోనే నాణ్యమైన స్కూల్ కిట్స్ అందించి, వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటితోపాటు అయిదేళ్ల జగన్ పాలనలో ఉనికి కోల్పోయిన ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖలకుమళ్లీ గతవైభవం తెచ్చి, ఉద్యోగాల పంట పండించాలని 100 రోజుల యాక్షన్ ప్లాన్‌రూపొందించారు. అయిదేళ్లపాటు నిద్రావస్థలో ఉన్నయంత్రాంగాన్ని యాక్టివేట్ చేసే తనదైనముద్ర వేసేందుకు మంత్రి లోకేష్ సిద్ధమయ్యారు.

**పరిపాలనలో ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానం:** 2017-19 మధ్యకాలంలో కేవలం రెండేళ్ల మాత్రమే రాష్ట్రగ్రామీణాభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా లోకేష్ పనిచేసినప్పటికీ, ఆయా శాఖల్లో గతంలో ఎవరూసాధించనంత అభివృద్ధి చేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఆయన తెచ్చిన సంస్కరణలకుగాను 2018లో ఆయనకు స్కోచ్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ లభించింది. పరిపాలనలో ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నందుకుగాను, డిజిటల్ లీడర్ ఆఫ్ ది అవార్డు సాధించారు. గ్రామీణ పాలనలో సాంకేతికతను విజయవంతంగా ఏకీకృతం చేయటంలో లోకేష్ చేసిన కృషిని గుర్తించి పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం ఇన్నోవేషన్ అవార్డును అందజేసింది. కలాం ఇన్నోవేషన్‌ఇన్ గవర్నెన్స్ అవార్డు లభించటం విశేషం.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 102429
2nd Prize Rs.7000/- 94121
3rd Prize Rs.3500/-
27271 31017 43599 51040 51591
63998 64368 75377 77845 99516
4th Prize Rs.200/-
0151 1998 2211 2501 3959 4220 6122
6514 7900 9467
5th Prize Rs.100/-
0634 1449 1584 2695 3170 3773 6872
7849 8995 9689
6th Prize Rs.50/-
0060 1508 2778 4171 5795 7315 9112
0245 1539 2808 4206 5834 7335 9396
0377 1585 2919 4293 5961 7438 9403
0399 1781 3035 4383 6073 7776 9446
0470 1824 3049 4502 6256 7872 9469
0763 1862 3067 4532 6317 7898 9560
1039 2147 3205 4562 6358 8077 9639
1175 2158 3220 4676 6724 8078 9838
1226 2367 3231 5019 6756 8127 9960
1286 2444 3659 5339 6993 8158 9983
1388 2472 3714 5375 7010 8256
1401 2483 3750 5536 7034 8446
1419 2484 3904 5576 7071 8788
1442 2651 4002 5652 7228 9060
1458 2693 4075 5779 7296 9111

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 188375
2nd Prize Rs.7000/- 34723
3rd Prize Rs.3500/-
11434 18701 30278 33581 35545
43402 46731 52508 60822 93009
4th Prize Rs.200/-
3055 5097 5701 6747 7195 7299 8770
8930 9006 9269
5th Prize Rs.100/-
0138 0838 2731 4125 4529 6672 7227
7779 7918 8964
6th Prize Rs.50/-
0246 1830 3481 4502 6392 7498 8824
0315 1898 3569 4637 6533 7647 8888
0580 2079 3647 4647 6622 7833 9054
0589 2084 3672 4657 6698 7943 9267
0724 2101 3803 4754 6782 8024 9341
1063 2178 3929 4761 6868 8034 9512
1175 2222 4060 4861 6917 8040 9518
1178 2337 4061 4974 6926 8116 9724
1353 2488 4097 5354 7080 8149 9741
1401 2624 4215 5418 7140 8183 9770
1426 2626 4223 5555 7278 8213
1536 2818 4240 6087 7283 8431
1642 2874 4311 6184 7292 8531
1652 2899 4421 6326 7477 8658
1793 3077 4447 6349 7489 8659

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 527841
2nd Prize Rs.7000/- 27457
3rd Prize Rs.3500/-
09983 10843 25956 30230 60646
62584 69806 72506 77577 90003
4th Prize Rs.200/-
0023 0740 1650 1934 2304 3573 3754
5187 5364 8850
5th Prize Rs.100/-
0332 0609 2378 3113 4763 4867 5777
7680 9485 9629
6th Prize Rs.50/-
0073 1472 2535 4320 5095 6597 8667
0108 1487 2542 4375 5133 6745 8697
0250 1507 2619 4404 5139 6916 8733
0498 1551 2870 4504 5248 7203 8895
0500 1558 3045 4528 5255 7265 8977
0614 1611 3270 4546 5376 7372 9256
0623 1687 3442 4620 5531 7414 9460
0627 1730 3527 4675 5599 7479 9463
0770 1757 3535 4708 5632 7489 9702
0812 1954 3810 4760 5713 7611 9704
1004 2070 3905 4773 5768 7688
1271 2080 3969 4880 5967 7689
1389 2185 3988 4886 6218 7726
1390 2401 4158 5067 6299 8052
1394 2404 4241 5071 6507 8417

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 354440
2nd Prize Rs.7000/- 32355
3rd Prize Rs.3500/-
15547 19211 25489 30173 33266
51502 52073 64424 83869 88296
4th Prize Rs.200/-
0270 0520 2778 3279 3408 3763 5514
5894 9136 9293
5th Prize Rs.100/-
2520 3165 3307 4456 5161 5416 6106
6373 7676 8273
6th Prize Rs.50/-
0153 1700 2672 4419 6349 7654 9307
0327 1716 2723 4677 6360 7667 9343
0416 1739 2834 4695 6404 7939 9431
0512 1846 2864 5281 6598 8253 9555
0645 1871 2918 5483 6633 8295 9568
0651 2027 2990 5586 6660 8320 9594
0665 2155 2995 5695 6935 8339 9663
0738 2162 3157 5704 7066 8722 9813
0828 2268 3174 5770 7248 8751 9877
0962 2300 3404 5838 7317 8831 9930
1098 2386 3470 5911 7340 8952
1129 2410 3524 5943 7365 9051
1418 2580 3761 6006 7367 9097
1549 2593 4204 6165 7369 9124
1626 2655 4330 6343 7541 9224

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 438266
2nd Prize Rs.7000/- 42659
3rd Prize Rs.3500/-
03199 03867 38596 44347 62149
65287 78331 80565 85954 91927
4th Prize Rs.200/-
0044 0461 0529 1047 1074 2923 7666
7770 7880 9625
5th Prize Rs.100/-
0527 2406 2545 2850 5123 5366 6240
6646 7279 8020
6th Prize Rs.50/-
0186 1323 3233 4697 5678 6987 8919
0315 1371 3295 4802 5876 7059 8935
0448 1474 3330 4879 5911 7074 9065
0481 1542 3352 5117 6031 7215 9137
0751 1791 3423 5182 6203 7536 9354
0862 1911 3543 5255 6234 7579 9360
0879 1929 3588 5258 6425 7635 9470
0922 2048 3609 5272 6457 7688 9490
0964 2345 3931 5361 6481 7852 9729
1084 2654 4030 5370 6544 8094 9737
1093 2663 4076 5501 6587 8119
1109 2782 4270 5554 6717 8254
1142 2866 4391 5617 6724 8291
1149 3016 4538 5660 6797 8422
1263 3226 4601 5662 6827 8716

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 315749
2nd Prize Rs.7000/- 35561
3rd Prize Rs.3500/-
02523 09301 22034 38228 48555
59050 61214 72540 83698 97216
4th Prize Rs.200/-
0879 1484 1638 1822 5991 6204 7486
7575 8323 8387
5th Prize Rs.100/-
1344 2663 4783 6197 6732 7057 7724
7769 8026 8513
6th Prize Rs.50/-
0023 1490 2898 4903 5939 7645 8876
0028 1647 3130 4964 6303 7783 8904
0068 1653 3170 5028 6309 7844 9361
0110 1682 3206 5157 6413 7968 9367
0403 1719 3400 5161 6480 8003 9522
0433 1817 3450 5166 6951 8142 9640
0561 2197 3526 5186 7014 8239 9757
0590 2272 3604 5294 7021 8279 9766
0649 2273 3885 5322 7033 8310 9854
0688 2435 4031 5349 7371 8347 9944
0753 2690 4576 5351 7378 8591
0963 2705 4643 5557 7385 8599
0982 2762 4725 5607 7416 8688
1156 2837 4797 5754 7448 8696
1418 2848 4888 5775 7613 8775

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 138691
2nd Prize Rs.7000/- 50245
3rd Prize Rs.3500/-
10221 18794 24405 38791 46729
47533 63879 72740 85482 91372
4th Prize Rs.200/-
0619 1012 1459 1465 1702 2836 3488
3764 5633 6384
5th Prize Rs.100/-
3986 5141 5918 6175 6565 7821 8019
8061 8680 8808
6th Prize Rs.50/-
0115 1713 2762 4317 5457 6853 9182
0373 1737 2863 4375 5604 6906 9188
0387 1760 3000 4430 5606 6921 9239
0437 1771 3015 4476 5644 7044 9331
0778 1794 3017 4523 5664 7203 9445
0812 1805 3126 4543 5764 7570 9547
1016 1876 3181 4591 5824 7582 9612
1054 2085 3272 4734 5967 7720 9669
1181 2095 3364 5086 6225 8138 9683
1269 2273 3459 5107 6381 8203 9755
1273 2354 3501 5151 6392 8204
1369 2356 3512 5240 6432 8670
1543 2389 3656 5247 6484 8711
1550 2395 4234 5314 6615 8729
1623 2398 4274 5335 6814 9159

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 237268
2nd Prize Rs.7000/- 57658
3rd Prize Rs.3500/-
10616 11315 15556 18225 46976
49404 59668 62020 70907 92439
4th Prize Rs.200/-
0711 0864 1102 2244 2348 4303 6529
8421 8977 9939
5th Prize Rs.100/-
0046 1359 1892 2958 5193 5728 6536
6732 7596 8268
6th Prize Rs.50/-
0105 1576 2787 4286 5785 7552 9007
0161 1593 2985 4423 5816 7557 9026
0291 1688 3005 4523 5930 7824 9176
0316 1810 3370 4630 6216 7872 9257
0405 2078 3375 4635 6392 8110 9301
0571 2104 3542 4772 6398 8184 9357
0607 2216 3545 5003 6409 8215 9526
0697 2247 3673 5325 6671 8253 9621
0816 2276 3714 5348 6689 8494 9707
0853 2350 3816 5380 6777 8536 9867
0932 2405 3892 5469 6778 8560
1024 2458 4111 5485 6832 8636
1197 2569 4150 5548 6862 8705
1215 2631 4248 5595 7321 8753
1228 2784 4266 5716 7472 8833

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 827923
2nd Prize Rs.7000/- 56656
3rd Prize Rs.3500/-
06459 30510 38231 38929 45173
49981 57545 65747 66214 98455
4th Prize Rs.200/-
1530 3055 3401 5089 6972 7163 7350
8475 9134 9462
5th Prize Rs.100/-
0206 2212 3445 3620 4234 5230 5332
6760 8078 9050
6th Prize Rs.50/-
0024 1052 3278 4917 6285 7555 8610
0036 1120 3361 5126 6462 7612 8767
0037 1156 3377 5202 6491 7649 8843
0069 1209 3597 5242 6501 7759 8945
0134 1485 3613 5426 6527 7778 9370
0233 1501 3677 5447 6644 7871 9383
0351 1691 3697 5572 6828 7947 9631
0428 1731 3707 5629 6846 7970 9726
0508 1862 3939 5647 7059 8025 9783
0516 1994 4023 5748 7088 8044 9967
0567 2570 4137 5790 7105 8266
0731 2661 4154 5851 7255 8267
0768 2768 4472 6062 7290 8294
0907 3001 4484 6068 7296 8350
1040 3226 4699 6189 7523 8596

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 847166
2nd Prize Rs.7000/- 63849
3rd Prize Rs.3500/-
00135 13539 27056 47404 59800
63254 77711 79673 80603 81499
4th Prize Rs.200/-
0016 0049 0513 1036 2427 5439 5879
5912 8655 9886
5th Prize Rs.100/-
0370 0605 0700 1756 1891 3802 4019
4716 5018 7962
6th Prize Rs.50/-
0115 0974 2096 3953 5866 7532 9068
0128 1161 2130 3960 6351 7541 9111
0140 1175 2151 4048 6418 7573 9340
0321 1212 2204 4079 6493 7595 9507
0382 1271 2309 4093 6496 7596 9512
0469 1308 2640 4210 6567 7987 9627
0503 1315 2873 4223 6804 8164 9628
0510 1380 2887 4502 6844 8220 9664
0525 1403 2942 4777 6959 8470 9682
0533 1571 2947 4827 7001 8581 9947
0666 1592 3091 4975 7050 8641
0683 1766 3487 5353 7164 8708
0706 1846 3547 5449 7384 8782
0754 1919 3814 5493 7386 8787
0951 1927 3815 5526 7410 9060

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:19/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 638895
2nd Prize Rs.7000/- 51965
3rd Prize Rs.3500/-
16418 16950 27842 38420 49320
51537 62739 73494 84495 95423
4th Prize Rs.200/-
0682 0899 3888 4774 6047 6516 7252
8021 8340 8773
5th Prize Rs.100/-
1124 2057 2530 3177 5327 5351 5779
7802 9177 9970
6th Prize Rs.50/-
0078 1322 2441 3779 5227 6376 9057
0177 1448 2520 3852 5286 6521 9123
0282 1721 2599 3859 5293 6738 9181
0357 1764 2769 3881 5354 6752 9294
0391 1888 2851 3886 5398 7077 9486
0403 1920 2982 4024 5426 7368 9496
0454 1932 3083 4053 5429 7395 9557
0614 2046 3111 4172 5560 7813 9682
0664 2083 3222 4221 5706 7988 9936
0702 2124 3224 4258 5774 8069 9976
0837 2165 3428 4583 6117 8202
0881 2213 3442 4788 6203 8690
0925 2235 3468 4797 6221 8903
0995 2331 3491 4903 6252 8948
1129 2404 3650 5038 6288 9045

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 237813
2nd Prize Rs.7000/- 94899
3rd Prize Rs.3500/-
15163 15921 26627 37254 48676
59575 59924 61785 72429 83482
4th Prize Rs.200/-
0594 1058 2600 3396 4704 5152 5302
7145 8032 9824
5th Prize Rs.100/-
0098 1458 2266 3797 5441 6190 6340
9420 9833 9978
6th Prize Rs.50/-
0064 1518 2802 4350 6608 7500 9459
0079 1588 2862 4359 6634 7555 9500
0137 1613 2959 4579 6672 7572 9505
0246 1654 3062 4591 6790 7914 9534
0333 1688 3131 4776 6848 8017 9535
0473 1775 3340 5071 6872 8114 9755
0549 1843 3405 5262 6881 8406 9784
0650 2255 3508 5312 6956 8501 9793
0654 2296 3567 5432 7005 8644 9878
0733 2348 3576 5601 7076 8748 9879
0931 2417 3711 5732 7148 8942
1094 2431 3940 5974 7261 8945
1182 2449 4117 6268 7299 8999
1516 2495 4128 6451 7374 9182
1517 2560 4214 6536 7467 9255

# శాప్ కార్యాలయాన్ని పరిశీలించిన క్రీడామంత్రి



బుధవారం శాప్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న క్రీడాశాఖా మంత్రి రాంప్రసాద్

**విజయవాడ, జూన్ 19, ప్రభాతవార్త :** శాప్ కార్యాలయాన్ని రాష్ట్రక్రీడలు, యువజన శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పరిశీలించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్)కార్యాలయానికి బుధవారం వచ్చిన మంత్రి కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈసందర్భంగా క్రీడాకారుల సందర్శనార్థం శాప్‌కార్యాలయంలో తగు మార్పులు చేయాలని సూచించారు. సమస్యలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇదే స్టేడియంలోని జిల్లా క్రీడాప్రాధికారసంస్థను పరిశీలించారు. తొలిసారి శాప్ కార్యాలయానికి వచ్చినమంత్రికి శాప్ విసి పిఎస్ ప్రద్యుమ్న పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో రామకృష్ణ తదితర క్రీడాఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 24న కేబినెట్ భేటీ

**విజయవాడ, జూన్19, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మంత్రివర్గ సమావేశం ఈ నెల 24న జరుగనుంది. సిఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా మొత్తం 25 మందితో ఏర్పడిన మంత్రి మండలి సమావేశం ఇదే. సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన ఉదయం 10గంటలకు ఈ భేటీ నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలను పంపాలని అన్ని ప్రభుత్వ శాఖలకు ఆదేశాలును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ జారీ చేసారు. 21వ తేది సాయంత్రంలోపుగా ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ క్రమంలో చంద్రబాబురేపటి నుంచి అమరావతి ప్రాంతంలో పర్యటించే అవకాశం ఉంది.

# తమిళనాట కల్తీ మద్యానికి 9 మంది బలి

**చెన్నై, జూన్ 19:** తమిళనాడు రాష్ట్రంలో మరోసారి కల్తీ మద్యం కలకలం సృష్టించింది. కళ్లకురిచి జిల్లాలలో కల్తీ మద్యం తాగి తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 10 మంది ఆసుపత్రి పాలయ్యారు. అస్వస్థతకు గురైనవారు కళ్లకురిచి ప్రభుత్వ కాలేజీలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. కల్తీ సారా విక్రయాలపై గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలకు పాల్పడడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ఈఘటన నేపథ్యం అధికారులు అప్రమత్తమయ్యారు. కల్తీ మద్యం ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై విచారణ చేపట్టారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# 100 రోజుల ప్రణాళిక

>> న్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు చేసే వారిపై 100 రోజల యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్ళనున్నట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బుధవారం వంగలపూడి అనిత సచివాలయంలోని తన ఛాంబర్‌లో హోంమంత్రిగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి పోలీసు అధికారులు, ఇతర శాఖ అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఆమెను అభినందించారు. అనిత మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన తరువాత మీడియాతో మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ రవాణాను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పోలీసుల్లో గత ప్రభుత్వ ఆలోచనలతో ఉన్న వారు పక్కకు తప్పుకోవాలని కోరారు. తప్పు చేసే వారికి శిక్షణ తప్పదన్నారు. సిఎం చంద్రబాబు తనపై పెట్టిన గురుతర బాధ్యతను నిర్వహిస్తామన్నారు. స్త్రీలపై అనుచిత వ్యాఖ్యలు చేసేవారు విపక్షం వారైనా, అధికార పక్షం వారైన సహించేది లేదన్నారు. పోలీసులు ప్రజల కోసం పనిచేయాలి తప్పించి, పలుకుబడి ఉన్న వారి కోసం పనిచేయకూడదన్నారు. పోలీసులు గత ప్రభుత్వ హయంలో రాజ్యాంగ విలువలు కొల్పోయి వ్యవహరించారన్నారు. ఒక మహిళా నేతగా తాను డిజిపి కార్యాలయానికి వెళితే కనీస అనుమతి లభించలేదన్నారు. 'మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై డిజిపికి వినతిపత్రం ఇద్దామని వెళ్తే కార్యాలయం గేటు లోపలకు కూడా అనుమతించకుండా రోడ్డుపైనే అడ్డగించారు. హెడ్‌కానిస్టేబుల్‌కు ఇచ్చి వెళ్లిపోవాలంటూ జులుం చూపారు. ఇదే డిజిపి కార్యాలయం లోపలకు ప్రోటోకాల్‌తో నన్ను తీసుకెళ్లే రోజు ఒకటి వస్తుందని అప్పుడే వారికి చెప్పా. చంద్రబాబు ఆశీర్వాదంతో ఇప్పుడు అదే జరిగింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నన్ను అవమానించిన చోట. నన్ను అధికారిక మర్యాదలతో తీసుకెళ్లే రోజు వచ్చింది" అన్నారు., గత ఐదేళ్లుగా వైఎస్సార్సీ తో అంటకాగిన పోలీసులు.. తీరు మార్చుకోకపోతే వారినే మర్చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. నేరాల రేటు తగ్గిస్తామని, గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు. "వైకాపా ప్రభుత్వ అక్రమాలు, అరాచకాలపై పోరాడుతున్నందుకు సామాజిక మాధ్యమాల్లో అత్యంత హేయమైన భాషలో నాపై ట్రోలింగ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు పెట్టారు. గతంలో అనేక మందిపై తప్పుడు కేసులు పోలీసులు పెట్టారన్నారు. పలువురు బాధితులు ఇచ్చిన ఫిర్యాదులపై గతంలో నమోదు చేయని కేసులు ఇప్పుడు పరిశీలించి చేస్తామన్నారు. పలు కేసులు ప్రజలు కోరితే రీఓపినింగ్ చేయిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-06-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి ఉ.7.50,
అనూరాధ సా.6.09,
వర్జ్యం రా.11.48-1.25,
దు.ఉ.10.05-10.58, 2) మ.3.21-4.14,
శుభ సమయం : ఉ.6.00-6.50,
సా.6.00-6.40
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**వృషభం :** ఆరోగ్య, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మిథునం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన వస్తు సేకరణ.

**సింహం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి. ఆరోగ్యం, వాహనాల విషయాలలో కాస్త జాగ్రత్త అవసరం.

**తుల :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం. పోటీ పరిక్షలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగాలలో స్థాన మార్పులు. వివాదాలకు చాలాదూరంగా ఉండండి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** నూతన ప్రయత్నాలలో ముందడుగు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలిగిస్తుంది.

**మీనం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖుల కలయిక. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

20-6Pg3exHMNWJQE.qxd:20-6Pg3exHMNWJQE.qxd 1/1/02 5:51 AM Page 1



# ఇళ్ల నిర్మాణం పేరిట పేదలను మోసగించిన గత ప్రభుత్వం

## - గృహనిర్మాణ శాఖ మంత్రి కొలను పార్థసారధి



**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:**పేదలందరికి ఇళ్ళని గత ప్రభుత్వం వారిని తెలివిగా మోసగించిందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలసు పార్ధసారధి వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వంలో 26లక్షల ఇళ్ళు నిర్మిస్తామని తెలిపి, కేవలం 6లక్షలు మాత్రమే నిర్మించారని తెలిపారు.బుధవారం ఇక్కడ ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పథకాలన్ని నేతి బీరకాయ తరహాలో అమలయ్యాయన్నారు.పేదలందిరికి ఇళ్ళు అని చెప్పి సగం.,సగం పనులు చేసారని విమర్శించారు.గడిచిన ఇదేళ్ళలో రాష్ట్రం దేశంలో అధమ స్ధానంలో నిలిచిందన్నారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం యూనిట్ నిర్మాణ వ్యయాన్ని కుడా తగ్గించింది.లబ్దిదారులకు రూ.945 కోట్లు మేర బిల్లులను కుడా ఎగొట్టారు.గృహ నిర్మాణ శాఖకు ఇవ్వాల్సి న రూ.3,070 కోట్లు మేర నిధులు కుడా ప్రభుత్వం దారి మళ్ళీంచిందన్నారు .పెండింగ్‌లో ఉన్న ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వంబ ఇచ్చే నిధులు దారి మళ్ళించడంతో పాటు రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సి న నిధులు ఇవ్వలేదు,.గడిచిన అయిదేళ్ళలో పశ్చిమ బెంగాల్‌లో 45లక్షలు ఇళ్ళు నిర్మించారు. ఏపీలో కేవలం 6.08 లక్షల ఇళ్ళు మాత్ర మే కట్టగలి గారు. లే అవుట్లుల సదు పాయ ల కొర త ఉంద న్నా రు. మళ్ళీంచిన నిధులు దేనికి వాడారన్నది ప్రస్తుతం ప్రశ్నగా మిగిలింది,ఆ నిధులు రుషికొండ ప్యాలె న్ ను మళ్ళించారా ? లేదా ఇతర అంశా లకా? అన్న ది తేలు స్తామన్నారు. గత ప్రభుత్వం లబ్దిదారుల పేరిట రుణాలు తీసుకుంబదన్నారు. జగనన్న కాలనీల్లోను రాష్ట్ర వాటా నిధుల్లేవు. అన్ని కేంద్రానివే అని మంత్రి అన్నారు,.సంక్షేమం పేరిట అడుగడుగున పేదలను మాజీ సీఎం జగన్ మోసగించారన్నారు. సంక్షేమ పథకాలేవి సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు.

# ఆర్టీసి ఉద్యోగుల అంత్య క్రియల ఖర్చు పెంపు

**విజయవాడ జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వంలో విలీనం కాకముందు 2019 డిసెంబరు 31 వరకు ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులుగా ఉంటూ..పదవీ విరమణ చేసినవారు మరిణిస్తే వారి కుటుంబీకకులకు అందించే అంత్యక్రియల ఖర్చును రూ.15వేల నుంచి రూ.25 వేలకు పెంచారు. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ సీహెచ్.ద్వారకా తిరుమలరావు మంగళవారం ఉత్తర్వు జారీ చేశారు. 2022 జనవరి ఒకటి నుంచి మరణించిన ఉద్యోగులకు ఇది వర్తిస్తుందని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే మరణించిన ఉద్యోగులకు సంబంధించి వారి కుటుంబీలకు అంత్యక్రియల ఖర్చుకింద రూ.15వేల చెల్లించి ఉంటే, మిగిలిన రూ.10వేలను కూడా అందజేయనున్నారు. ఆర్టీసీలో పొరుగు సేవల కింద పనిచేస్తున్న ఉద్యోగులకు వారి మ్యాన్‌పవర్ ఏజెన్సీలు, గుత్తేదారులు తప్పనిసరిగా ప్రమాద బీమా సదుపాయం కల్పించేలా ఆదేశిస్తూ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు. ఒక్కో ఉద్యోగికి రూ.10 లక్షలకు తక్కువ కాకుండా ప్రమాద బీమా పాలసీ కల్పించాలని అందులో పేర్కొన్నారు. కొత్తగా పొరుగుసేవల ఉద్యోగుల కోసం పిలిచే టెండర్లలో తప్పనిసరిగా ఈ నిబంధన చేర్చాలని, ఇప్పటికే ఈ టెండరు పొందిన కాంట్రాక్టర్ల ఒప్పందాన్ని పునరుద్ధరించి, ఈ నిబంధన అదనంగా చేర్చాలని అధికారులను ఆదేశించారు.

# కరవు పరిస్థితిపై ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం సమీక్ష





కరువు పరిస్థితులపై సమీక్ష నిర్వహిస్తున్న ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం

**అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రబీ 2023-24లో కరువు పరిస్థితిపై బుధవారం ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం లీడర్ (జాయింట్ సెక్రటరీ, సిఈఒ, పిఎంఎఫ్‌బివై డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ వెల్ఫేర్, న్యూఢిల్లీ) రితేష్‌చౌహాన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్పెండిచర్ డైరెక్టర్ చిన్మయ్ పుండ్లిక్‌రావ్ గోత్మారే, రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఏపిఎస్‌డిఎంఎ ఆర్.కూర్మనాథ్, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఏపిఎన్‌డిఎంఎ ఆర్,కూర్మనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పరిస్థితులను వివరించారు. 2023-24 రబీలో 87 మండలాలు కరువు మండలాలుగా గుర్తించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అక్టోబర్, నవంబర్, డిసెంబర్-2023లో మైనస్ 19.1 శాతం వర్షపాతం తక్కువగా నమోదైందన్నారు. రాష్ట్రంలో నెల్లూరు జిల్లాలో 10 మండలాలు, కర్నూల్ జిల్లాలో 18 మండలాలు, నంద్యాల జిల్లాలో 13 మండలాలు, అనంతపురం జిల్లాలో 14 మండలాలు, శ్రీసత్య సాయి జిల్లాలో ఒక మండలం, ప్రకాశం జిల్లాలో 31 మండలాలు, కలిపి మొత్తం 87 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. వ్యవసాయానికి సంబంధించి ఎన్‌డిఆర్‌ఎఫ్ నామ్స్ ప్రకారం 2,37,565 మంది రైతులకు సంబంధించి 2,52,577.03 హెక్టార్లలో 228.03 కోట్ల రూపాయల నష్టం జరిగిందని తెలిపారు. జిల్లాల వారిగా పంటనష్టం వివరాలు, పశుసంవర్థకశాఖ, తాగునీటి సరఫరా, అర్బన్ వాటర్ సప్లై వివరాలు, ఉపాధి హామీ పథకం కింద రిలీఫ్ ఎంప్లాయ్మెంట్ వివరాలను పూర్తిస్థాయిలో ఆయా శాఖల అధికారులు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం అధికారులు ఉపాధి హామీ పథకం కింద ఎంత మంది 100 రోజులు పని పూర్తి చేసుకున్నారు. గత ఐదేళ్లలో 100 రోజుల పని పూర్తి చేసిన మండలాలు ఎన్ని వున్నాయి. ఉపాధి హామీ కింద అదనంగా మరో 50 రోజులు పని దినాలు ఎక్కడెక్కడ కావాలని అడుగుతున్నారు, గత ఏడాది వేజ్ ఎంప్లాయిమెంట్, క్రాఫ్ కటింగ్ ఎక్స్పరిమెంట్ పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో రబీ 2023-24లో కరువు పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సమీక్షలో వర్చువల్ విధానంలో నెల్లూరు నుండి ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం అధికారులు పాల్గొన్నారు.

# రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ జెస్సీరాజ్‌కు లోకేష్ అభినందన

**అమరావతి, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** న్యూజిలాండ్‌లో ఇటీవల జరిగిన ప్రపంచ ఓపియానిక్ రోల్ స్కేటింఫ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన విజయవాడకు చెందిన మాత్రపు జెస్సీ రాజ్ అత్యున్నత ప్రదర్శన అంతర్జాతీయ స్ధాయిలో ప్రథమస్థానంలో నిలవటం హర్షణయమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఇన్ స్కేటింగ్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించిన జెస్సీ రాజ్‌కు ప్రత్యేక అభినందనలు అని తెలిపారు. విజయవాడ బాలిక భారత ప్రతిష్ట లను ఇనుమడింపజేయటం గర్వంగా ఉంద˘న్నారు.

# తిరుమల సమాచారం

## ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకం ప్రారంభం

### - వజ్రకవచంలో మెరిసిన వెంకన్న



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తుల విగ్రహాలు అభిషేకాలతో అరిగిపోకుండా సంరక్షించేందుకు వీలుగా ప్రతి ఏటా జ్యేష్టమాసంలో జరిపించే జ్యేష్టాభిషేకాలు బుధవారం మధ్యాహ్నాం ఆరంభమయ్యాయి. ఆగమోక్తంగా మొదలైన ఈ ఉత్సవాల్లో టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు పాల్గొని నిర్వహించారు. ఉత్సవాల దేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో బుధవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహించారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామికి పంచామృత స్నపన తిరుమంజనం వేదమంత్రాలతో జరిపించారు. తొలిరోజు ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరింపజేశారు. అనంతరం సాయంత్రం సహస్ర దీపాలంకార సేవలో పాల్గొని ఆలయ మాఢవీధుల్లో వజ్రకవచంలోనే ఉత్సవ మూర్తులు ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## అన్నప్రసాదం దాతలకు ప్రోత్సాహం

### - ఒకరోజు విరాళం రూ.38లక్షలు ఇస్తే దాతపేరున వడ్డింపు



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవిందా....అంటూ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానమ్ పిలుపు నిచ్చింది. ఈ పథకం క్రింద దాత 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తారు. తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నాం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది. దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు,రసం ,మజ్జిగ˘తో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రస పాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

## భక్తులకు నాణ్యతగా అన్నప్రసాదాలు ఉండాలి

### - మజ్జిగ నాణ్యత పాటించాలి : టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** అక్షయపాత్రలా తిరుమలకు వచ్చిన భక్తులకు నిరంతరాయంగా రుచిగా,శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాలను ఇకనుండి మరింత నాణ్యత పాటించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. భక్తులకు క్యూలైన్లలో, కంపార్టుమెంట్లలో అందిస్తున్న మజ్జిగ కూడా మరింత నాణ్యతగా ఉండాలన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో వంటచేసే స్థలంలో ఆవరణను మరింత పరిశుభ్రంగా, పొడిగా ఉంచాలని సూచించారు.ఆహారపదార్థాలను ఎప్పటికప్పుడు నాణ్యతను తనిఖీ చేయాలని పుడ్‌క్వాలిటీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావు వరుసగా నాల్గవరోజు ఉదయం గోకులం అతిదిగృహంలో అన్నప్రసాదంపై జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి,అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, క్యాటరింగ్ అధికారి శాస్త్రితో కలసి సమీక్షించారు. ఒకరోజుకు అన్నప్రసాదం వితరణకు 38లక్షలుగా ఉందని, ఈ సందర్భంగా కూరగాయల దాతలు, ఒకరోజు విరాళం పథకం తదితర అంశాలపై ఇఒ సమీక్షించారు. తిరుమల తిరుపతిలో కలిపి రోజుకు సగటున 1.92లక్షలమంది అన్నప్రసాదం స్వీకరిస్తున్నట్లు తెలిపారు. తిరుమలకు రోజువారీగా దాదాపు 1.75లక్షలమంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. అన్నప్రసాదం తయారుచేసే కేంద్రాలను, వంటశాలలను ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు పరిశీలించారు. తాత్కాలికంగా నిలిపివేసిన పాంచజన్యం వంటశాలను త్వరగా ప్రారంభించాలని అన్నప్రసాదం, ఇంజనీరింగ్ అధికారులను ఇఒ ఆదేశించారు.

# టమాటా ధరల నియంత్రణ కోసం జిల్లాకు రూ.5లక్షల రివ్వాలింగ్ ఫండ్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో టమాటా(రామమున్కాయ) ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రాంతాలను బట్టి రామమున్కాయ కిలో రూ.65 నుంచి రూ.120కిపైగా ధర పలుకుతుంది. ఈ సీజన్ చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా సాగులో ఉండే టామోటా ధర రూ. 80వరకు కిలో ఒక్కింటికి పలికిన సందర్భాలున్నాయి. నుంచిదీంతో ఒకరకంగా నిత్యావసర వస్తువైన టమాటా ధరను చూసి వినియోగదారులు నివ్వెర పోతున్నారు.ఈ క్రమంలో టామోటోను రైతు బజారుల్లో వినియోగదారుని అందుబాటు ధరల్లో విక్రయించేందుకు చర్యలు తీసుకుంటామని మార్కెటింగ్ శాఖ కమీషనర్, రైతు బజారుల ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రశాంతి తెలిపారు. రిటైల్ మార్కెట్లో భారీ ధర పలుకున్న నేపథ్యంలో వాటిని అదుపులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని ప్రశాంతి తెలిపారు.పక్క రాష్ట్రాలో ఈ పంట సాగు ఈ ఏడాది తక్కువగా ఉందన్నారు.దీంతో ఇతర రాష్ట్రాలకు టమాటాలను ఎగుమతి చేసే పరిస్దితి లేదన్నారు.చిత్తూరు జిల్లాలో మాత్రమే లభ్యమవుతుండటంతో ధర పెరుగుతొందని చెప్పారు,చిత్తూరు,అన్నమయ్య జిల్లాల్లోని మార్కెట్‌ల నుంచి టామోటాను 30 టన్నులు కొనుగోలు చేసామన్నారు. గుంటూరు, ఎన్టీఆర్:, కృష్ణాజిల్లాల్లోని రైతుబజారుల్లో కొనుగోలు ధరలకే విక్రయించామని తెలిపారు.ఈ కొనుగోలు ప్రక్రియను చేపట్టేందుకు ప్రతి జిల్లా అధికారి ఆధీనంలో రూ.5లక్షల రివ్వాలింగ్ పండ్ అందుబాటులో ఉంచామనా తెలిపారు.

# ప్రత్యేక దర్శనాలు ఆన్‌లైన్‌లోనే!

## - వృద్ధులు, దివ్యాంగుల దర్శనాలపై అపోహాలు నమ్మొద్దు



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంలో వృద్ధులు, దివ్యాంగులు,అనారోగ్యకారణాలతో బాధపడే భక్తులకు అమలవుతున్న దర్శనాలపై అపోహాలను నమ్మొద్దని, ఆన్‌లైన్‌లోనే టోకెన్లు జారీ అవుతున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానమ్ స్పష్టం చేసింది. ఈ ప్రత్యేక దర్శనాలపై వారంరోజులుగా ప్రచారమవుతున్న తప్పుడు సమాచారాన్ని ,పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది. ప్రతిరోజూ మధ్యాహ్నాం 3గంటలకు ఆలయంలోనికి ఈ ప్రత్యేక దర్శన భక్తులను అనుమతించే సమయంలో అన్ని దర్శన క్యూలైన్లను పూర్తిగా నిలిపివేసి వీరికి ప్రశాంతంగా, సంతృప్తికరంగా దర్శనం చేయిస్తుండటం జరుగుతుంది. ఇప్పుడు వస్తున్న పుకార్లను టిటిడి ఖండించింది. కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకొంటున్న భక్తుల్లో వృద్ధులు, దివ్యాంగులు, పలురకాల ఆరోగ్యరీతా కారణాలతో బాదపడే వ్యక్తులు ఉంటున్నారు. వీరికి ప్రత్యేకంగా క్యూలైన్ ఏర్పాటుచేసి, ఆలయానికి సమీపంలో దగ్గరగా తక్కువ సమయంలో సులభంగా ఆలయంలోపలకు చేరుకుని స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉంది. ఇందుకోసం మూడునెలల ముందుగానే తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఆన్‌లైన్‌లో రోజుకు వెయ్యివరకు ఉచిత టోకెన్లు జారీచేస్తుంది. ఈ టోకెన్లు అందుకున్న భక్తులు ఆయా రోజుల్లో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నాం 2గంటల వరకు తిరుమలలోని ఆలయానికి దక్షిణంవైపు ఉన్న ప్రత్యేకషెడ్లలో వేచిఉంటారు. ఆ సమయంలో నిరంతరాయంగా పాలు,టీ, అన్నప్రసాదాలు పంపిణీ చేస్తారు. వీరిందరినీ మధ్యాహ్నాం గంటలకు ఆలయంలోనికి అనుమతినిస్తారు. వీరికి సుమారుగా 40నిమిషాలు పాటు ఆలయంలో ఇష్టదైవమ్ వెంకన్నను దర్శించుకునే భాగ్యం కల్పిస్తున్నారు. అయితే గత రెండేళ్ళుగా ఆన్‌లైన్‌లోనే ఈ దర్శన టోకెన్లు టిటిడి జారీ చేస్తోంది. 2019 కరోనా వైరస్ ప్రభావం చూపకముందు తిరుమలలోనే ఆధార్‌కార్డు, హెల్త్‌కార్డులు, వైద్యుని రిపోర్టులను బట్టి టోకెన్లు ఏరోజుకారోజు జారీచేసేవారు. ఈ టోకెన్లు అందుకున్న వృద్ధులు, దివ్యాంగులు ఆలయం వరకు బ్యాటరీ వాహనాల్లో చేరుకుని అక్కడ నుండి ఆలయంలోనికి నిర్ధేశిత సమయానికి వెళ్ళేఅవకాశం ఉండేది. భక్తుల నుండి వచ్చిన విజ్ఞప్తులతో టిటిడి ఆన్‌లైన్‌లో ఈ టోకెన్లు కోటా 90రోజుల ముందుగానే విడుదల చేస్తోంది. ఇప్పటికీ రానున్న ఆగస్టు నెలవరకు టోకెన్లు బుక్‌చేసుకున్నారు. వీరికి 50రూపాయలు లడ్డూ ఒకటి ఉచితంగా లభిస్తుంది. ఇకపైన కూడా భక్తులు తగిన సమాచారం కోసం టిటిడి అధికారిక వెబ్‌సైట్ "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల. ఓఆర్‌జి.టిటి దేవస్థానమ్స్. ఎపి.ఇన్"మాత్రమే సంప్రదించాలని సూచించింది.

## నేనేం తప్పు చేశానని నా బస్సులను ఆపారు : తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జూన్ 19 ప్రభాతవార్త** తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అనంతపురంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొంతమంది అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా జె.సి మాట్లాడుతూ ఏం తప్పు చేశామని మా బస్సులను ఆపారని ఎవరైతే అధికారులు మా బస్సులను ఆపారో వారు తగిన మూల్యం చల్లించుకోవాలని, నా బాధ ప్రజలకు తెలపాలన్న ఉద్దేశ్యంతోనే మీడియా ముఖంగా అధికారులను హెచ్చరించారు. తనను ఎంత ఇబ్బంది పెట్టారో వైసిపి ప్రభుత్వంలో ఆ ఆవేదన నాకు మాత్రమే తెలుసని ప్రజల వద్ద నేను దోషిని కాకపోయినా నన్ను నా కుటుంబాన్ని ముద్దాయిలుగా నిలబెట్టారని మీడియా ముఖంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంచి వారిని చెడు చేసే ప్రభుత్వాలు వద్దని మంచిని మంచి చెడును చెడుగా చూపించే ప్రభుత్వం కావాలని జె.సి పేర్కొన్నారు.



పవన్‌కళ్యాణ్‌ను సన్మానించి దుర్గమ్మ జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

# వైభవంగా స్వామి అమ్మవార్ల పల్లకీసేవ

**ఇంద్రకీలాద్రి, జూన్ 19, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో ప్రతి నిత్యం జరిగే పల్లకీ సేవలో శ్రీ గంగాభవానీ సమేత దుర్గా మల్లేశ్వర స్వామి వార్లు విహరించారు. బుధవారం జరిగిన పల్లకీసేవ కార్యక్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. పల్లకీ సేవ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు. నూతన రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ పదవీ బాధ్యతలను బుధవారం చేపట్టిన సందర్భంగా ఆయన క్యాంప్‌కార్యాలయంలో కనకదుర్గమ్మకు, పలువురు దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, ఆలయ వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్‌కు దుర్గమ్మవారి శేషవస్త్రాన్ని అందజేశారు. అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# ఎన్‌డిఎ కూటమి విజయోత్సవానికి బ్రహ్మాయఙ్ఞం

## - ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆహ్వానం



చంద్రబాబుకు బ్రహ్మాయఙ్ఞంకు ఆహ్వానం పలుకుతున్న దృశ్యం

**విజయవాడ, జూన్ 19, ప్రభాత'వార్త' :** ఎన్‌డిఎ కూటమి విజయోత్సవంకోసం ఈనెల 23న ఉదయం 8 గంటలకు నిర్వహించే బ్రహ్మాయఙ్ఞానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సతీసమేతంగా పాల్గొనాలని తాము కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని యఙ్ఞ నిర్వహకులు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సత్యవాడ దుర్గాప్రసాద్ తెలిపారు. బుధవారం ముఖ్యమంత్రిని కలిసి రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. రాబోయే 5సంవత్సరాల కాలం జనరంజక పాలన కొనసాగాలని, ప్రజలందరికి విద్య, వైద్యం, ఉపాధి లభించాలని, ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక లోటు రాకుండా నిర్విఘ్నంగా అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం, టిడిపి మ్యానిఫెస్టోలో పొందుపరిచిన బ్రాహ్మణ సంక్షేమ పథకాలు త్వరితగతిన అమలు చేయాలనే సంకల్పంతో శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి మహాస్వామీజి ఆశీస్సులతో గన్నవరం ఎయిర్‌పోర్టు వద్ద శ్రీ భువనేశ్వరి పీఠంలో ఈ యఙ్ఞం నిర్వహిస్తామని బ్రాహ్మణులు యావన్మంది పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడి జనార్దన్, బుచ్చిరాంప్రసాద్, పొదిల నారాయణమూర్తి, యామిజాల నరసింహమూర్తి పాల్గొన్నారు.

## పోలవరం నిర్మాణం పూర్తి చేసే బాధ్యత కేంద్రానిదే: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసే బాధ్యత కేంద్రానిదే అన్నారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేప్టిన పిదప మీరు పోలవరం ప్రాజెక్టును సందర్శించి, ప్రాజెక్టు లోపాలపై మాట్లాడటం అభినందనీయం అన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మానం పరిపూర్తికే కేంద్రానికే బాధ్యత అన్నారు. ప్రాజెక్టు నిర్మాణ కాలంలోనే నిర్వాసితులకు పునరావాసం కల్పించి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలి..ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన నిర్వాసితుల పునరావాస ప్యాకేజీకి రూ.33 వేలకోట్ల నిధుల విడుదలకై కేంద్రంపై ఒత్తిడి పెంచాలని లేఖలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు.


## ఫెర్రర్ స్ఫూర్తిగా ఆయన ఆశయ సాధనకు కృషిచేద్దాం: మంత్రి లోకేష్

**అమరావతి, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** మానవతామూర్తి, ఆర్డీటీ వ్యవస్థాపకుడు ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు ఫెర్రర్ స్ఫూర్తిగా ఆయన ఆశయ సాధనకు కృషిచేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు.

20-6pg5.qxd:20-6pg5.qxd 1/1/02 6:57 AM Page 1



# ఢిల్లీలో భారీగా వడగాడ్పులు



## మండుటెండలకు 15 మంది బలి

### బీహార్, యుపి, రాజస్థాన్‌లోను అధిక ఉష్ణోగ్రతలు

**న్యూఢిల్లీ, జూన్ 19:** ఉత్తర భారతదేశంలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. దేశ రాజధాని ఢిల్లీ సహా ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్, ఝార్ఖండ్, బీహార్ రాష్ట్రాల్లో వాతావరణం నిప్పుల కుంపటిలా మారింది. 51 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పలు రాష్ట్రాల్లో రోజుకు పదుల సంఖ్యలో ప్రాణాలు పోతున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాలకు భారత వాతావరణ విభాగం ఇప్పటికే రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఢిల్లీలో గరిష్టంగా 51 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జూన్ నెల సగటుతో పోలిస్తే ఇది 6 డిగ్రీల అధికం. దీంతో ఎండ వేడిమి, వేడిగాలుల ధాటికి ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారు. ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలో గడిచిన 72 గంటల్లో వడదెబ్బతో 15 మంది మృతి చెందారు. వీరిలో ఢిల్లీ ఆర్ఎంఎల్, సఫ్దర్‌జంగ్, ఎల్ఎన్‌జెపి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ అయిదుగురు మృత్యువాత పడ్డారు. నోయిడాలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీ ఆర్ఎంఎల్ ఆసుపత్రిలో ఇప్పటికే వడదెబ్బతో 36 మంది చికిత్స పొందుతుండగా వారిలో లైఫ్ సపోర్ట్‌పై 12 మంది రోగులు ఉన్నారు.

ఇలాగే వేడిగాలులుకొనసాగితే పరిస్థితులు మరింత దిగజారే అవకాశం ఉండడంతో ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. వడదెబ్బ కారణంగా ఢిల్లీలో మరణాల రేటు 60 నుంచి 70 శాతంగా ఉంది. నెల రోజులుగా ఢిల్లీ వాసులు అధిక ఉష్ణోగ్రతలు ఎండవేడితో అల్లాడిపోతున్నారు. ఢిల్లీలో బుధవారం వరకు వేడిగాలులు వీచే అవకాశముందని, రేపు, ఎల్లుండి కాస్త ఉపశమనం ఉండవచ్చునని వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాలు రావడానికి మరో రెండు వారాల సమయం ఉందని, ఈ నేపథ్యంలో అప్పుడే ఎండల నుంచి ఉపశమనం ఉండకపోవచ్చునని తెలిపింది. ఢిల్లీతో పాటు ఇతర నగరాల్లో ఎండవేడి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం ఆసుపత్రుల్లో ప్రత్యేక యూనిట్లు ఏర్పాటు చేసి మెరుగైన చికిత్స అందించాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి నడ్డా అధికారులకు సూచించారు.



# ఢిల్లీలో ముదిరిన నీటి సంక్షోభం

### రెండు రోజుల్లో పరిష్కరించకపోతే ఆమరణ దీక్ష: అతిశి

**న్యూఢిల్లీ, జూన్ 19:** ఢిల్లీలో నెలకొన్న నీటి సంక్షోభాన్ని రెండు రోజుల్లోగా పరిష్కరించకుంటే తాను నిరవధిక దీక్ష చేపడతానంటూ ఆప్ నేత అతిశి ప్రధానికి మోడీకి రాసిన లేఖలో డిమాండ్ చేశారు. ఒకవైపు భానుడి ప్రతాపం .. మరో వైపు నీటి సంక్షోభం ఢిల్లీ ప్రజలను పీడిస్తున్నాయి. నీటి కొరతతో నగరవాసులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కేంద్రాన్ని ఢిల్లీ ప్రభుత్వం కోరింది. నగరంలో నెలకొన్న నీటి ఎద్దడికి రెండు రోజుల్లో ముగింపు పలికే చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి మోడీకి లేఖ రాసింది. తమ నీటి వాటాను హరియాణా ప్రభుత్వం సరైన సమయానికి విడుదల చేయకపోవడంతో ఢిల్లీలో నీటి సంక్షోభం మరింత తీవ్రమవుతోంది. 'వాటా ప్రకారం.. హరియాణా నుంచి ఢిల్లీకి 613 ఎమ్‌జిడి రావాల్సి ఉంది. కానీ, నిన్న 513 ఎమ్‌జిడిలను మాత్రమే విడుదల చేశారు. ఒక ఎమ్‌జిడి నీరు 28,500 మంది అవసరాలకు వినియోగించవచ్చు. అంటూ 28 లక్షల మందికి పైగా నీటి కొరతతో నరకం చూస్తున్నారు. అక్కడి ప్రభుత్వానికి లేఖ రాశాన్న అని ఆప్ మంత్రి అతిశీ తెలిపారు.

ప్రస్తుతం హీట్‌వేవ్ కారణంగా ఇబ్బంది పడుతున్న నగరవాసులకు నీటి సంక్షోభం కూడా తోడైందని ఢిల్లీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. 'ఈ సమస్యను పరిష్కరించాలని ప్రధాని మోడీకి లేఖ రాశా. ఒక వేళ జూన్ 21లోగా వారు స్పందించపోతే.. నిరవధిక దీక్ష చేపడతా' అని అతిశీ స్పష్టం చేశారు. కాగా యమునాది నదీ ప్రవాహం తగ్గడంతో ఢిల్లీ నీటి అవసరాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సమస్యను కొంతైనా తగ్గించేందుకు నీటి సరఫరా వ్యవస్థ దెబ్బతినకుండా అధికారిక బృందాలు గస్తీ కాస్తున్నాయి.



## హాజ్ యాత్రలో 600 మంది మృతి

### వారిలో 68 మంది భారతీయులే

**న్యూఢిల్లీ, జూన్ 19:** హాజ్ యాత్రకు వచ్చి ఈ సంవత్సరం 600 మందికి పైగా మృతి చెందారని, అందులో 68 మంది భారతీయులు ఉన్నారని సౌది అరేబియా దౌత్యవేత్త ఒకరు బుధవారం వెల్లడించారు. భారత్ నుంచి వచ్చిన వారిలో 68 మంది మృతి చెందినట్లు గుర్తించామన్నారు. ఇందులో కొందరు సహజంగా, మరికొందరు వృద్ధాప్యం కారణంగా మృతి చెందిన వారు ఉన్నట్లు వెల్లడించారు. ఇంకొంత మంది వాతావరణ పరిస్థితుల కారణంగా మృతి చెందినట్లు అరబ్ ప్రతినిధులు తెలిపారు. మక్కాలో ఉష్ణోగ్రలు దాదాపు 52 డిగ్రీలుగా నమోదైంది. మృతి చెందిన వారిలో ఈజిప్ట్, సౌది అరేబియాకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. ఎండవేడికి తట్టుకోలేక మరో 2,000 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# రాహుల్ త్వరలో దేశప్రధాని

## ఎన్డీఏ సర్కార్ ఏక్షణంలోనైనా కూలవచ్చు

### నితీశ్, చంద్రబాబు దయాదాక్షిణ్యాలపై మోడీ సర్కార్

### లాక్‌సభ ఎంపి మల్లురవి, రాజ్యసభ ఎంపి అనిల్ కుమార్



**హైదరాబాద్, జూన్19,ప్రభాతవార్త:** ఎన్‌డిఏ ప్రభుత్వం ఏక్షణంలోనైనా కూలవచ్చు దేశానికి రాహుల్ ప్రధానమంత్రి కావొచ్చని లోక్‌సభ ఎంపి మల్లురవి జోస్యం చెప్పారు. గాంధీ భవన్‌లో బుధవారం రాహుల్‌గాంధీ పుట్టిరోజు సందర్భంగా ముఖ్యఅతిథిగా నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి హాజరై కేక్ కట్‌చేశారు. మూడు వందల మంది కాంగ్రెస్ కార్యకర్తల చేత రక్తదానం చేయించారు. దర్‌మత్‌కరో అనే నినాదం రాహుల్‌గాంధీ ఇవ్వడమే కాదు వారికి బాసటగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి అణగారిని వర్గాల ప్రజలకు బాసటగా నిలిచారు. బలహీనవర్గాలు బాగుండాలంటే రాజ్యంగాన్ని కాపాడుకోవాలని దానికోసం ప్రాణాలను కూడా లెక్కచేయననే సంకేతం రాహుల్ ఇచ్చారని అన్నారు. మాట్లాడుతూ దేశంలోని మైనార్టీ అణగారిన వర్గాలు భయపడకండి రాహుల్ దేవుడి రూపంలో కిందికి వచ్చిన మనిషి అని ఆయన అభయం ఇచ్చారు. పేదల సమస్యలు తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారు. మోడీ పాలనలో జనాలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. మోడ 400 సీట్ల వస్తాయని చెప్పి ఇపుడు కేవలం 240సీట్లు మాత్రమే వచ్చాయని తెలిపారు. నితీష్‌కుమార్ చంద్రబాబు దయాదాక్షిణ్యాలపై మోడీ ప్రభుత్వం మనగలుగుతుందని వారికి కోపం వస్తే అది కూలిపోవడం ఖాయమని మల్లు రవి అన్నారు.

రాష్ట్రంలో బిజెపి ఎంపి గెలిచిన చోట బిఆర్ఎస్‌కు కనీసం డిపాజిట్‌కూడా రాలేదని రవి ఎద్దేవా చేశారు. మెదక్‌లో బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలని హరీష్‌రావు చెప్పాడు అందుకే అక్కడ బిజెపి గెలిచిందని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్‌లో 40వేల ఓట్లుకూడా పడవని కానీ బిఆర్ఎస్ వాళ్లు చెప్పడంతో బిజెపికి ఓట్లు వేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నైతికంగా 14సీట్లు గెలిచినట్లే బిఆర్ఎస్ బిజెపితో కలిసి ఉండకపోతే 14సీట్లు వచ్చి ఉండేవని ఆయన భాష్యం చెప్పారు. రేవంత్‌రెడ్డి 21గంటలు పని చేస్తు రాష్ట్రంను అభివృద్ధిపథంవైపు నడుపుతున్నారని రవి కితాబు ఇచ్చారు.

రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ప్రజలకోసం పోరాటంచేసే నాయకుడు మహాత్మాగాంధీ వారసుడిగా ఆయన తరువాత దేశంలో పాదయాత్ర చేసిన కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ మాత్రమే అని ఆయన గుర్తుచేశారు. బిజెపి పేద ప్రజల నమ్మకంను కోల్పోయింది అందుకే సీట్లు తగ్గాయి అని అన్నారు,



# సునాక్ నోట 'స్వదేశీ' మాట..

## ఎన్నికల వేళ ట్రోల్స్!

**లండన్, జూన్ 19:** యుకెలో ఎన్నికల సమయం దగ్గరపడుతోన్న వేళ ప్రచారం ఊపందుకొంది. ఈ క్రమంలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌పై విమర్శలు ఎక్కువవుతున్నాయి. తాజాగా స్వదేశీ ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వాలని వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది. విదేశీ కూరగాయలు, పండ్లపై ఆధారపడటాన్ని ఎలా తగ్గించుకోవాలో సూచించిన ఆయన స్థానిక ఉత్పత్తులకు అండగా నిలవాలన్నారు. దేశ ప్రజలు బ్రిటిష్ ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని సునాక్ పిలుపునివ్వడంపై సామాజిక మాధ్యమాల్లో ట్రోల్స్ మొదలయ్యాయి. 'మనం విదేశీ ఆహారం మీద ఆధారపడకూడదు. బ్రిటిష్‌వి కొనండి' అని ఎక్స్ ఖాతాలో రిషి సునాక్ పేర్కొన్నారు. ఈ పోస్టుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు ఆయన వ్యాఖ్యలకు మద్దతు తెలుపుతుండగా మరికొందరు మాత్రం అది అసాధ్యమంటూ కొట్టిపారేశారు. దేశం వ్యవసాయం సంక్షోభం ఎదుర్కొంటున్నవేళ స్థానిక వస్తువులను కొనుగోలు చేయడం ఎంతో కష్టమని చెబు తున్నారు. బ్రిటిష్ వ్యవసాయం సంక్షోభంలో ఉందని మీ ప్రభుత్వమే పేర్కొంది. దిగుమ తులను అనుమతించి స్థానిక ఆహార పదార్థాలను పాడు చేశారంటూ ఓ మహిళా యూజర్ మండిపడ్డారు. బ్రెగ్జిట్ వల్ల ఇటువంటి సమస్యలు పరిష్కారమవుతాయని అప్పట్లో చెప్పారని, ప్రస్తుత పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో భారత స్వాతంత్ర సంగ్రామ సమయంలో 'స్వదేశీ' విధానాన్ని గుర్తు చేసిన కొందరు సునాక్ కూడా అదే బాటలో వెళుతున్నట్లు కనిపిస్తుందని కామెంట్లు విసురుతున్నారు. జులై 4న అక్కడ సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ సొంత పార్టీతోపాటు విపక్షం నుంచి కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు.

# జులై 3దాకా కేజ్రీవాల్ రిమాండ్ పొడిగింపు



**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ జుడిషియల్ రిమాండును జులై మూడవ తేదీ వరకు పొడిగించారు. ఈ మేరకు సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) బుధవారం ఆదేశాలు జారీ చేసింది. కేజ్రీవాల్‌ను గత మార్చి నెల 21వ తేదీన ఇడి అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన తీహార్ జైల్లో రిమాండులో వున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆప్ తరపున ప్రచారం చేసు కునేందుకు వీలుగా కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు 17 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సమయంలో గత మే నెలలో ఆయన తీహార్ జైలు నుంచి విడదలయ్యారు. దీని తరువాత ఈ నెల రెండవ తేదీన తిరిగి తీహార్ జైలు అధికారుల ఎదుట లొంగిపోయారు. కాగా కేజ్రీవాల్ రిమాండు గడువు ముగియడంతో ఈడీ అధికా రులు వర్చువల్ ద్వారా సిబిఐ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. కాగా ఇదే సమయంలో ఆయన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పైనా కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఈడీ తరపు న్యాయవాదులు, కేజ్రీవాల్ తరపు న్యాయవాదుల మధ్య హోరాహోరీగా వాదనలు జరిగాయి.

కేజ్రీవాల్‌ను ఎలాంటి ఆధారం లేకుండా ఈడీ అరెస్టు చేసిందని ఆయన తరపున వాదించిన న్యాయవాదులు వాదించగా వీటిని ఈడీ తరపు న్యాయవాదులు ఖండించారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ వందకోట్ల రూపాయ లను డిమాండ్ చేసినట్లు తమ వద్ద వాదనలు వున్నాయని ఈడీ తరపు న్యాయవాదులు వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత న్యాయమూర్తి కావేరి బవేజ కేజ్రీవాల్ రిమాండును పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కేజ్రీవాల్‌ను జూలై రెండవ తేదీన కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరచాలని న్యాయమూర్తి ఆదేశించారు.

## అంతరిక్ష పరిశోధనల ద్వారా విలువైన సమాచారం

### ఇస్రో ఛైర్మన్‌ను కలిసిన కేంద్రమంత్రి సురేష్ గోపి



ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌ను కలిసిన కేంద్రమంత్రి సురేష్‌గోపి

**శ్రీహరికోట (తడ), జూన్ 19 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనల ద్వారా దేశాభివృద్ధికి ఎంతో విలువైన సమాచారం అందుతోందని, ప్రకృతి విపత్తులను ముందుగానే పసిగట్టగలుగుతున్నామని కేంద్రమంత్రి సురేష్‌గోపి అన్నారు. ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరులో బుధవారం ఆయన ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌ను కలుసుకున్నారు. కేరళలోని ముల్లాపెరియార్, ఇడుక్కి ఆనకట్టలు, వాటి మీద తుపాను ప్రభావాల గురించి అంతరిక్ష పరిశోధనల ద్వారా ఇంకా విలువైన ముందస్తు సమాచారం అందించాలని కోరారు. కేరళకు చెందిన సురేష్‌గోపి సముద్ర తీరంలోని పలు ప్రాంతాల సమగ్ర అభివృద్ధి మీద ఇస్రో కూడా దృష్టి పెట్టాలన్నారు. ప్రకృతి వైపరిత్యాలను ముందుగానే కనుక్కోవడం వల్ల తీరప్రాంతాలకు ఎంతో మేలవుతుందని, వీటి వల్ల కలిగే కష్టనష్టాలను నివారించడానికి పరిశోధనలు అవసరమని చర్చించారు. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనలతో తాము ఇవ్వగలిగిన సమాచారం గురించి. ఇప్పటిదాకా చేపట్టిన వివిధ పరిశోధనల గురించి కేంద్రమంత్రికి వివరించారు.



## ఎఐసిసి కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### హాజరైన కాంగ్రెస్ అగ్రనేతలు

**న్యూఢిల్లీ, జూన్ 19:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకగాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్ సహా పలువురు సీనియర్ నేతలు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. వారి సమక్షంలో రాహుల్ కేక్ కోసి తినిపించారు. ఇందులో పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారంతా అగ్రనేతకు శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ మీ నిబద్ధత, నిజాయతీ ప్రజలకు మేలు చేయాలన్న మీ తపన ఎంతో మెచ్చుకోదగ్గది. బాధలో ఉన్న ప్రతి ఒక్కరి కన్నీరు తుడవడానికి మీరెప్పుడూ ముందుంటారు. ఈ మిషన్ ఇలాగే కొనసాగాలి. భిన్నత్వం, సామరస్యం, కరుణ అనేది కాంగ్రెస్ పార్టీ తత్వం. ఇవన్నీ మీ పనుల్లో కనిపిస్తాయి. సడలని పట్టుదలతో రాజ్యాంగ పరిరక్షణ కోసం మీరు పోరాడారు. సుదీర్ఘమైన, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నా అని ఖర్గే తన ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. 'ప్రియమైన సోదరుడా మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. మనదేశ ప్రజల పట్ల మీకున్న అంకితభావం మిమ్మల్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళుతుంది. మీరు నిరంతరం పురోగతి సాధిస్తూ విజయం మీ కేరాఫ్ కావాలని కోరుకుంటున్నా అని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 'నా ప్రియమైన సోదరుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు. రాహుల్ నా స్నేహితుడు. నా తోటి యాత్రికుడు, మార్గదర్శి, తత్వవేత్త, గొప్ప నాయకుడు' అని ప్రియాంక గాంధీ ప్రశంసించారు.

# అప్రమత్తత తోనే రైలు ప్రమాదాల నివారణ

### రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్..



రైలు ప్రమాదాల నివారణకు కృషి చేసిన భద్రతా విభాగాల సిబ్బందికి మ్యాన్‌ఆఫ్‌ది మంత్ అవార్డును అందజేస్తున్న జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 19 ప్రభాతవార్త :** రైల్వే భద్రతా విభాగంలో పని చేస్తున్న సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండటం ద్వారా రైలు ప్రమాదాలను నివారించగలమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఉద్ఘాటించారు. రైళ్ల నిర్వహణ, భద్రత అంశాలపై దక్షిణ మధ్య రైల్వే జోన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. జనరల్ మే నేజర్ అరుణ్‌కుమార్ జైన్ జోన్ పరిధిలో ప్రమాదాలను నివారించేందుకు కృషి చేసిన భద్రతా విభాగాల సిబ్బందికి మ్యాన్ ఆఫ్‌ది మంత్ అవార్డులను ప్రధానం చేశారు. రైల్వే జోన్ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన సిబ్బంది, తమ విధుల నిర్వహణ అప్రమత్తంగా ఉంటూ అంకిత భావంతో విధులు నిర్వహించిన 12 మంది ఉద్యోగులకు మ్యాన్ ఆఫ్ ది మంత్ భద్రతా అవార్డులను జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్ నిలయంలో జరిగిన భద్రతా సమీక్ష సమావేశాన్ని దక్షిణ మధ్య రైల్వే భద్రతా విభాగం నిర్వహించింది.

ఈ సందర్భంగా అదనపు జనరల్ మేనేజర్ ధనుంజయులతో పాటు ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ కె.వెంకటరమణా రెడ్డి వివిధ విభాగాలకు చెందిన ప్రదానాధికా రులు, సికింద్రాబాద్, హైదరాబాద్, విజయ వాడ, గుంతకల్లు, గుంటూరు, నాందెడ్ డివిజన్లకు చెందిన డీఆర్ఎంలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం జైన్ జోన్ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన 12 మంది ఉద్యోగులు విధి నిర్వహణలో అప్ర మత్తంగా ఉంటూ ప్రమాదాల నివారణకు అసురక్షిత పరిస్థితులను నివారించడానికి సకాలంలో చర్యలు చేపట్టినందుకుగాను మ్యాన్ ఆఫ్‌ది మంత్ అవార్డులను ప్రధానం చేశారు. సికింద్రాబాద్ డివిజన్ 03, హైదరాబాద్ డివిజన్01, విజయవాడ డివిజన్02, గుంతకల్లు డివిజన్ 03, నాందేడ్ డివిజన్01, గుంటూరు డివిజన్02 మ్యాన్ ఆఫ్‌ది మంత్ భద్రతా అవార్డులను అందజేశారు. ఈ అవార్డు గ్రహీతలలో లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, టెక్నీషియన్లు, పాయింట్స్ మ్యాన్, కీ/గేట్ మ్యాన్, ట్రాక్ మెయింటెయినర్లు, మొదలైన వివిధవర్గాలకు చెందినవారు ఉన్నారు. ఈ అవార్డులు ఇతర రైల్వే ఉద్యోగులను సంకల్ప దీక్షతో విధులను నిర్వహించేందుకు ఎంతగానో ప్రేరేపిస్తాయని, అలాగే రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైల్వేలకు కూడా ఎంతో సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం జైన్ జోన్‌లోని రైలు కార్యకలాపాల భద్రతపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. జోన్ పరిధిలో సేఫ్టీ డ్రైవ్‌లను కొనసాగించాలని, అప్రమత్తంగా ఉండేందుకు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా లోకో పైలట్లు, షంటర్స్, గ్యాంగిమెన్, గార్డులు తదితర క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు భద్రతపై నిత్యం కౌన్సిలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## అయోధ్య రామమందిరం వద్ద భద్రతా సిబ్బంది కాల్పుల్లో ఒకరు మృతి!



**లక్నో, జూన్ 19:** అయోధ్య రామ మందిరం వద్ద విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది తుపాకీ కాల్పుల్లో మరణించాడు. అతడిపై ఎవరైనా కాల్పులు జరిపారా? ప్రమాదవశాత్తు గన్ పేలిందా? లేదా తనను తాను కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడా? అన్నది స్పష్టం కాలేదు. ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. యూపీ స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్‌కు చెందిన 25 ఏళ్ల శత్రుఘ్న విశ్వకర్మ నూతన రామాలయానికి 150 మీటర్ల దూరంలోని కోటేశ్వరాలయం విఐపి గేట్ వద్ద సెక్యూరిటీ విధుల్లో ఉన్నాడు. బుధవారం తుపాకీ కాల్పుల వల్ల అతడు మరణించినట్లు సీనియర్ అధికారి తెలిపారు. మృతుడి నుదిటిపై తుపాకీ గాయం ఉందని చెప్పారు.

## 60వ వార్డు వుడా కాలనీ పార్కు అభివృద్ధిపై
# ప్రశంసలు కురిపించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు



పీఎం పాలెం, జూన్ 19, ప్రభాతవార్త

గుల్లలపాలెం వుడా కాలనీ 60వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీ పార్కును పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సందర్శించి పార్కును మెయింటెన్ చేస్తున్న కాలనీ కార్యవర్గాన్ని ఎంతగానో అభినందించారు. సుమారు 75 సెంట్లలో నిర్మించిన ఈ ఆధునిక, పచ్చదనానికి మారుపేరైన ఈ పార్కును హెచ్‌పిసిఎల్, జీవీఎంసీ నిధులతో నిర్మించి ఒక మోడల్ పార్క్‌గా అభివృద్ధి చేశారు. కడియం నుంచి సుమారు 500 మొక్కలను నాటారు. రెండు సీసీ కెమేరాలతో సుమారు 46 ఆధునిక మైన విద్యుత్ లైట్లతో ఈ ప్రాంత ప్రజలను ఈ పార్కు ఎంతగానో ఆకర్షిస్తుందని కాలనీ ప్రతినిధులు జీవీఎంసీతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుని ఈ పార్కును నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ ఈ పార్కుకు ఇంకా ఏమి కావాలో సమకూర్చుతానని పేర్కొన్నారు. అత్యాధునిక సౌకర్యాల తో నడక మార్గం, పిల్లలు ఆడుకునే వస్తువులు షటిల్ బ్యాడ్మింటన్ పరికరాలతో ఈ పార్కు సుందర, నందనంగా ఏర్పాటు చేయడమైనదన్నారు. ప్రసన్న, ఈఈ బాబూరావు, ఏఈ ఇతర అధికారులు కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

డుంబ్రిగుడ రూరల్, జూన్ 19, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల గిరిజనుల అప్రమత్తంగా ఉండాలని హెల్త్ అసిస్టెంట్ కే.రవీంద్ర ఆధ్వర్యంలో దోమంగి సబ్ సెంటర్ పరిధి గ్రామంలో బుధవారం అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హెల్త్ సూపర్‌వైజర్ పద్మ మాట్లాడుతూ సికిల్ సెలెనీమియా పట్ల అవగాహన ప్రతి ఒక్కలు చేసుకోవాలని దీంతో అజాగ్రత్తగా ఉంటే ప్రాణానికే ముప్పు కలుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు అవగాహన చేసుకుని ఈ వ్యాధి పట్ల దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఇటువంటివి వస్తే నేరుగా ప్రభుత్వాసుపత్రిలో సంప్రదించాలని ఆమె అన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల సాగోన కలిగి గ్రామంలో ఎటువంటి చెప్తా ఉన్న పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెలప్పా కే.బాలకృష్ణ, ఏఎన్ఎం భానుమతి, సుబ్బలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, సూపర్ సర్పంచ్ విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనిమియా రహిత సమాజమే లక్ష్యం
## అందరూ బాగున్నారా.. ఆరోగ్యం పదిలం -భవిష్యత్తు తరాలకు సోకకుండా జాగ్రత్తలు : జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత



పాడేరు, జూన్19, ప్రభాతవార్త

సికిల్ సెల్ ఎనిమియా రహిత సమాజమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత స్పష్టం చేశారు. సికిల్ సెల్ ఎనీమియాను 2047 నాటికి పూర్తిగా నిర్మూలించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించాయని అన్నారు. ప్రపంచ సికిల్ సెల్ ఎనిమియా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ బాగున్నారా? అంటూ అందరిని పలకరించారు. ఆరోగ్యమే మహా భాగ్యమని బాగున్నారా అని అందరూ పలకరిస్తుంటారని చెప్పారు. ఆరోగ్యాన్ని అందరూ పదిలంగా ఉంచుకోవాలని చెప్పారు. మేసరిక వివాహాల వలన వంశ పారపర్యంగా సికిల్ ఎనీమియా సంక్రమిస్తుందన్నారు. మేనరిక వివాహాలు చేసుకోవద్దని హితవు పలికారు. ప్రపంచ వ్యాప్తంగా 70మిలియన్ల మంది సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారని అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా అంటువ్యాధి కాదని జన్యుపరమైన వ్యాధన్నారు. అరకు పార్లమెంటు సభ్యురాలు డా.గుమ్మా తనూజారాణి మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనిమీ వ్యాధి అవగాహనతోనే నిర్మూలించవచ్చున్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ ప్రతి గడపకు సికిల్ ఎనీమియాపై అవగాహన కల్పిస్తామన్నారు. అరకు అసెంబ్లీ నియోజక వర్గం శాసన సభ్యులు రేగం మత్స్యలింగం మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జమాల్ బాషా, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.విశ్వామిత్ర, డిసిహెచ్ఎస్ డా.కృష్ణారావు సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన కల్పించారు. వ్యాధి లక్షణాల గురించి తెలిపారు. అంతకు ముందు అంబేద్కర్ కూడలి నుండి తలారిసింగి ఇండోర్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సికిల్ సెల్ ఎనీమియా పరీక్షల నిర్వహణ ర్యాలీకి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. తలారిసింగ్ గిరిజన సంక్షేమ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షల్లో 100 మందికి ఐటిడిఏ సమావేశ మందిరంలో 30 మందికి సకిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, ఐ.సి.డి. ఎస్.పి.డి. సూర్యలక్ష్మి, డి.ఆర్.డి. ఎ,పి.డి, మురళి, ఎంపిడిఓ సాయి నవీన్, తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి, గిరిజన సంక్షేమ శాఖ డి.ఇ అనుదీప్, 2. 2. దుర్గా ప్రసాద్, సిడిపిఓ ఝాన్సీ, ఎటిడబ్ల్యూఓ ఎల్.రజని, హెచ్.ఎం.రీమలి జాన్, జెడ్పిటిసి గిడ్డి విజయ లక్ష్మి, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు జిల్లా ఆసుపత్రి వైద్య సిబ్బందికి తక్షణమే బకాయి జీతాలు చెల్లించాలి
## ఏఐటీయూసీ డిమాండ్


పాడేరు,జూన్19,ప్రభాతవార్త



ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పాడేరు జిల్లా ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ జల్లి రాజుబాబు, జిల్లా కో-కన్వీనర్ అమర్ పాల్గొని మాట్లాడుతూ గత 5 సంవత్సరములు నుండి ఏ.పి.వి.వి.పి ఆధ్వర్యంలో నిధులతో ఉన్నప్పటికీ జిల్లా ఆసుపత్రిలో ఏపీవీవీపీ వైద్య సిబ్బందిని అనగా స్టాఫ్ నర్స్, జూనియర్ అసిస్టెంట్స్ (డీఈఓ) జీడీఏ, ఓటి అసిస్టెంట్స్, ల్యాబ్ అటెండెంట్, రేడియాలజీ టెక్నీషియన్స్, థియేటర్ అసిస్టెంట్ వంటి తదితర సిబ్బందిని ఏపీ పరిధిలోకి నియమించబడ్డారని ఏపీ వీపీ అధికారులు చెప్పడంతో దీనిపై అధికారులను ఎటువంటి జవాబు చెప్పకుండా డీఎంఈ పరిధిలోకి తీసుకోవడం తీసుకోవాలా లేదా అనే విషయంపై కూడా సమాధానం చెప్పలేకపోవటం పరిస్థితి ఉండగా 88 సిబ్బందిని ఇబ్బంది పెట్టడం జరుగుతుందని అన్నారు. జీతాలు ఇవ్వకుండా అధికారులు వీరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి వీరిని డీఎంఈ పరిధిలోకి తీసుకొని నాలుగు నెలల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరి పట్ల నిర్లక్ష్య వైఖరి కనపరిస్తే భవిష్యత్తులో వైద్య సిబ్బందితో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్టాఫ్ నర్స్ అప్పల స్వామి, గణేష్, ఏలీషా, సూర్య, రేడియోగ్రఫీ టెక్నీషియన్స్ రాంబాబు, అప్పారావు, జీడీఏ సత్యనారాయణ, రత్నకుమారి, శేషు, తదితర సిబ్బందులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణిని కలిసిన సురేష్ కుమార్ టీడీపీ నాయకులు

పాడేరు, జూన్19,ప్రభాతవార్త



రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సాలూరు ఎమ్మెల్యే గుమ్మిడి సంధ్యారాణిని బుధవారం పాడేరు టిడిపి నాయకులు కూడా వెంకట సురేష్‌కుమార్, పీఆర్‌ఓ కె.కృష్ణారావు, సోమేష్, సాయి, వెంకట ప్రసాద్, టి.మూర్తిబాబు, చంటిబాబు సాలూరు లో మంత్రి సంధ్యారాణి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రికి పాడేరు నియోజక వర్గంలో నెలకొని ఉన్న పలుసమస్యలను నాయకులు వివరించారు.

# వి.ఆర్.పురం బాధితులకు ఇళ్ల నిర్మాణపు సామగ్రి అందజేత
## మానవత్వం చాటుకున్న డాక్టర్ జమాల్ ఖాన్

వి.ఆర్.పురం,జూన్ 19, ప్రభాతవార్త



మండలంలోని రేఖపల్లి, రాజుపేటకాలని, ఒడ్డిగూడెం గ్రామాల్లోని ప్రకృతి విపత్తు (గాలి, భారీ వర్షం)కు ఇళ్లపై కప్పులు దెబ్బతిన్న 17 కుటుంబాలకు చెందిన బాధితులకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు డా.జమాల్ ఖాన్ మానవత్వం చాటుకున్నారు. బుధవారం సంబంధిత గ్రామాల్లో పర్యటించి, ధ్వంసమైన పై కప్పులు ఏర్పాటు చేసుకోవటానికి బాధితులకు తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, జడ్.పి.టి.సి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి, వైస్.ఎం.పి.పి పద్దాపు భాగ్యలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆచంట శ్రీనివాస్‌రావు, బురకా కన్నారావు చేతుల మీదుగా, జె.కె.సి.టి ట్రస్ట్ ద్వారా రూ.85వేల విలువగల ఇనుప పైపులు, సిమెంట్ రేకులను అందించారు. కార్యక్రమంలో ఆర్.ఐ మడకం రామకృష్ణ, వి.ఆర్.ఓ దూలయ్య, టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, బీరకా సూర్యప్రకాష్ రావు, బొర్రా నరేష్, ముత్యాల సిద్ధార్థ (సిద్దు), సవలం రాజేంద్రప్రసాద్, కోట్ల బాలయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ సర్వర్, సుఫీ, జెకెసిటి ట్రస్ట్ సభ్యులు షాజహాన్, రియాజ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాస్‌ను కలిసిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు,జూన్18,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన గాజువాక శాసన సభ్యులు పల్ల శ్రీనివాసరావును విశాఖ టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్‌కు మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు బీజేపీ శ్రేణులు శుభాకాంక్షలు
## -కూటమి పార్టీల సహకారంతో గాజువాకను అభివృద్ధి బాట పట్టిస్తా : పల్లా శ్రీనివాసరావు



గాజువాక, జూన్ 19,ప్రభాతవార్త

కూటమిలోని బీజేపీ, జనసేనపార్టీ శ్రేణుల సహకారంతో గాజువాకను అన్ని రంగాలలో అభివృద్ధి బాట పట్టిస్తానని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా నియామకమైన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనువాసరావుకి గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో బిజెపి శ్రేణులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో విజయం సాదించిన కూటమి శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకు సముచిత స్థానం కల్పించిన టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర సిఎం నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. గాజువాక టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పల్లా మాట్లాడుతూ తన గెలుపుకు కృషి చేసిన బీజేపీ, జనసేన శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి సహకారంతో ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, ఇదే అభిమానం తనపై కురిపించాలని ప్రజలకు, కూటమి శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గూటూరు శంకరరావు, బొండా యల్లాజీరావు, నాగేశ్వరావు, పేర్ల. అప్పారావు, తాతారావు, పేర్ల సత్యారావు, వెంకట్రావు, బొత్స దిలీప్, అనిత, జ్యోతి, గీతాసింగ్, సోనీశర్మ, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
## రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

గాజువాక, జూన్ 19,ప్రభాతవార్త



విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. బుధవారం గాజువాక శ్రీనగర్‌లో ఓ ప్రైవేట్ కళాశాలలో డ్రగ్స్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలను ఆయన వివరించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో మాదకద్రవ్యాలను అరికట్టడంలో పూర్తిగా విఫలం అయ్యిందని, దింతో ఎక్కడ బడితే అక్కడ అవి దొరకడంతో వాటిని వినియోగించుకొని యువత బంగారు భవిష్యత్‌ను పాడుచేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సమస్య నిర్మూలనపై ఉక్కు పాదం మోపుతామని, కూకటి వేళ్ళతో పెకిలిస్తామని, యువతకు బంగారు బాట వేస్తామని అన్నారు. వీటిని పూర్తిగా నిర్మూలించడంపై, వీటిమూలాలు పై పోలీసులు దృష్టి సారించాలన్నారు. అలాగే ఉపాధి లేక యువత పక్కదారి పడుతుందని, వారికి అన్నివిధాలుగా అర్హతకు తగ్గ ప్రాధాన్యత కల్పించి తగిన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ-2 మేకా సత్తిబాబు, ఏసీపీ త్రినాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మొక్కు తీర్చుకున్న టీడీపీ నేతలు

గాజువాక, జూన్19,ప్రభాతవార్త

గాజువాక ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావు భారీ మెజార్టీతో గెలుపొందడంతో టీడీపీ నేతలు మొక్కు తీర్చుకున్నారు. ఎన్నికల వేళ 73వ వార్డు టీడీపీ శ్రేణులు గాజువాక ఇలవేల్పు కుంచమాంబ అమ్మవారికి మొక్కుకున్నారు. వారి మొక్కు ఫలించి వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ 95,235 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందడంతో నాయకులు గొలగాని రమణ, అనంత్, నమ్మి సింహాద్రి తదితరులు కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో 73వ వార్డు తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దారకొండలో సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన ర్యాలీ
## సికిల్ సెల్ ఎనీమియా బాధితులు ప్రత్యేక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి : దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు

గూడెంకొత్తవీధి, జూన్ 19 ప్రభాతవార్త



సికిల్ సెల్ ఎనీమియా బాధితులు ప్రత్యేక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. బుధవారం ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా దినోత్సవాన్ని పురస్కరించు కొని దారకొండ గ్రామపంచాయితీ కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, సికిల్ సెల్ ఎనీమియా కలిగిన రోగుల్లో ఆకస్మికంగా హిమోగ్లోబిన్ శాతం పడిపోతుందన్నారు. సికిల్ సెల్ ఎనీ మియా బాధితుల్లో రక్త కణాలు కొడవలి ఆకారంలో ఉంటుందని, దీంతో రక్త ప్రసరణకు ఇబ్బంది కలుగుతుందన్నారు. బాధితులు తరచూ రక్త పరీక్షలు నిర్వహించుకోవాలని, ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు వాడాలని తెలిపారు. హెచ్‌బి 8 కంటే తక్కువగా ఉంటే రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. బాధితులు పండ్లు చిరు ధాన్యాలు, ఆకుకూరలు అధికంగా తీసుకోవాలన్నారు. ఎంపీహెచ్ఈఓ పోతురాజు, పిహెచ్ఎన్ రాణి, ఎమ్మెల్ హెచ్‌పీలు లోవకుమారి, నాగమణి, ఏఎన్ఎం శోభ, ఈశ్వరి, గ్రామ పెద్ద బుజ్జి పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియాపై ప్రజలకు అవగాహన : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు జూన్ 18, ప్రభాతవార్త



సికిల్ సెల్ ఎనీమియాపై గిరిజనులకు అవగాహన కల్పించాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఆదేశించారు. ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా దినోత్సవం సందర్భం గా స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో బుధవారం నిర్వహించిన సికిల్‌సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనరిక వివాహల నివారణపై ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి వారసత్వంగా సంక్రమిస్తుందన్నారు. ముంచంగిపుట్టు ఆసుపత్రిలో 16 మందికి సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించగా మూడు పోజిటివ్ వచ్చిందన్నారు. అనంతరం వార్డుల్లో పర్యటించి రోగులతో మాట్లాడారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు. 35 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు 20వేల కిట్లు పంపిణీ చేశామన్నారు. గత ఎనిమిది నెలలో 1లక్ష 76 వేల మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామన్నారు. అందరూ సికిల్ సెల్ ఎనీమియా గురించి ప్రతీ చోట చర్చించాలన్నారు. సబ్‌సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మలేరియా ప్రభావిత ప్రాంతాలలో ముందుగా దోమల నివారణ మందులు పిచికారీ చేసామన్నారు. అంతకు ముందు పెదబయలు ఎపి ఆర్ కళాశాలలో నిర్వహించిన సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలను పరిశీలించారు. పెదబయలు ఎపి ఆర్ జెసిలో నిర్వహించిన సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షల్లో 392 మందికి పరీక్షలు నిర్వహించగా 4 పోజటివ్ కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొలుగొండలో భారీ వర్షం--గ్రామాల్లో పొంగిన డ్రైన్లు

గొలుగొండ, జూన్ 19, ప్రభాతవార్త

మండలంలో బుధవారం సాయంత్రం రెండు విడతలుగా భారీ వర్షం కురిసింది. మొదటి విడతగా గొలుగొండ వరకు వర్షం పడగా.. రెండవ దఫాగా కృష్ణాదేవిపేట నుండి ప్రారంభమై మండలం మొత్తం భారీ వర్షం కురిసింది. దీంతో గ్రామాల్లో డ్రైనేజీలు ఉప్పొంగాయి. కొన్ని దిగువ ప్రాంతాలు పూర్తిగా నీటిలో మునిగే పరిస్థితి. ఈ వర్షం మేరక రైతులకు భారీ ఊరట కలిగించిందని రైతులు చెబుతున్నారు. నరక పంటలతో పాటు సరుగుడు తోటలు నాటిన రైతులు ఉపశమనం పొందారు. ఇక వరి నారిమల్లె సిద్ధం చేసుకున్న రైతులు విత్తనాలు చల్లేందుకు సిద్ధమవుతున్నారు. వ్యవసాయ శాఖ విత్తనాల అందించడమే ఇక మిగిలి ఉంది. అయితే గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగుపరిచేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. దోమ కాటు పెరగకముందే గ్రామాలు పరిశుభ్రంగా మారితే వ్యాధులు ప్రజలే అవకాశం తక్కువగా ఉంటుందని ఆరోగ్యశాఖ చెబుతుంది. ప్రజలు కూడా తమ పరిసరాలను పిచ్చి మొక్కలు, నీటి నిల్వలు లేకుండా శుభ్రపరచుకోవాలని చెబుతున్నారు. ప్రజలు గమనించి అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# శరభన్నపాలెంలో సిసి రోడ్డు నిర్మాణంనకు శంకుస్థాపన



కొయ్యూరు, జూన్ 19, ప్రభాతవార్త

మండలంలోని శరభన్నపాలెంలో సిమెంట్ రోడ్డు నిర్మాణంనకు స్థానిక ఎంపీటీసీ లోకుల సోమ గాంధీ, సర్పంచ్ కిమిడీ సత్యనారాయణ, వైసీపీ నాయకులు గొడ్డేటి మహేష్‌లు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ మేరకు శరభన్నపాలెం గ్రామం నుండి స్మశానవాటికకు వెళ్లే రహదారి వరకు, వరకు 122 మీటర్లు రోడ్డు ను రూ.3లక్షల తోను, స్థానిక మెయిన్ రోడ్డు నుండి సీకాయిపాలెం వరకు 281 మీటర్లు సిసి రోడ్డుకు రూ.9 లక్షల టిసిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు సర్పంచ్ తెలిపారు. దీర్ఘకాలికంగా ప్రతిపాదనలో ఉన్న ఈ రోడ్డుకు పక్క సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభిస్తుండటంతో గ్రామస్తులు నాయకులు, అధికార్లుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ త్రిమూర్తి, మాజీ సర్పంచ్ దారకొండ నారాయణమూర్తి, రసీదు, టెక్నీకల్ అసిస్టెంట్ త్రినాథ్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ మూలాలపై ప్రత్యేక దృష్టి..
## గంజాయి నివారణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ -యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు
## -డ్రగ్స్ దుష్ప్రభావాలపై విద్యార్థి దశ నుండి అవగాహన : డీసీపీ మోకా సత్తిబాబు..



మాధవధార, జూన్ 19, ప్రభాతవార్త

డ్రగ్స్ మూలాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు డీసీపీ మోకా సత్తిబాబు అన్నారు. ఈ మేరకు ఆర్ అండ్ బి జంక్షన్ వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు గంజాయి నివారణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను రూపొందించామన్నారు. గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపేందుకు యాక్షన్ టీం పని చేస్తుందన్నారు. ఇప్పటికే గంజాయి వినియోగిస్తున్న కొన్ని ప్రాంతాలను గుర్తించమని ఆయా ప్రాంతాల్లో నిత్యం పోలీసు సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు పలు పాఠశాలలతో పాటుగా కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. అందుకు సంబంధించి స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, ఆయా పాఠశాలల కళాశాలల ఉపాధ్యాయులను సమన్వయపరుస్తూ ముందుకు వెళ్తామన్నారు. అందులో భాగంగా పోలీసులను, ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేస్తూ యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటుచేసి డ్రగ్స్ సరఫరాపై గట్టి నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గంజాయి ప్రధాన సమస్యగా మారిందని వాటి వినియోగం వల్ల సమస్యాత్మకమైన ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని గుర్తు చేశారు. గంజాయి సరఫరాకు అడ్డుకట్ట వేసే విధంగా పెందుర్తి సరిపల్లి వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసి అదనపు సిబ్బందితో నిరంతరం ప్రతి వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేస్తామని స్పష్టం చేశారు. జోన్-2 పరిధిలో ఇప్పటికే 185 ఎన్‌డిపిఎస్ కేసులు నమోదయ్యాయని అలాగే 339 గంజాయి కేసులు ట్రైల్‌లో వున్నాయన్నారు. ఆయా కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు గంజాయి నివారణకు సహకరిస్తూ గంజాయి రవాణాపై సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. అటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచడంతోపాటుగా వారికి రివార్డులు అందజేస్తామని అన్నారు. అంతకుముందు వెస్ట్ సబ్ డివిజన్‌కు సంబంధించి సీఐలతో గంజాయి నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తను వివరిస్తూ సమీక్షించారు. సమావేశంలో వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, హార్బర్ ఏసిపి బి మోసెస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా శిక్షణా తరగతులు ప్రారంభం

నక్కపల్లి, జూన్ 19, ప్రభాతవార్త



మండలంలోని చినదొడ్డిగల్లు జడ్పీ హైస్కూ ల్లో బుధవారం ఉదయం నుంచి యోగా శిక్షణా తరగతులను ప్రారంభించారు. వేం పాడు ఆయుర్వేద ఆస్పత్రి యోగా ట్రైనర్ డీ.రాంబాబు పిల్లలకు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. హైస్కూల్ హెచ్ఎం కవిత, రవీంద్రనాథ్ ఠాగూర్ ఆంగ్ల క్లబ్ వ్యవస్థాపకుడు యేడిద వెంకట రమణ, పీడీ ఆదిలక్ష్మి యోగా శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కవిత మాట్లా డుతూ యోగా సాధన వల్ల పిల్లలకు మంచి ఆరోగ్యం, జ్ఞాపకశక్తి కలుగుతుందని చెప్పారు. ఈ శిక్షణా తరగతులను సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.

# తోటి కూలీకి.. అండగా నిలిచిన సాటి కూలీలు..

నక్కపల్లి, జూన్ 19, ప్రభాతవార్త



తోటికూలీ కష్టాల్లో ఉన్న విషయాన్ని తెలు సుకున్న సాటి కూలీలు ఆర్థికంగా చేయూత నిచ్చి శభాష్ అనిపించుకున్నారు. మండలం లోని రాజయ్యపేట గ్రామపంచాయ తీ పరిధిలో గరికిన సోమేశ్ అనే వ్యక్తికి క్యాన్సర్ రావడంతో ఆర్థికంగా ఇబ్బంది పడు తున్న విషయం తెలుసుకున్న రాజయ్యపేట సచివాలయం ఫీల్డ్ అసిస్టెంట్ మైలపల్లి సత్యనారాయణ ముందుకు వచ్చారు. ఈ విషయాన్ని తనతో పనిచేస్తున్న ఎన్ఆర్ఈజిఎస్ కూలీలకు తెలియజేసే ఒక్కొక్క కూలి 100 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావడంతో మొత్తం ఒక లక్ష ముప్పే వేల రూపాయలు ఆర్థిక సాయం సమకూరింది. సమకూరిన ఈ సొమ్మును సాటి కూలీలు గ్రామ పెద్దలు ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, గోసల స్వామి, నూకరాజు, చోడిపల్లి నాగేష్, జగ్గా, కాశీరావు, సోమేశ్, నాగరాజు, సూరి, సత్తియా, సూరిబాబు, రాంబాబు, గోవిందు, కారే దేవుడు, తదితరులు సమక్షంలో బుధవారం అందజేశారు.

# అనితమ్మను కలసిన పలువురు నాయకులు..



నక్కపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రిగా రాష్ట్ర సచివాలయంలో బుధ వారం పదవి బాధ్యతలు చేపట్టిన వంగలపూడి అనిత మండలానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెని కలసిన వారిలో మాజీ జడ్పిటిసి కురందాసు నూకరాజు, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, జిల్లా పార్టీ నాయకులు వైబోయిన వెంకటరమణ, దార్ల కృష్ణ, కొండ్ర కాసులు, కొరిమి సూర్య గణేష్, నానేపల్లి రాఘవులులతోపాటు పలువురు ఉన్నారు.

# సమన్వయంతో పని చేద్దాం.. ప్రజలకు మౌలిక వసతులు కల్పనకు కృషి చేద్దాం..
## పేట నాయకులతో చర్చ... రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత...

నక్కపల్లి, జూన్ 19, ప్రభాతవార్త



ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అధికారులు నాయకులు కలసి సమన్వ యంతో ముందడుగు వేస్తూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేద్దామని రాష్ట్ర హోంశాఖ మాత్యులు వంగలపూడి అనిత అన్నారు. హోం మంత్రిగా రాష్ట్ర సచివాలయంలో బుధవారం బాధ్యతలు చేపట్టిన ఆమె సాయంత్రం పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. అభివృద్ధి ధ్యేయంగా మనందరం పనిచేద్దామని, అందరినీ సమయపరచుకుందామని, వారం రోజుల్లో ఇరిగేషన్, పంచాయితీరాజ్, ఆరడబ్ల్యూఎస్, అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కార దిశగా పని చేద్దామని అన్నారు. ప్రధానంగా కోటవురట్ల మండలం జల్లూరు వంతెన పూర్తి చేసే దిశగా రెండో ఎస్టిమేషన్ వేసి పని పూర్తి చేద్దామని, అదే కాకుండా పాడైన రహదారులను బాగు చేసే దిశగా పనిచేద్దామని, దీంతోపాటు ప్రధానమైన నక్కపల్లి మండలంలోని ఉద్దండ పురం ప్రాంతంలో ఉన్న పైలెట్ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేయనున్నారని, వేగవంతంగా గ్రామాలకు మంచినీరు అందించేటట్లు కృషి చేద్దామని, ఆమె చెప్పారు. ఇప్పటినుంచే గ్రామాల్లో ప్రజలతో కలిసిమెలిసి ఉండి వారి సమస్యలు తెలుసుకుని వారి మౌలిక వసతుల విషయంలో వారికి సేవకులుగా పని చేద్దామని నాయకులకు సూచించారు. మిగతా శాఖలతో పది రోజుల అనంతరం సమావేశమై అన్ని విషయాలపైన చర్చిద్దామని ఆమె అన్నారు. ఆమెతోపాటు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, అమలకంటి అబద్ధం, జానకి శ్రీను, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, రాజబాబు, రాష్ట్ర పార్టీ నాయకులు వినోద్ రాజు, మాజీ పార్టీ నాయకులు నల్లల వెంకటరాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి కురం దాసు నూకరాజు, మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మహిళ నియోజకవర్గ నాయకురాలు రమాకుమారి, అయినంపూడి అప్పలరాజు, దార్ల కృష్ణ, కొరిమి సూర్య గణేష్, కొండ్రకాసులు తదితరులు ఉన్నారు.

## వాల్తేరు డివిజన్‌లో టెక్నిషియన్స్ కౌన్సిలింగ్




విశాఖపట్నం,జూన్19 ప్రభాతవార్త

రైలులో ప్రయాణించే ప్రయాణికులకు మరెంత సేవలు అందించేందుకు వాల్తేరుడివిజన్‌లో మెకానికల్ డిపార్టుమెంట్ రైలు ఎస్కార్టింగ్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్ల కోసం ప్రత్యేక కౌన్సిలింగ్ సెమినార్‌ను నిర్వహించారు. ఆన్‌బోర్డు సాంకేతిక సమస్యలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ సాంకేతిక నిపుణులను మెరుగైన నైపుణ్యాలు పరిజ్ఞానంతో సన్నద్ధం చేయడంపై ఈ సెమినార్ దృష్టిసారించింది. రైలు ప్రయాణాల సమయంలో థర్మల్ సౌకర్యం,ప్రకాశం,ఎయిర్ కండిషనింగ్ ,లైటింగ్ ,ఇతర ముఖ్యమైన సౌకర్యాలకు సబంధించిన కస్టమర్ సమస్యలను పరిష్కరించడంలో రైలు ఎస్కార్టింగ్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. వారి బాధ్యతలలో విద్యుత్ కోతలు అగ్నిమాపక భద్రతా చర్యలు పాటించడం వంటి సాంకేతిక సవాళ్లను పరిష్కరించడం కూడా ఉన్నాయి. తద్వారా ప్రయాణీకు లకు సురక్షితమైన సైకర్యవంతమైన ప్రయాణాన్ని అందించగలుగుతారు.డివిజనల్ మేనేజర్ సౌరభ్ ప్రసాద్ కస్టమర్-ఓరియంటేషన్ సర్వీస్ ఎక్సలెన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ప్రయాణీకుల సమస్యలను సత్వరమే పరిష్కరించడం వారి అవసరాలను అర్థం చేసుకోవడం వారి ప్రయాణంలో సాను కూల కస్టమర్ అనుభాన్ని నిర్ధారించడం వంటి ప్రాముఖ్యత గురించి సాంకేతిక నిపుణులకు వివరించారు.



## స్పీకర్, రాష్ట్ర అధ్యక్షుడ్ని అభినందించిన

### డా.ఈతలపాక సుజాత

జగదాంబ, జూన్ 19,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రటిడిపి అధ్యక్షులుగా నియమితులైన పల్లాశ్రీనివాసరావును, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శృాసనసభ స్పీకర్‌గా నియమితులైన చింతకాయల అయ్యన్నపాత్రుడుని వారి కార్యాలయాలలో రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత కలిసి శాలువలతో సత్కరించి బొకెలను అందచేసి అభినందనలు తెలిపారు.

## కెజిహెచ్‌లో బిడ్డకోసం తండ్రి పాట్లపై ఏపిఎస్సిపిసిఆర్ సీరియస్



జగదాంబ, జూన్ 19, ప్రభాతవార్త

కెజిహెచ్ ఆసుపత్రిలో పసిబిడ్డకోసం తండ్రి తీవ్ర అవస్థలు పడిన అంశం సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను సీరియస్‌గా తీసుకుని సుమోటోగా స్వీకరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎపిఎస్సీపిసిఆర్) సభ్యుడు గొండుసీతారాం పేర్కొన్నారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ కెజిహెచ్ ఆసుపత్రి గైనిక్ వార్డులో మంగళవారం కాకినాడ జిల్లాకోట నందూరుకు చెందిన అల్లుశిరీష పసికందుకు జన్మనిచ్చింది. ఈ పసికందు అనారోగ్యానికి గురైపిల్లల వార్డులో ఉన్న ఐసియులోని అబ్జర్వేషన్‌లో ఉంచాలని వైద్యులు సూచించడంతో యుద్ధప్రాతిపదికన తరలించి భద్రతతో చికిత్స అందించాల్సి ఉన్నప్పటికి ఇక్కడిసిబ్బంది ముందుకు రాకపోవడంతో పసికందును మహిళా సిబ్బంది చేతుల్లో తీసుకెళుతుండగా ఆమె వెనుక రోదనతో పసికందు తండ్రి విష్ణుమూర్తి ఆక్సిజన్ సిలిండర్ భుజంపై మోసుకెళ్తు వార్డుకి తరలిస్తున్న ఉదంతంపై ఆసుపత్రి ఉన్నతాధికారులు తక్షణ నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఆసుపత్రి వర్గాలు అందించే నివేదిక ఆధారంగా భాధ్యులపై చట్టప్రకారంచర్యలకు తమ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫార్సులు చేయనున్నట్టు సీతారాం తెలిపారు.

## శ్రీ పరశురామ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణ స్థానిక కార్యాలయంలో శ్రీపరశురామ బ్రాహ్మణ సేవా సంఘం అనకాపల్లి మండలం నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షునిగా భోగ లింగేశ్వరస్వామి దేవస్థానం అర్చకులు పేరూరి చిన్ని స్వామి ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా చుండూరి సూర్యనారాయణమూర్తి గౌరవ సలహాదారులు రాంపల్లి అన్నపూర్ణశర్మ,ఉపాధ్యక్షులుగా చావలి వెంకట రమేష్‌బాబు, ప్రధానకార్యదర్శి వాహిణిపతి, సంతోష్‌కుమార్, కోశాధికారి తనికెళ్ల రామక్రిష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచకొండ రవికుమార్, అధజకార ప్రతినిధి గంటి రవికుమార్, కమిటీ సభ్యులుగా కట్టు భైరవకృష్ణమూర్తి, రాళ్లపల్లి శ్రీనువాసరావు, వాహిణిపేతి సందీప్, పేరూరి వేణుగోపాల్‌శర్మ ఉప్పులూరి రఘుశర్మ, ఉప్పల నాగేశ్వరరావు,రేమళ్ల సూర్యనారాయణ రేమళ్ల చైతన్యశర్మ, భాదంపూడి సుబ్రమహ్మణ్యం ఈకార్యక్రమలో జిల్లా కార్యవర్గ సభ్యులు పట్టణ బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజల ఆహ్లాదం కోసమే పార్కుల అభివృద్ధి

7వ పేజీ తరువాయి..

ట్రాక్‌కు అడ్డంగా ఉన్న చెట్లను ఎటువంటి నష్టం వాటిల్లకుండా మరోచోటికి మార్పు చేయాలని పార్కును పూర్తిగా పిల్లల కొరకు నిర్మించడం జరుగుచున్నదని పిల్లల ఉల్లాసానికి ఆనందాలకు అనుగుణంగా ఆహ్లాద కరంగా ఉండేటట్లు పర్యావరణహిత వస్తువులతో పిల్లల ఆటలకు కార్యకలాపాలకు ఆట పరిక రాలను మరగుదొడ్లను ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్ది పార్కును అందుబాటులోనికి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజినీరు శాంసన్ రాజును కమిషనర్ ఆదేశించారు తదుపరి ముడసర్లోవ డంపింగ్ యార్డ్ వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం ఐటీ సెజ్ సమీపంలో తారకరామా నగర్ లేఅవుట్ వద్ద ఐటి పార్కును టెన్నిస్ కోర్టు పార్కులను పరిశీలించి పనులు వేగవంతం చేసి ప్రజలకు పార్కులను అందుబాటులోకి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజు ఆదేశించారు ఈపర్యటనలో జీవీఎంసీ 2వ జోనల్ కమిషనర్ శైలజ వల్లి కార్యనిర్వాహక ఇంజనీరు శాంతిరాజు అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ కిషోర్ ఉపకార్య నిర్వాహక ఇంజనీరు వంశీ సహాయక ఇంజనీరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీసత్యనారాయణ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం వేడుకలు



విశాఖపట్నం,జూన్19 ప్రభాతవార్త

ఇసుకొండ పై వేంచేసి ఉన్న శ్రీరమాసహిత శ్రీసత్యనారాయణ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగముగా బుధవారం దేవస్థానం ప్రధాన అర్చకులు ఫణిహారం నరసింహంమూర్తి ఆధ్వర్యంలో అర్చకస్వాములు జరిపిన మంత్రవిధులతో చేసిన కళ్యాణవేడుక అనంతరం రధయాత్ర ఘనంగా నిర్వహించారు. దేవస్థానం సన్నాయి విద్వాంసులు కుర్మాపు గోవింద్ ఆధ్వర్యంలో పలువురు సన్నాయి కళాకారులు సహకారంతో మేళతాళాలతో, తగరపువలసకు చెందిన హారీలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా భక్తులు వైష్ణవ కళ్యాణ కీర్తనలుతో కోలాటాలతో ఆబాల గోపాలం ఉత్సాహంగా పాల్గొన్నారు. విపత్తులు కారణంగా కొన్ని సంవత్సరాలనుండి ఆగిపోయిన రథయాత్ర బుధవారం సాయంత్రం దక్షిణ నియోజవర్గ ఎమ్మెల్యే చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రోత్సాహంతో తిరిగి పున: ప్రారంభించామని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి బుద్ధ మహాలక్ష్మినగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీస్వామివారి భక్తురాలు సమర్పించిన పసుపు పాదాలు విశేషంగా పలువురిని ఆకట్టుకొన్నాయి. 20వ తేదీగురువారం ఉదయం సుదర్శన హోమం, అదేరోజురాత్రి 7లకి పండిత సదస్యం, 21 వ తేదీ శుక్రవాం దీపోత్సవం, 22వ తేదీ శనివారం జ్యేష్ఠ పౌర్ణమి, సామూహిక వ్రతములు అదేరోజు మధ్యాహ్నం అన్న సంతర్పణ, 23వ తేదీ ఆదివారం శ్రీ పుష్పయగం అనంతరం పవలింపు సేవతో కళ్యాణ వేడుకలు ముగుస్తాయి అని తెలుపుతూ ఈ సందర్భంగా భక్తులు తరలివచ్చి ఈ వేడుకలలో పాల్గోని తరించాలని ఈవో మహాలక్ష్మి నగేష్ తెలిపారు. ఈ రాధయాత్రకు పోలీస్ డిపార్టుమెంట్‌వారు దేవాదాయశాఖ ఉన్నతాధికారులు తోపాటు పూర్ణమార్కెట్ వద్ద శ్రీదుర్గాలమ్మ దేవస్థానం, పెద్దవాల్తేరు శ్రీపోలమాంబ అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి పైలా పైలా శేకరబాబు, గాయత్రి సహకారం అందించారని వారికి ధన్యవాదములు తెలియజేశారు.

ప్రభాత వార్త

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ల లోపు వయస్సు
– ఇంటర్ లేదా డిగ్రీ
– స్థానికంగా నివాసం
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

మాడుగుల, చోడవరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 24-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016, ఫోన్ నెంబర్ 9848306312

## ఉపాధిహామీలో ఉద్యానవనసాగు లక్ష్యం పూర్తి చేయాలి : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, జూన్ 19, ప్రభాతవార్త

ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టే ఉద్యాన వన సాగు లక్ష్యాన్ని పూర్తి చేయాలని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. బుధవారం ఏపిఓ సురేష్‌కుమార్ అద్యక్షతన ఉపాధిహామీ వారాంతపు ప్రగతిపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ ఉపాధిహామీ పనులకు వచ్చే వేతనదారుల సంఖ్య తగ్గకుండా చూడాలన్నారు. రాబోయే వర్షాకాలంలో పనులకు వచ్చేవారుతగ్గే అవకాశం ఉందన్నారు. ఏపిఓ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యానసాగులో భాగంగా ఈనెల 25 తేదీ నాటికి జీడిమామిడి, కొబ్బరి, పామాయిల్ నాటడానికి అవసరమైన గోతులను తీసి సిద్ధం చేయాలన్నారు. వచ్చే నెల మొదటివారంలో ప్లాంటేషన్ పూర్తి అవ్వాలన్నారు. ఏపిడి బాగ్యారావు మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు చేసే ప్రతీ అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులకు తెలుపాలన్నారు. పనులను ఆమోదించే ప్రజాప్రతినిధులు తెలియజేయాల్సిన బాద్యత కూడా అంతే ఉందన్నారు. 21 తేదీ యోగాడేని నిర్వహించాలన్నారు. కాకినాడ జిల్లాకు బదిలీపై వెళ్తున్న జెఇ ఎన్,వి.వి.యస్.శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఏపిడి బాగ్యారావు, ఏపిఓ వి.సురేష్‌కుమార్, టిఏలు శ్రీనివాస్‌రెడ్డి, పెంటన్నదొర, సుబ్బారెడ్డి, లక్ష్మమ్మ, బిఎప్‌టిలు ఎస్.తులసితేజస్విని, యల్.లోవకుమారి, యు.దుర్గాశ్రీను, జి.రాజబాబు, పీల్డ్అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపురేటర్లు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధిహామీ జెఇకి ఘనసన్మానం



రాజవొమ్మంగి, జూన్ 19, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల ఉపాధిహామీ జెఇగా విధులను నిర్వహించి కాకినాడ జిల్లా బదిలీపై వెళ్తున్న జెఇ ఎన్.వి.వి.యస్ శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఉపాధిహామీ కార్యాలయంలో ఏపిఓ సురేష్‌కుమార్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపిడి బాగ్యారావు, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, పీల్డ్అసిస్టెంట్లు, టిఏలు, కార్యాలయ ఉద్యోగులు ఐక్యంగా శ్రీనివాస్‌ను శాలువాలు కప్పి పూలమాలలు వేసి జ్ఞాపికలను అందించి సత్కరించారు. విధులు పట్ల అంకితభావంతో శ్రీనివాస్ పనిచేసారని ఏపిఓ సురేష్‌కుమార్ అన్నారు. తన విధులకు టిఏలు, బిఎప్‌టిలు, పీల్డ్అసిస్టెంట్లు సహకరించారని సన్మానగ్రహీత శ్రీనివాస్ వెల్లడించారు. కార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఏపిడి బాగ్యారావు, ఏపిఓ వి.సురేష్‌కుమార్, టిఏలు పెంటన్నదొర, శ్రీనివాస్‌రెడ్డి, సుబ్బారెడ్డి, పి.లక్ష్మమ్మ, బిఎప్‌టిలు యస్.తులసితేజస్విని, కె.లోవకుమారి, యు.దుర్గాశ్రీను, జి.రాజబాబు, పీల్డ్అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో మలేరియా పాజిటివ్ కేసు నమోదు



రాజవొమ్మంగి, జూన్ 19, ప్రభాతవార్త

రాజవొమ్మంగి గ్రామ కొంగరవీధిలో మంగళవారం మలేరియా పాజిటివ్ కేసు నమోదు అయ్యిందని మలేరియా సబ్ యూనిట్ ఆపీసరు చీడిపల్లి ప్రసాద్ తెలిపారు. మలేరియా సోకిన ఇంటిలో గల వారితో బాటు చుట్టుపక్కలవారి నుండి రక్తపూత సేకరణ జరిపామని ప్రసాద్ అన్నారు. దోమలమందు పిచికారీ చేసారు. ఈకార్యక్రమంలో డా.సుష్మ, చీడిపల్లి ప్రసాద్, యం.టి.యస్.పల్లాల సోమరాజురెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్, హెచ్.వి.లక్ష్మమ్మ, ఎఎన్ఎమ్ సత్యవతి, హెల్త్అసిస్టెంట్లు నానిబాబు, లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి ఆకుల మల్లేశ్వరరావు, లోవప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలు



చింతూరు జూన్ 19 ప్రభాతవార్త

రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలను చింతూరు కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు,పిసిసి డెలిగేట్ యం.డి.హబీబ్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భావి భారత ప్రధాన్ని రాహుల్ గాంధి అని,పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి రాహుల్‌గాంధి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమములో రవి శంకర్,నరేష్,సిమ్రాన్,సల్మాన్ తదితరులు పాల్గోన్నారు.

## స్కిల్ కోఆర్డినేటర్‌ను సన్మానించిన పివో

చింతూరు జూన్ 19 ప్రభాతవార్త

ఎటపాక వైటిడిసిలో స్కిల్ కో ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న యస్.దుర్గాప్రసాద్ ఎపి పిజి ఇసెట్‌లో 20వ ర్యాంకు సాధించాడు.దాంతో బుధవారం చింతూరు ఐటిడిఎలోని ప్రాజెక్టు అధికారి చాంబర్‌లో ఐటిడిఎ పివో కావూరి చైతన్య చేతుల మీదుగా శాలువ కప్పి సన్మానించారు.దుర్గారావును విద్యార్ధులు ఆదర్శంగా తీసుకోవాలని ఐటిడిఎ పివో విద్యార్ధులకు పిలుపునిచ్చారు.

## రైతులకు విత్తనాలు పంపిణి

చింతూరు జూన్ 19 ప్రభాతవార్త

చింతూరులోని రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు విత్తల పంపిణి కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు బుధవారం ప్రారంభించారు.రైతులకు అవసరమైన వరి,రోట్ట విత్తనాలు 90శాతం సబ్‌సిడిపై సిద్దంగా ఉన్నాయని,కావలసిన వాళ్ళు పట్టారు పాసు పుస్తకాలతో కార్యాలయానికి వచ్చి పేర్లు నమోదు చేసుకొని విత్తనాలు పొందాలని ఎవో కోరారు.ఈ కార్యక్రమములో యంపిపి అమల,వైస్ యంపిపి చిన్న,మండల టిడిపి అధ్యక్షులు చిన్నారెడ్డిడ,బిజేపి నాయకులు రమణరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## రాయితీపై విత్తనాల పంపిణీ

కశింకోట,జూన్ 19 ,ప్రభాతవార్త



కశింకోట ప్రాదజమిక వ్యవసాయ కేంద్రం వద్ద బుధవారం వ్యవసాయ అధికారి ఎం స్వప్న ఆధ్వర్యంలో రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమం బుధవారం చేపట్టారు.ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచారకులు ఎం.రాము మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్ సీజన్ కు విత్తనాలు అందుబాటులో ఉంటాయని మీ మండలాల్లో రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రత్యేక విత్తనాలకు మీ పేర్లు నమోదు చేసుకోవలని అన్నారు. అదేవిధంగా వ్యవసాయ పరికరాలకు కూడా నమోదు చేసుకోవలన్నారు.సాంబ మసూరు,బీపీటీలు,సోనా మసూరు,శ్రీకాకుళం సన్నాలు వంటి వాటి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికారి ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు విత్తనాల కొరత లేకుండా చూడాలని పార్టీలకు అతీతంగా అందరి రైతులకు కావలసిన విత్తనాలు అందించాలన్నారు.ఉపద హామి పదజకం కూలీలను వ్యవసాయానికి అనుసంధానం చేయలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు,వైస్ ఎంపీపీలు నమ్మి మీనా,పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాయల మురళి,ఉగ్గిన రమణమూర్తి,బిజేపి నాయకులు పోన్నగంటి అప్పారావు.సిద్ధి రెడ్డి శ్రీనివాసరావు,పెంటకోట రాము,నిమ్మదల సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టినందుకు బుధవారం కశింకోటలో సంబరాలు



కశింకోట,జూన్ 19 ,ప్రభాతవార్త

గ్రామ పంచాయతి కార్యలయంలో కశింకోట మండల జనసేన పార్టీ అధ్యక్షులు బుదిరెడ్డి చిన్నా గారి ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ డిప్యూటి సీఎంగా బాధ్యతలు స్వీకరించినందుకు కశింకోట గ్రామ ఉమ్మడి పార్టీ శ్రేణులు,నాయకులు, అభిమానులు, జనసైనికులు కేక్ కటింగ్ చేసి సంబారాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బుదిరెడ్డి మోహన్, వేగి కోటి,దాడి నాగరాజు, చిన్ని జనార్ధన్, సిదిరెడ్డి శ్రీను, తకాశి కృష్ణ, పెంటకోట రాము, పి.సంతోష్, ఎం మోహన్, రాజరావు, రమణ, ఉమ్మడి పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూన్ 22నుంచి 25వరకు కేరళ ఆయుర్వేద శిబిరం



విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా దీర్ఘకాల రోగాలకు చికిత్స అందించేందుకు జూన్ 22నుంచి 25వరకు కేరళ ఆయుర్వేద శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినూప్ తెలిపారు. ప్రముఖ కేరళ వైద్యులు డాక్టర్ కే యం ఉన్నికృష్ణన్ నాయర్ 4రోజుల పాటు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు.డాక్టర్‌ను సం ప్రదించాలనుకే వారు అపాయింట్మెంట్ కొరకు 08912568264, 9133106060 నెంబర్‌లో సంప్రదించవచ్చున్నారు. చర్మవాధ్యులు ఆర్థరైటిస్ సైనసైటిస్ పొరియాసిస్ వత్తిడి ఈఎన్‌సైటిస్ సమస్యలు హైపర్ టెన్షన్ ఆర్థరైటీస్ (కీళ్లవ్యాధులు) నడం నొప్పి స్పాండిలైటిస్ మానసిక వత్తిడి నిద్రలేమి రుమాటిజం వంటి సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరాంలో డాక్టర్ నాయర్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మురళినగర్ శ్రీదేవి పార్క్ సమీపంలో గల తమ కేంద్రంలో నేరుగా వచ్చి కూడా రిజిస్ట్రేసన్ చేసుకోవచ్చని తెలిపారు.

## 130కి పైగా ప్రాంతాల్లో అమేజాన్ ఫ్రెష్ కార్యకలాపాలు

ఆరిలోవ, జూన్ 19, ప్రభాతవార్త

పండ్లు, కూరగాయల, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి, పొడి కిరాణా సరుకుల ఫుల్- బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమేజాన్ ఇండియా ప్రకటించింది. అమేజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరామ్ మాట్లాడుతూ అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు, కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియర్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పున: రూపుదిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాల తెస్తామన్నారు. కస్టమర్స్‌కు సేవలు అందించడానికి విస్తరణ దృష్టి కేంద్రీకరణలు తమ నిబద్ధతను ప్రదర్శిస్తామనీ, తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై, నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్‌లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తామన్నారు. ఇంకా కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చునని చెప్పారు.

## క్రిస్పీ డేస్ పరిమితి కాలాఫర్-కేవలం 299/-తో ప్రారంభమం

### హాట్, క్రిస్పీ లెగ్ పీస్‌లు హాట్ వింగ్స్

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

కేఎఫ్‌సీ పరిమితి వ్యవధి క్రిస్పీ డేస్ ఆఫర్‌తో సంవత్సరంలో అత్యంత మంచి సమయం మళ్లీ వచ్చింది. జూన్ 30వరకు మాత్రమే 40శాతం ఆదాచేసుకోండి, ఐకానిక్ హాట్ క్రిస్పీ లెగ్ పీస్‌లు, హాట్ వింగ్స్ వంటి మంచి కెఎఫ్‌సి ఫేవరేట్‌లను మీ వేలితో 8ముక్కలను ఆస్వాదించండి. 299/-మాత్రమేడైన్ ఇన్ లేదా కెఎఫ్‌సి యాప్ ద్వారా ఆర్డర్ చేసి ఉచిత డెలివరీని ఆస్వాదించడానికి డ్రూల్ వర్తి క్రిస్పీ డేస్ ఆఫర్ పొందడానికి మీ సమీపంలోని రెస్టారెంట్‌లోకి వెళ్లండి కాబట్టి చికిన్ ప్రియులారా మీరు దేనికోసం ఎదురు చూస్తున్నారు? జూన్30లోపు అత్యంత అద్భుతమైన ఆఫర్‌ను పొందాలని నిర్ధారించుకోండి.

## ఏపీఈపీడీసీఎల్‌తో ఈఈఎస్ఎల్ ఒప్పందం

విశాఖపట్నం,జూన్19 ప్రభాతవార్త

విద్యుత్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ రంగ సంస్థల జాయింట్‌వెంచర్ అయిన ఎనర్జీ ఎఫిషియోన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఈపీడీసీఎల్)తో ఒప్పందం కుదుర్చుకుంది. శక్తి సామర్థ్యాన్ని స్వీకరించడం తోపాటు విద్యుత్ పంపిణీ రంగంలో శక్తి పొదుపును ప్రారంభించండి. ఈ ఒప్పందం వినియోగదారులకు తగ్గిన శక్తిబిల్లులు, అత్యాధునిక సాంకేతికతలకు ప్రాప్యత, మెరుగైన వినియోగదారుల సేవతో సహా గొప్ప ప్రయోజనాలను అందిస్తుంది. ఎనర్జీ ఎఫిషియోంట్ అప్లయన్ ప్రోగ్రామ్ కింద భాగస్వామ్యం ఏపీఈపీడీసీఎల్ యొక్క నివాస సంస్థాగత వినియోగదారులకు సమగ్ర ఇంధన సామర్థ్య పరిష్కారాన్ని అందిస్తుంది. డిస్కామ్ పోర్టల్ వెబ్‌పోర్టల్, టెక్స్టమెసేజ్‌లు, వాట్సాప్‌ద్వారా ఎనర్జీ ఎఫిషియోన్సీ సొల్యూషన్స్ ప్రోగ్రామ్ గురించి వినియోగదారుల అవగాహనను పెంచుతుంది. వినియోగదారులు ఎస్ఎంఎస్, వాట్సాప్ నెలవారీ బిల్లులు ద్వారా వారికి పంపిన అనుబంధ లింక్‌ను ఉపయోగించి ఈఈఎస్ఎల్ మార్ట్ పోర్టల్ ను సందర్శించవచ్చు ఈఈఎస్ఎల్ మార్ట్‌లో శక్తి సామర్థ్య ఉపకరణాలను అన్వేషించడానికి వారు డిస్కామ్ పోర్టల్‌ను కూడా సందర్శించవచ్చు, ఏపీఈపీడీసీఎల్ పోర్టల్‌లో వినియోగదారులు అనుబంధ లింక్‌లు క్యూ ఆర్‌కోడ్‌లతో అనుబంధించబడిన ఉపకరణాల నిర్దిష్ట బ్యానర్‌లను కనుగొంటారు.

## కళాకారులకు ఈ-శ్రమ్ కార్డు నమోదు




జగదాంబ, జూన్ 19, ప్రభాతవార్త

విశాఖ గాయనీ గాయకుల సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు భయ్యాశ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఈ-శ్రమ్ కార్డు నమోదు కార్యక్రమంను ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (ఎపిఎంఎఎ) విశాఖ గాయనీగాయకుల సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు భయ్యాశ్రీనివాస్ మాట్లాడుతూ చలనచిత్ర పరిశ్రమ కార్మికులు అందరికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందుకోవడానికి ఏర్పాలు చేసిన విధానం ఈ- శ్రమ్ కార్డు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు తోరం రాజా మాట్లాడుతూ ఈశ్రమ్ కార్డు ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే సహాయం నేరుగా పొందుకునేందుకు అవకాశం ఉందని, ఈ శ్రమ్‌కార్డు ఉంటేనే హెల్త్‌కార్డులు పొందుకునే అవకాశం ఉందని చలనచిత్రపరిశ్రమ కార్మికులంతా ఈ-శ్రమ్ కార్డు నమోదు చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఎపిమా విశాఖజిల్లా అధ్యక్షుడు భయ్యాశ్రీనివాస్, ఎపిమా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ముత్తుకూరు నరసింహులు,కోశాధికారి పూలశ్రీను, కార్యదర్శి జి.విజయరమణి, కమిటి సభ్యులు యర్రంశెట్టి దుర్గాభవాని, షేక్‌చాన్‌భాషా, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## 'బ్యాక్ టు క్యాంపస్' ప్రకటించిన ఫ్లిప్‌కార్ట్

జగదాంబ, జూన్ 19, ప్రభాతవార్త


కొత్త విద్యాసంవత్సరానికి విద్యార్థులు సన్నద్ధమవుతున్న తరుణంలో, భారదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, మే 2024 ఎడిషన్‌ను విజయవంతంగా ముగించిన తర్వాత తన వార్షిక 'బ్యాక్ టు క్యాంపస్' ప్రోగ్రామ్ జూన్ 2024 ఎడిషన్‌ను ప్రకటించింది. ఈనెల 21 నుంచి 27వ తేదీ మధ్య నిర్వహించనున్న కార్యక్రమంలో భాగంగావిద్యార్థి అవసరాలను తీర్చటానికి ల్యాప్‌టాప్‌లు,టాబెట్లు, గేమింగ్ కన్సోల్‌లు, మానటర్లు, స్మార్ట్‌వాచ్‌లు, నిజమైన వైర్‌లెస్ ఇయర్‌ఫోన్‌లు, ప్రింటర్లు, ల్యాప్‌టాప్ ఉపకరణాలు, మరిన్నింటితో సహాపలు బ్రాండ్‌లలో విస్తృతమైన ఉత్పత్తులను అందిసుంది.

## 22 నుంచి భజగోవిందంపై నాలుగురోజుల ఉపన్యాసాలు




జగదాంబ, జూన్ 19, ప్రభాతవార్త

నిష్కామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు ఆంధ్రాయూ నివర్శిటీ నార్త్‌కాంపస్‌లో గల డా.వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో శ్రీశంకరాచార్యులవారు రచించిన భజగోవిందంపై నాలుగురోజులపాటు ఉపన్యాసాలు నిర్వహించనున్నట్లు సంస్థ కోశాధికారి కె.భారతి తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం 5.30 గంటల నుంచి 6 గంటలవరకు భజనలు, 6 నుంచి 7.15వరకు ప్రవచనాలు జరుగుతాయని పేర్కొన్నారు. నిష్కామ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అరుణజీ భగోవిందం 31 శ్లోకాల్లోని 31 సూక్తులు,జీవన విధానాలను ఆమె ప్రవచనాల్లో తెల్పుతారన్నారు. శంకరాచార్యులవారు తమ ప్రభోధల ద్వారానిత్య జీవితంలో ఏర్పరచుకున్న మోహాల నుండి విముక్తి చెందేమార్గాలను చూపారన్నారు.అరుణజీ ప్రతి శ్లోకాన్ని చాలా స్పష్టంగా,సునిశితంగా ఉదాహరణలతో వివరించడం ద్వారా ప్రేక్షకులకు ఉపయోగక రంగా ఉంటుందన్నారు.తమ సంస్థ ద్వారా మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, సహాయం కోసం కోరిన వారికి చేయూత,అన్నవితరణవంటి సామాజిక, అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్టు భారతి తెలిపారు.సంస్థప్రతినిధి ఎం.అనూరాధ మాట్లాడుతూ విశాఖ నగర ప్రజలు ఈకార్యక్రమానికి పెద్దసంఖ్యలో విచ్చేసి ప్రవచనాల ప్రాశస్త్యాన్ని తెల్సుకోవాలన్నారు.మంచి సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.





## శ్రీ పరశురామ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



6లో

## కుంచుమాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ గాజువాక ఏరియాలో ఉన్న కుంచు మాంబ అమ్మవారి కోవెలలో అమ్మ వారిని దర్శించుకుని పూజలు చేసిన తర్వాత అక్కడికి వచ్చిన కార్యకర్తలు అభిమానులు ప్రజలుతో మాట్లాడటం జరిగింది. విశాఖపట్నం, తెలుగుదేశం పార్టీ పార్ల మెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు బైరెడ్డి పోతన్నరెడ్డి, తెలుగుదేశం పార్టీ పార్ల మెంటరీ పార్టీ లీగల్ సెల్ అధికార ప్రతినిధి డివిఎస్ కేవరప్రసాద్ పార్లమెంట్ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు నింగిబోతు శ్రీను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అమ్మవారి ఫోటో ఫ్రేమ్‌ని బహుకరించడం జరిగింది.



## ప్రజల ఆహ్లాదం కోసమే

# పార్కుల అభివృద్ధి





- జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

నగర ప్రజల ఆహ్లాదం కొరకు ప లు పార్కులను జివిఎంసీ అభి వృద్ధి పరిచి ప్రజలకు అందుబాటులోనికి తీసుకు రావడం జరుగుచున్నదని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ 2వ జోన్ పరిధిలోని ముడ సర్లోవ వద్ద చిల్డ్రన్ పార్క్, ఐటీ సెజ్ సమీపంలో తారక రామా నగర్ లేఅవుట్ వద్ద ఐటి పార్కు టెన్నిస్ కోర్టు పార్కుల పను లను జివిఎంసీ ఇంజనీరింగ్ అధికారు లతో కలిసి పరిశీలించిరు. ఈసందర్భంగా కమిషనర్ ముడసరోల్వ పాత నర్సరీ ప్రదేశంలో నిర్మిస్తున్న చిల్డ్రన్ పార్క్ పనులను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ముడసర్లోవ చిల్డ్రన్ పార్కులో వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించి వాకింగ్ మిగతా 6లో

## ఎమ్మెల్యే అయ్యన్నతో దాడి భేటీ

- పలు అంశాలపై చర్చించుకున్న సమకాలీకులు



నర్సీపట్నం, ప్రభాతవార్త:

నర్సీపట్నం ఎమ్మెల్యే , మాజీమంత్రి అయ్యన్న పాత్రుడిని మాజీమంత్రి దాడి వీరభద్రరావు బుధవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

## డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

జనసేన అధినేత, డిప్యూటీ సీఎం cనియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ కలిసారు. ఈనేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా జనసేన విశాఖ నగర అధ్యక్షులు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అధినేతను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసంద ర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడు తూ ఇలాంటి ముధురమైన క్షణాలు మరిచిపో లేనివి అని, తమ నేతను డిప్యూటీ సీఎంగా చూడటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం



- రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత
- అమరావతిలో బాధ్యతల స్వీకరణ
- పుష్పగుచ్ఛాన్ని అందజేసిన డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, ఇతర అధికారులు
- హాజరైన అభిమానులు

8లో



భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును బుధవారం భీమిలి ఎంపిడివో డాక్టర్ జానకి, విస్తరణ అధికారి జి. అప్పలరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలను అందజేశారు. అనంతరం వారు మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానం పలికారు.

- భీమిలి, ప్రభాతవార్త

## సికెల్ సెల్ ఎనీమియా రహిత సమాజమే లక్ష్యం

- అల్లూరి జిల్లా కలెక్టర్ విజయసునీత



5లో

## పల్లాకు బీజేపీ శ్రేణుల శుభాకాంక్షలు



5లో

## గొలుగొండలో భారీ వర్షం

- పలు గ్రామాల్లో ఏరులై పారిన వరద - హర్షం వ్యక్తం చేసిన ప్రజలు



5లో

## పాడేరు జిల్లా ఆసుపత్రి వైద్య సిబ్బందికి .. తక్షణమే బకాయి జీతాలు చెల్లించాలి

- ఏఐటియూసి డిమాండ్ - ఆసుపత్రిలో సమావేశం



5లో

## ముంచంగిపుట్టులో .. పలు హోటళ్లపై తనిఖీలు

- కచ్చితంగా పరిశుభ్రత పాటించాలి : ఫుడ్ సేఫ్టీ అధికారి వేణుగోపాల్



8లో

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



5లో

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- గాజువాకలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

## మాదకద్రవ్యాల నివారణకు... 100 రోజుల యాక్షన్ ప్లాన్




8లో

- అత్యాధునికి సాంకేతికతతో గంజాయి సాగు నిర్మూన చర్యలు
- రవాణా మార్గాల ద్వారా గంజాయి రవాణా పూర్తిగా నిర్వీర్యంపై ప్రత్యేక నిఘా
- ఎన్డీపీఎస్ కేసుల్లో అరెస్టు అయిన నిందితుల కదలికలపై దృష్టి
- సిపి రవిశంకర్ ఆధ్వర్యంలో ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కో ఆర్డినేషన్ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..




ఎటపాక, జూన్ 19, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎటపాక గ్రామంలో మండల అధ్యక్షుడు నక్క వెంకన్న ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్ర నేత జన నాయకుడు ఎంపి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పడం కోసం పేద ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవడం కోసం భారత్ జోడో యాత్ర ప్రారంభించి 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశ ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపించిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ దేశ ప్రజలు కోసం దేశ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి ఆయన అని అన్నారు.భవిష్యత్ లో దేశానికి కాబోయే ప్రధాని అని అన్నారు. దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎప్పుడూ కాంగ్రెస్ కోరుకుంటుందని అన్నారు. ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొంది బాలయ్య, సీనియర్ నాయకులు గంగుల నరసింహారావు, నక్క నరసింహారావు, చంద్ర శ్రీను, న్యాయవాది తిరువీధుల మల్లికార్జున రావు,గుర్రం బుజ్జి, బర్ల కృష్ణ, వీర రాజు, పాశం చెంచయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ అవగాహనా ర్యాలీ

ఎటపాక, జూన్ 19, ప్రభాతవార్త



నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డా. ప్రత్యూష్, డా.విష్ణుప్రియ ఆధ్వర్యంలో నెల్లి పాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సెంటర్ వరకు జాతీయ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలాన మిషన్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు గ్రామస్తులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఈ వ్యాధి ప్రధానగా గిరిజన ప్రాంతంలో, గిరిజన ప్రజల్లో తీవ్రంగా ప్రభావం చూపిస్తుంది అని అన్నారు. ఇది అంటు వ్యాధి కాదు, వంశ పారంపర్యంగా అణువంశిక లోపలవల్ల సంక్రమిస్తుందని అన్నారు. ఈ వ్యాధి గ్రస్తుల్లో తీవ్రమైన రక్తహీనత, అవయవాల్లో వాపులు ఆయాసం, నీరసం గుండె దడ వంటి సాధారణ లక్షణాలు, అలానే తేలికగా అంటు వ్యాధులు సోకడం, రక్త ప్రవాహ అంతరాయం వల్ల ప్లీహం వాపు, కామెర్లు, పక్షవాతం, గుండెజబ్బులు వంటి దీర్ఘకాలిక, తీవ్రమైన వ్యాధులకు గురికావడం జరుగుతుందని అన్నారు. ముందుగా అందరూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్త వహించాలని అన్నారు. అలానే వ్యాధిగ్రస్తులు తగిన వైద్యం తీసుకోవడం వల్ల మన ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన సాధ్యం ఔతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి. సర్పంచ్ కొర్స భద్రమ, వెలుగు సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది అలాగే వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ త్వరలో నిర్వహిస్తాం

### గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ



పాడేరు, జూన్ 19, ప్రభాతవార్త

ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో నిరుద్యోగులకు టీచర్స్ పోస్టులు భర్తీ చేయడానికి తక్షణమే ఆర్డినెన్సు తీసుకురావాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రతినిధి బృందం రాష్ట్ర గిరిజన మంత్రి గుమ్మడి సంధ్య రాణినీ సాలూరులో కలిసి వినతి పత్రాన్ని సమర్పించామని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పీ.అప్పాలనర్స తెలిపారు. ఈ ప్రతినిధి బృందం ప్రతిపాదనపై మంత్రి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులభర్తీకి మొట్టమొదటి సంతకం చేయడాన్ని హర్షిస్తున్నామన్నారు. 2024 డిశంబర్ 31 నాటికి నియాకపు ప్రక్రియ పూర్తిచేయాలని విద్యాశాఖకు ఆదేశించారనీ కాని 5వ షెడ్యూల్డ్ ఏరియాలో 100 శాతం రిజర్వేషన్ అమలుపై స్పష్టత ఇవ్వలేదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుచేయడం వల్ల ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందనీ టీడీపీ ప్రభుత్వం పునర్ పరిశీలన చేయాలని ఆదివాసీ గిరిజనసంఘం విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తున్న జీఓ నెం.3ను సుప్రీం కోర్టు రద్దు చేయడంపై 2020లో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి మొత్తం 17 రివ్యూ పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలై ఉన్నదనీ మరోపక్కఏజెన్సీ ప్రాంత ఆదివాసీలకు ఉద్యోగ రిజర్వేషన్‌కు గత రాష్ట్ర ప్రభుత్వం 5వ షెడ్యూల్డ్ క్లాజ్ (2) ప్రకారం చట్టబద్ధత కల్పిస్తామని ట్రైబల్అడ్వైజర్ కౌన్సిల్ (టిఏసి)లో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజన సంక్షేమశాఖ సిఫార్సు చేసింది. టి.ఏ.సి తీర్మానాన్ని కూడా గతరాష్ట్ర ప్రభుత్వం కనీసం గౌరవించలేదన్నారు. మరోపక్క జనరల్ డీఎస్సీ నోటిఫికేషన్‌తో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్రమైన అభద్రత భావం, ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే జనరల్ డీఎస్సీ నోటిఫికేషనన్ను పున:పరిశీలించి ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నిరుద్యో గులకు భద్రతా, భరోసా కల్పించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి తగిన చర్యలు తీసుకొవాలని ఆదివాసీ గిరిజన సంఘం కోరుతుంది. ఎన్నికల ప్రచారంలో జీఓ నెం.3 రిజర్వేషన్ పునరుద్ధరణ చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరకులో హామీ ఇచ్చారని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రతినిధి బృందం గిరిజన సంక్షేమ మంత్రికి గుర్తు చేశారు. మంత్రిని కలిసిన వారిలో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనరస, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొద్దు బాల్‌దేవ్, జిల్లా గౌరవ అధ్యక్షులు సిదరపు అప్పారావు, ఆదివాసీ మాతృ భాష విద్య వాలంటరీ సంఘం రాష్ట్ర నాయకులు మర్రి చిట్టి బాబు, వెంకటేష్, ఆనంద్, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణంలో కాఫీ తోటలు కోల్పోతున్న రైతులను నష్టపరిహారం అందించండి

### పాడేరు వైకాపా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు వినతి పత్రం అందించిన పెదవలస పరిధి గ్రామస్తులు -సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామన్న ఎమ్మెల్యే



గూడెంకొత్తవీధి,జూన్ 19, ప్రభాతవార్త

జాతీయ రహదారి నిర్మాణంలో కాఫీ తోటలు కోల్పోతున్న రైతులను జాతీయ రహదారి యాజమాన్యం ఆదుకోవాలని పెదవలస పంచాయితీ పరిధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం వైకాపా ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి సంబంధిత యాజమాన్యంతో చర్చలు జరిపి పరిష్కరిస్తామని ఎవరు అధైర్య పడొద్దని భరోసానందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కాపాడుకుంటూ వచ్చిన కాఫీ పంట కళ్ళముందే కనుమరుగైపోతుంటే ఆవేదనగా ఉందని కనీస నష్టపరిహారం చెల్లించకుండా పంటలను ధ్వంసం చేయడం సరికాదని తమ ఆవేదనను తెలిపారు.

## ంజాయి రవాణా వినియోగంపై స్పెషల్ డ్రైవ్ : కంచరపాలెం ఎస్సై దివ్యభారతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

క్రమంగా గంజాయి రవాణా, వినియోగంపై స్పెషల్ డ్రైవ్ చేస్తున్నట్టు కంచరపాలెం ఎస్సై దివ్యభారతి లిపారు. ఈ మేరకు స్టేషన్ పరిధిలోని తాటి చెట్ల పాలెం, రైల్వే క్వాటర్స్, తదితర నిర్మానుష్య ాంతాల్లో అర్ధరాత్రి నుండి బుధవారం తెల్లవారుజాము వరక ఆమె సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ చేశారు. ఈ మేరకు ఎస్ఐ దివ్యభారతి మీడియాతో మాట్లాడుతూ హోంమంత్రి వంగలపూడి అనిత, సీపీ విశంకర్, డిసిపి సత్తిబాబు, ఏసిపి అన్నెపు నరసింహమూర్తి ఆదేశాల మేరకు గంజాయి నివారణకు ర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే ఆరుబయట మద్యం సేవించడం, గంజాయి రవాణాపై ాడులు చేస్తున్నామన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ బారిన పడకుండా యువత జాగ్రత్త పడాలని, లేని క్షంలో భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారవుతుందని హెచ్చరించారు. పాఠశాలలతో పాటుగా ళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. గంజాయి వినియోగం వల్ల సమస్యాత్మక ఆరోగ్య మస్యలు ఎదురవుతాయని గుర్తు చేశారు.

## ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌ను సత్కరిస్తున్న శ్రీవెంకటేశ్వర దేవస్థానం శ్రీవారి బృందం

మునగపాక,జూన్ 19, ప్రభాతవార్త



రులమంచిలి ఎమ్మెల్యేగా భారీ జారిటీతో ఎన్నికైన సుందరపు జయకుమార్‌ను నాగులాపల్లి గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి ల్లకి కమిటీ సభ్యులు ఘనంగా త్కరించారు. దీనిలో భాగంగా ుండలంలో నాగులాపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం శ్రీవారి పల్లకి బృందం వ్యవస్థాపకుడు, నాగులాపల్లి జనసేన నాయకుడు కర్రి వాసు, ంచాయతీ వార్డు మెంబర్ మళ్ల ధన నుమనాయుడు, నేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.ఈశ్వరరావులు విజయకుమార్‌ను కలిసి ాలువాతో సత్కరించి శ్రీవెంకటేశ్వరస్వామీ చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మండల కేంద్రంలో పలు భోజన హెూటళ్లు, సమోసా దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన అల్లూరి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి

### హెూటల్లు, సమోసా జిలేబి దుకాణదారులు నాణ్యతా ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించుకుంటే అటువంటి వారిపై చర్యలు తప్పవు, నిలువ ఉంచిన, పాచిపోయిన మరియు కుళ్లిపోయిన తినుబండారాలు అమ్మే దుకాణదారులపై కఠిన చర్యలు హెూటల్లో రెస్టారెంట్లు సమోసా జిలేబి దుకాణదారులు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెటును కలిగి ఉండాలి : అల్లూరి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి.వేణుగోపాల్

ముంచంగిపుట్టు, జూన్ 19 (ప్రభాతవార్త)



భోజన హెూటల్లు, రెస్టారెంట్లు సమోసా జిలేబి దుకాణదారులు నాణ్యతా ప్రమాణాలు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించుకుంటే అటువంటి వారిపై చర్యలు తప్పవని అదేవిధంగా నిలువ ఉంచిన, పాచిపోయిన, కుళ్లి పోయిన తినుబండారాలు అమ్మే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అల్లూరి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి.వేణుగోపాల్ హెచ్చరించారు అదేవిధంగా నాణ్యతా ప్రమాణాలు లేని, తినుబండారాలు అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాటికీ అటువంటి వారిని ఉపేక్షించేది లేదని వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. మండల కేంద్రంలో పలు భోజన హెూటల్లు, సమోసా, జిలేబి దుకాణాలను బుధవారం అల్లూరి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి.వేణుగోపాల్, ఎంపీడీవో కిరణ్ కుమార్, పంచాయితీ కార్యదర్శి గోపి తదితరులు బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆరు దుకాణాల్లో ఫుడ్ శాంపిల్స్ ను సేకరించారు. కొన్ని దుకా ణాల్లో ఫుడ్ కలర్స్ వాడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు సహజ సిద్ధమైన ఫుడ్ కలర్స్ మాత్రమే వాడాలని వారికి సూచించడం జరిగిందన్నారు. ఫుడ్ కలర్స్‌ను కేవలం స్వీట్ షాప్, బేకరీ వాళ్లు మాత్రమే ఉపయోగించాలని అది కూడా సహజసిద్ధమైన ఫుడ్ కలర్స్ మాత్రమే వాడాలని ఆయన తెలిపారు. మండల కేంద్రంలో తనిఖీ చేసిన హెూటల్లో కొన్ని అపరిశుభ్రంగా ఉన్నాయని వాటిపై వారికి నోటీసులు జారీ చేస్తామన్నారు. అయితే తమ తనిఖీల్లో సమోసా జిలేబి దుకాణాలతో పాటు కొన్ని హెూటల్లో నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపడం జరుగుతుందని ల్యాబ్‌లో తాము పంపిన శాంపిల్స్‌లో ఏమైనా లోటుపాట్లు ఉంటే వారికి అపరాధ రుసుముతో పాటు కేసు ఫైల్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా హెూటల్లు పలు తినుబండారాల దుకాణాలు నిర్వహించే వారు నాణ్యత ప్రమాణాలతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తినుబండారాలు తయారు చేసే వ్యక్తులు సప్లై చేసేవారు వ్యక్తిగత శుభ్రత పాటించాలని ఆయన సూచించారు. అలా కాకుండా పద్ధతి మార్చుకోకపోతే నాణ్యత ప్రమాణాలు పాటించకపోయినా కలుషితమైన తినుబండారాలు విక్రయించిన అటువంటి వారిని ఉపేక్షించేది లేదని వారిపై చట్టపన్నమైన చర్యలు తీసుకుంటామని ఇది వారు గుర్తించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఉన్న కొన్ని హెూటల్లో పలు దుకాణాలకు ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేవని వారంతా వారం రోజుల్లోగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని మరోసారి తనిఖీలు నిర్వహించే సమయంలో ఏ ఒక్క దుకాణంలో గాని హెూటల్లో గాని ఇతర వ్యాపార సముదాయాల్లో ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేకుంటే వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అల్లూరి జిల్లాలోని ప్రతి మండలంలో ప్రతినెల రెండు మూడుసార్లు ఆకస్మిక తరీ?లు నిర్వహిస్తామని ఆ సమయంలో ఎటువంటి లోటుపాట్లు ఉన్న అటువంటి వారిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా వారపు సంతల్లో సైతం మండల కేంద్రంలో గల ఎంపీడీవో, తహశీల్దార్ వారి సహకారంతో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి మండల కేంద్రంలో దుకాణ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి నాణ్యత ప్రమాణాలు, పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై వ్యాపారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఫుడ్ సేఫ్టీ అధికారి బి.వేణుగోపాల్ అన్నారు.

## లబ్బూరు ఆశ్రమ పాఠశాలలో దోమల మందు పిచికారి



ముంచంగిపుట్టు, జూన్ 19, ప్రభాతవార్త

మండలంలో గల జోలాపుట్టు పంచాయితీ లబ్బూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో బుధవారం మండల మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మలేరియా దోమల మందు పిచికారిని చేయించారు. విద్యార్థుల పాఠశాల తరగతి, వసతి గదులు, వంటశాలలో లోపల బయట పిచికారిని చేయించారు. ఈ సందర్భంగా లబ్బూరు వైద్యాధికారి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల తెరుచుకున్న నేపథ్యంలో విద్యార్థులకు దోమల బెడద ఉండకుండా ముందస్తు చర్యల్లో భాగంగా దోమల నివారణ మందు పిచికారి చేయిస్తున్నామని విద్యార్థులు పాఠశాల ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగు నీరు నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భాస్కరరావు, హెల్త్ అసిస్టెంట్ ప్రదీప్ భీమరాజులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు అధికారుల మధ్య సమన్వయంతో ముందుకు ఎంపీపీ మణికుమారి

### ఆమోదించిన పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలి : జడ్పిటిసి గిరిబాబు




గొలుగొండ, జూన్ 19, ప్రభాతవార్త

మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యుల మధ్య ఏకాభిప్రాయంతోటే ప్రజా సమస్యల పరిష్కారం జరుగుతుందని ఎంపీపీ గజ్జలపు మణికుమారి అన్నారు. ఆమోదించిన పనులన్నీ సకాలంలో పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని జెడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పంచాయితీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు, స్థానిక ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడుకు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన సమస్యలపై సమావేశంలో చర్చ జరిగింది. గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యుత్ సరఫరాలో తలెత్తుతున్న సమస్యలు, ఆరోగ్య పరిరక్షణకు గ్రామాల శుభ్రత ముఖ్యమని వైద్య అధికారి సూచనలు, ఖరీఫ్ సీజన్లో పంపిణీకి సిద్ధమైన విత్తనాలు తదితర అంశాలపై అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధులు తమ సమస్యలను వినిపించారు. గొలుగొండలో ఉపాధి హామీ పనిలో తీర్మానం చేసిన రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడం ఏమిటంటే సర్పంచ్ అప్పారావు ఈసీ రాధికను ప్రశ్నించారు. అలాగే తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు ఎన్నికల ముందు ప్రారంభించిన పనులు పూర్తి చేయవచ్చా ఎప్పుడు చేస్తారు అంటూ ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ సుధీషలను అడిగారు. ఉపాధిలో చేపట్టిన పనులు రైతులు అభ్యంతరం తెలపడంతో ఆగాయని తెలిపారు. అలాగే తాగునీటి మెరుగుకు ప్రారంభించిన పనులు పూర్తి చేయవచ్చుని అందుకు తగిన పంచాయితీ తీర్మానాలు అందించాల్సి ఉందని ఏఈ సుధీష్ణ వివరణ ఇచ్చారు. అనంతరం పలు గ్రామాల్లో విద్యుత్ వైర్ల సమస్య నివాస ప్రాంతాల్లో వెంటాడుతుందని వీటిని సరిచేయాలని ఇప్పటికే పలు సమావేశాల్లో అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ఇప్పటికైనా పరిష్కారం చేయాలని పుత్తడిగైరంపేట, ఏ ఎల్ పురం సర్పంచులు విద్యుత్ శాఖ అధికారుల ఎంపీపీ ఆధ్వర్యంలో దృష్టికి తీసుకువచ్చారు. స్థాయిని బట్టి పరిష్కారం చూపుతామని తమ పరిధి దాటితే తగిన ప్రతిపాదనతో వివరాలు తెలియజేస్తామని విద్యుత్ అధికారులు అన్నారు. ఆరోగ్యశాఖ గొలుగొండ వైద్యాధికారి డా.శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు ప్రారంభం కావడంతో గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు చేయాలని సర్పంచిలో దృష్టికి తీసుకువచ్చారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కూడా కోరారు. పాము, కుక్క కాటుకు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాము కాటు ఎంత తీవ్రత మైనదో నిర్ధారించినాకే అందుకు తగిన వ్యాక్షన్ ఇవ్వాలని, కుక్క కాటుకు తక్షణమే నాలుగు విడతల్లో మొదటి డోసు ఇప్పించాలని అన్నారు. ఇక ప్రభుత్వ భవనాలపై గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన గత ముఖ్యమంత్రి చిత్రపటాలతో ఉన్న శిలాఫలకాలను తొలగించాలని జీవో వెలువడిందని కార్యదర్శి రఘురాం ప్రజా ప్రతినిధులకు తెలిపారు. ఇవి కేవలం ఉద్దేశం కాదని ప్రభుత్వ ఆదేశాలని ప్రజా ప్రతినిధులు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం గత ప్రభుత్వంలో ఏవైతే పనులు కొనసాగుతున్నాయో ఆ పనులు పూర్తిస్థాయిలో కొనసాగుతాయని వాటిని పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని జడ్పిటిసి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రత్నకుమారి, ఏవో సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, ఐసిడిడిఏస్ వివో శ్రీ గౌరీ, పిఓపిఆర్డి రమణి, పిఆర్ అరుణ కుమారి, ఇరిగేషన్ ఏఈ సూర్యతోపాటు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, ఇబ్బంది పాల్గొన్నారు.

## భీమా మిత్రుల సమస్యలను ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తా

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం, జూన్ 19, ప్రభాతవార్త



గత టీడీపీ హయాంలో చంద్రన్న భీమా నందు భీమా మిత్రలుగా పని చేసిన వారి సమస్యలను ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళతానని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. ఈ మేరకు తమ సమస్యలు పరిష్కరించాలంటూ భీమా మిత్రలు ఆయనకు వినతిపత్రం అందజేశారు. భీమా మిత్రలు మాట్లాడుతూ గతంలో రాష్ట్రం మొత్తం 1800 మంది చంద్రన్న భీమా నందు భీమా మిత్రలుగా పని చేస్తున్నామన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత భీమా పేరు గౌరవ చంద్రబాబునాయుడు పేరు చూసి గత ప్రభుత్వ హయాంలో మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అర్థాంతరంగా తొలగించారని చెప్పారు. రాష్ట్రంలోని 1800 మంది అయినా మా కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. చాలా పార్లు తమ బాధలు చెప్పుకుందామని విజయవాడ వెళితే కొట్టించారని వాపోయారు. కావున తమకు చేయాలని కోరారు. ఈ విషయమై సర్యచంద్ర మాట్లాడుతూ భీమా మిత్రల సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు బీజేపీ శ్రేణులు శుభాకాంక్షలు

### కూటమి పార్టీల సహకారంతో గాజువాకను అభివృద్ధి బాట పట్టిస్తా : పల్లా శ్రీనివాసరావు

గాజువాక, జూన్ 19, ప్రభాతవార్త

కూటమిలోని బీజేపీ, జనసేనపార్టీ శ్రేణుల సహకారంతో గాజువాకను అన్ని రంగాలలో అభివృద్ధి బాట పట్టిస్తానని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా నియామకమైన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనువాసరావుకి గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన కూటమి శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకు సముచిత స్థానం కల్పించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర సియం నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. గాజువాక టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పల్లా మాట్లాడుతూ తన గెలుపుకు కృషి చేసిన బీజేపీ, జనసేన శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి సహకారంతో ప్రజల సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తానని, ఇదే అభిమానం తనపై కురిపించాలని ప్రజలకు, కూటమి శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గూటూరు శంకరరావు, బొండా యల్లాజీరావు, నాగేశ్వరావు, పేర్ల అప్పారావు, తాతారావు, పేర్ల సత్యారావు, వెంకట్రావు, బొత్స దిలీప్, అనిత, జ్యోతి, గీతాసింగ్, సోనీశర్మ, చంద్రరావు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

### అత్యాధునిక సాంకేతికతతో గంజాయి సాగు నిర్మూలన చర్యలు -రవాణా మార్గాల ద్వారా గంజాయి రవాణా పూర్తిగా నిర్వీర్యంపై ప్రత్యేక నిఘా -ఎన్డీపీఎస్ కేసుల్లో అరెస్ట్ అయిన నిందితుల కదలికలపై దృష్టి -సీపీ రవిశంకర్ ఆధ్వర్యంలో ఇంటర్ డిపార్టుమెంటల్ కో- ఆర్డినేషన్ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గంజాయి ఇతర డ్రగ్స్ నివారణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌పై రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు నగర పోలీసుకమీషనర్ ఏ.రవిశంకర్ ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ సమావేశ మందిరంలో ఇంటర్ డిపార్టుమెంటల్ కో–ఆర్డినేషన్ సమావేశంను సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా సరిహద్దు జిల్లాలలో, ఒరిస్సా రాష్ట్రంలో గంజాయి సాగు పూర్తిగా నిర్మూలించుటకు తీసుకోవలసిన చర్యలపైనిర్ణయాలు తీసుకొన్నారు. అలాగే గంజాయి రవాణా పట్టివేత, ధ్వంసంపై అత్యాధునిక సాంకేతికతను వినియోగించాలని నిర్ణయించారు. గంజాయి రవాణా అవుతున్న ప్రాంతాలను గుర్తించుట, రోడ్డు మార్గాలు, రైల్ మార్గాలు, ఎయిర్, సముద్ర మార్గాలు ద్వారా గంజాయి రవాణా పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు అలాగే ఎన్డీపీఎస్ కేసులలో అరెస్టు కాబడ్డ నిందితుల కదలికలపై దృష్టి సారించుట, రిహెబిలేషన్, డీ–అడిక్షన్ కేంద్రాల నిర్వహణ, పలు స్వచ్ఛంధ సంస్థల సేవలు వినియోగించడం, విద్యార్థి దశ నుండే యువతకు డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్గించుట, స్కూల్, ఇంటర్ కాలేజి, డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలలో తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట, సుప్రా వాహనం ద్వారా ముఖ్య కూడళ్ళలో వీడియోల రూపంలో ప్రజలకు అవగాహనా కలిగించుట, సెబ్ 14500 టోల్ ఫ్రీ నెంబర్ ప్రజలలోకి పూర్తిగా చేరేందుకు నెంబరు ప్రదర్శిస్తూ హోర్డింగ్ లను ఏర్పాటు చేయుట, స్నిఫర్ డాగ్స్ తో నగర వ్యాప్తంగా నిత్యం తనిఖీలు నిర్వహించడం, ఇతర కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కే.ఫక్కిరప్ప, డిసిపి–1 లక్ష్మినారాయణ, డి.సి.పి–2 ఎం.సత్తిబాబు, డి.సి.పి(క్రైమ్స్) వెంకట రత్నంతో పాటుగా కలెక్టర్ కార్యాలయం అధికారులు, కస్టమ్స్, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్, పోర్టు అథారిటీ, మెంటల్ కేర్ హాస్పిటల్, గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్, డిస్ట్రిక్ట్ డ్రగ్ ఇన్స్పెక్టర్, ఆర్.డి.ఓ, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజినల్ ఇన్‌ఫెక్షన్ ఆఫీసర్, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్, ఆర్.ఐ.ఓ, డిగ్రీ ఎడ్యుకేషన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్, డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్, కే.జి.హెచ్ ఆసుపత్రి, ఇండియన్ కోస్ట్ గార్డ్, సీడ్ ఫౌండేషన్, ఎయిర్పోర్ట్ అధారిటీ ఆఫ్ ఇండియా, ఆర్.పి.ఎఫ్, ఆర్.టి.సి, జి.ఆర్.పి, సి.టి.ఎఫ్, ఎస్.ఈ.బి, ఏసిపిలు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రధానాంశాలు..

ఎన్డీపీఎస్ నేరస్థుల బ్యాంక్ స్టేట్‌మెంట్‌ల సీడీఆర్లు, ఐపిడిఆర్లు, విశ్లేషణలు, నేరస్థుల ఎలక్ట్రానిక్ డివైజెస్ విశ్లేషణలను విశ్లేషించడానికి ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు. నేరస్థుల ప్రత్యేక విచారణ నివేదికల తయారు చేసి విశ్లేషించడం.గంజాయి మూలాన్ని తెలుసుకొని, వేరుచేయడం, ఎన్‌డిపిఎస్ కేసుల్లో ప్రమేయం కలిగి రిమాండ్‌లో ఉన్న నేరస్తుల ములాకత్‌లపై ప్రత్యేక నిఘా.సముద్ర మార్గాలపై ప్రత్యేక నిఘాహ్యాండ్ హెల్డ్ డిటెక్టర్, డ్రగ్ డిటెక్షన్ కిట్ సురక్షితంగా ఉంచడం. స్నిఫర్ డాగ్‌ల సేవలు, నార్కోటిక్స్‌ను గుర్తించేందుకు డాగ్స్‌కు శిక్షణ ఇవ్వడం, ఎన్డీపీఎస్ గుర్తించడానికి మరికొన్ని డాగ్స్‌కు స్నిఫర్ డాగ్ శిక్షణ కొరకు జిల్లా కలెక్టర్ బడ్జెట్‌ను మంజూరు. డ్రగ్స్ దుర్వినియోగంపై షార్ట్ ఫిల్మ్స్, పోస్టర్లు, కరపత్రాలు ప్రచారంలో వినియోగం. ప్రత్యేక టోల్ ఫ్రీ నెం 14500 ఏర్పాటు చేయబడింది, బహిరంగ ప్రదేశాలలో విస్తృత ప్రచారం చేయబడుతుంది. మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీలు, మార్థాన్లు నిర్వహించడం జరుగుతుంది. ఇతర రాష్ట్ర అనుమానాస్పద వ్యక్తులపై వారి బ్యాగేజీ లాకర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎన్డీపీఎస్ కేసుల్లో ప్రమేయం ఉన్న అరెస్టయిన నిందితుల ఛాయాచిత్రాలు, వేలిముద్రలను సేకరించి రికార్డులను భద్రపరచడం. బెయిల్ జంపర్లు, ఎన్‌డిపిఎస్ పిటి కేసులపై ప్రత్యేక దృష్టి సారించడం తదితర అంశాలు ఉన్నాయి.

## మూఢనమ్మకాల నిర్మూలన చట్టం తీసుకురావాలి

### భారత నాస్తిక సమాజం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మూఢనమ్మకాల నిర్మూలన చట్టం తీసుకురావాలని భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ నాయకులు జె.రవి, టి.శ్రీరామ్మూర్తి రాష్ట్ర ప్రభుత్వానికి బుధవారం విజ్ఞప్తి చేశారు. ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాలలో నూతన ఆవిష్కరణలతో ముందడుగు వేస్తుంటే దేశంలోని ప్రజలు మాత్రం మూఢ నమ్మకాలతో, అనాగరిక ఆచారాలతో, మంత్రాలు, మహిమలు పేరుతో శారీరకంగా, ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా ఇతరులపై దాడులకు కూడా పాల్పడుతున్నారని తెలిపారు. ఈ తరహా సంఘటనలు దేశంలో ప్రతిరోజు ఏదో ఒకచోట జరుగుతుండడాన్ని చూస్తూ ఉంటే మనం ఎంత అనాగరిక ఆలోచనలతో జీవిస్తున్నామో ఆలోచించవలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా పోలవరం మండలంలో చేతబడి చేస్తున్నాడనే నెపంతో ఒక ఆలయ పూజారిపై విచక్షణా రహితంగా ఒక వ్యక్తి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటనకు పాల్పడిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి, ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని శాస్త్రీయ దృక్పథాన్ని కల్పించాలని కోరారు. కొత్తగా రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## గంజాయి, డ్రగ్స్ విచ్చల విడి వినియోగంపై ఉక్కుపాదం మోపుతాం..

### రాష్ట్ర హెూమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

గంజాయి, డ్రగ్స్ విచ్చల విడి వినియోగంపై, అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పటిష్టమైన చర్యలు చేపడతామని రాష్ట్ర హెూమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11.19గంటల సమయంలో అమరావతి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర హెూమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను విచ్చల విడిగా వినియోగించడం జరుగుచున్నదని, మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపేందుకు ఒక టాస్కుఫోర్సును కూడా త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలు శాంతి భద్రత విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, అటు వంటి సమస్యలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. దిశ చట్టం లేకుండా దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారని, ఆ పోలీస్ స్టేషన్లను మహిళా పోలీస్ స్టేషన్లుగా మారుస్తామన్నారు. పోలీస్ శాఖ పరంగా కూడా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు, చాలా పోలీస్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు లేకుండా ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యలు అన్నింటినీ రాబోయే రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. తమ పార్టీ నాయకులు, ప్రతినిధుల కోసం కాకుండా ప్రజల కోసం, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ అధికారులు ఎటు వంటి రాజీ లేకుండా పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా విచ్చల విడిగా విమర్శించేలా, వ్యక్తిత్వ హననానికి పాల్పడే విధంగా పోస్టులు పెట్టడాన్ని ఏమాత్రం సహించబోమని ఆమె హెచ్చించారు. ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన తనను రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, కొణిదల పవన్ కళ్యాణ్, కూటమి నాయకులు అందరికీ, పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలు అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో నమ్మకంతో తనపై ఉంచిన గురతర బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

### వేద మంత్రోచ్ఛారణల మధ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వంగలపూడి అనిత..

బుధవారం ఉదయం 11.19గంటల సమయంలో అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర హెూమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రిగా వంగలపూడి అనిత బాధ్యతలు చేపట్టారు. అమరావతి సచివాలయం రెండో బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్లో ఆమెకు కేటాయించిన ఛాంబరులో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఎంతో ఘనంగా రాష్ట్ర మంత్రిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. మంత్రిగా భాధ్యతలు చేపట్టేందుకు రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన ఆమెకు వేదపండితులు పూర్ణకుంభంతోను అధికారులు పుష్పగుచ్ఛాలతోను ఘనంగా స్వాగతం పలికారు. పండితుల వేదమంత్రాల మధ్య శాస్త్రోత్తంగా ఆ భగవంతునికి పూజలు జరిపిన తదుపరి తమ సీటులో ఆసీనులయ్యారు. డిజీపి హరీష్ కుమార్ గుప్తా, హెూమ్ ప్రిన్సిఫల్ సెక్రటరీ జి.విజయకుమార్, ఇంటెలిజెన్సు అదనపు డిజీ కుమార విశ్వజిత్, రైల్వేస్ డిజీ త్రిపాఠి ఉజాల, అడిషనల్ డిజీ (లా అండ్ ఆర్డర్) ఎస్.బాగ్చీ, ఎపిఎస్పీ అదనపు డిజీ అతుల్ సింగ్, డిఐజీ రాహుల్ దేవ్ శర్మ, పోలీస్ పెర్సనల్ ఐజీ పి.వెంకటరామి రెడ్డి, ఎస్.ఇ.బి. ఐజీ రవి ప్రకాష్, ఎస్పీఎఫ్ ఐజీ త్రివిక్రమ్ వర్మ, ఎపిఎస్పీ డిఐజీ రాజకుమారి తదితర పోలీస్ అదికారులతో పాటు పలువురు అనధికారులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు విద్యా కిట్లు అందజేసిన ఎమ్మెల్యే వెలగపూడి

**ఆరిలోవ, జూన్ 19, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా వదో వార్డు తోటగరువు ప్రైమరీ స్కూల్లో బుధవారం వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, స్కూల్ యూనిఫార్మ్స్, నాణ్యతమైన విద్య అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని, మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఆయన చేతులు మీదుగా పుస్తకాలు, స్కూల్ బ్యాగులు అందజేశారు. వార్డు ఇంచార్జ్ మద్దిల రాజశేఖర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు, వార్డు అధ్యక్షులు గాదు అప్పలనాయుడు, గాదె సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# సికెల్‌సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ

**రాజవొమ్మంగి, జూన్ 19, ప్రభాతవార్త:**



సికెల్‌సెల్ ఎనీమియా వ్యాధిపై రాజవొమ్మంగి లో పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.సుష్మ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా యంపిడిఓ యల్.యాదగిరీశ్వరరావు మాట్లాడుతూ 2047 సం.నాటికి సికెల్‌సెల్ ఎనీమియా పూర్తి నిర్మూలనే లక్ష్యమ న్నారు. అనంతరం డా.సుష్మ మాట్లాడుతూ సికెల్‌సెల్ ఎనీమియా వంశపారంపర్యంగా వస్తుందన్నారు. 0..40 సం.వయస్సు వారికి రక్తపరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అలసట, కళ్ళు పసుపురంగుగా మారడం, వంశపారంపర్యంగా జన్యులోపంతో వచ్చే వ్యాధి అని అన్నారు. ఈలక్షణాలు ఉన్నవారు పిహెచ్‌సిలో పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరీశ్వరరావు, డా.సుష్మ, ఏపీయం ఆదినారాయణ, సిసిలు నిర్మల, నాగబాబు, యంపిటిసి నల్లా సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఆకుల మల్లేశ్వరరావు, ఎపిఆర్ పాఠశాల ఏఎస్ఎమ్ రమణ, నోరి దత్తాత్రేయ వైద్యసిబ్బంది పాల్గొన్నారు. అలాగే కింద్ర, లాగరాయిలో యంపిపి గోము వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సికెల్‌సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన, ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, డా.నాగార్జున, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, సిహెచ్ఓ దైవకృపాచార్యులు, వైద్యసిబ్బంది, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు. జెడ్డంగిలో పిహెచ్‌సి వైద్యాధికారి డా.నాగార్జున ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమంపై విద్యార్థులకు డా.నాగార్జున అవగాహన కల్పించారు. డా.నాగార్జున, ప్రధానోపాధ్యాయులు రాజు, యంపిహెచ్ఇఒ లోకా లక్ష్మణరావు, హెచ్‌విలు డి.చిన్నయ్యమ్మ, బి.వి.రమణ, హెల్త్‌అసిస్టెంట్ సింగిరెడ్డి పద్ధరాజు, నూకాలమ్మ, ఎఎన్ఎమ్ మంగ, ఆరోగ్యమిత్ర రాజబాబు, కె.రమణమ్మ, అరుణ, విఒఏ సుబ్రమణ్యేశ్వరి, ఆశవర్కర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశృంగమణి పర్వతంపై వున్న శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణమహోత్సవాలు

**విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త:**



పోర్టు ఏరియాలోని శ్రీ శృంగమణి పర్వతంపై వేంచేసిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీవారి కళ్యాణం వేదమంత్రాలు మంగళవాయిద్యాల మధ్య ఘనంగా జరిగాయిఈనెల 17నుంచి 23వ తేదీ వరకు ఈ వేడుకలు నేత్రపర్వంగా జరుగుతాయి బుధవారం సుప్రభాత సేవ, హోమాలు 20వ తేదీన స పూర్ణాహుతి , సమ్మద్రస్నానం, జరుగుతుంది21వ తేదీ మధ్యాహ్నం 4గంటలకు శ్రీస్వామివారి తెప్పోత్సవం 22వ తేదీ పూర్ణాహుతి సమ్మద్రస్నానం జరుగుతుంది. 23వ శ్రీ పుష్పయాగం రుత్విశసన్మానంతో ఉత్సవాలు ముగుస్తాయి 29వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఆయన ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

**ఆనందపురం, జూన్ 19, ప్రభాతవార్త:**



బడి ఈడు గల పిల్లలను పాఠశాలలో చేర్పించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవోఎస్ అప్పలనాయుడు కోరారు. ఆనందపురం ఉన్నత పాఠశాలలో బుధవారం నేను బడికి పోతా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాల లో గల ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకుంటే కార్యక్రమం విజయవంతం అవుతుందని చెప్పారు. ఎంఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలలో 6-14 సంవత్సరాల వయస్సు గల పిల్లలను పాఠశాలల్లో చేర్పించడానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాలలో సిద్ధమైన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రత్నం, హెచ్ ఎం శ్రీనివాసరావు వెల్లేరు అసిస్టెంట్లు సీఆర్పీలు హెచ్ ఎం లు పాల్గొన్నారు.

# రక్తపరీక్షలు ద్వారా సికిల్ సెల్ ఎనీమియాకు చికిత్స

**ఆనందపురం, జూన్ 19, ప్రభాతవార్త:**



రక్త పరీక్షలు ద్వారా సికిల్ సెల్ ఎనీమియాను లక్షణాలు ఉన్నవారు రక్తపరీక్షలు చేసుకుంటే చికిత్స చేయడానికి అవకాశం ఉంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం గంగు నాయుడు చెప్పారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు గంగు నాయుడు మాట్లాడుతూ రక్తహీనత కళ్ళు పసుపు రంగులోకి మారడం తీవ్ర మైన ఒళ్ల నొప్పులు కీళ్ల నొప్పులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు తరచూ కనబడితే చికిత్సలు చేయించుకోవాలన్నారు. దీని వలన పుట్టబోయే శిశువులకు సంక్రమించకుండా నివారించుకోవచ్చని చెప్పారు. ఈకార్యక్రమంలో వైద్యురాలు షహనాజ్ సాధియా సామాజిక ఆరోగ్య అధికారి సాంబమూర్తి ఆరోగ్య పర్యవేక్షకుడు కృష్ణమోహన్ వెలుగు కోఆర్డినేటర్ సత్యం నాయుడు, ఏపీఎం నాగభూషణరావు మండల సమాఖ్య ప్రతినిధులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# 17 కుటుంబాలకు రేకులు, ఇతర సామగ్రి పంపిణీ

**చింతూరు, జూన్ 19, ప్రభాతవార్త :**



బాధిత కుటుంబాలకు ఇచ్చిన వాగ్దానాన్ని ప్రముఖ ఆయుర్వే వైద్యులు జమాల్‌ఖాను 24గంటల్లో నిలబెట్టుకున్నాడు. వి.ఆర్.పురం మండలం ఒడ్డు గూడెం, రేఖపల్లి,రాజుపేటల కాలనీలకు చెందిన 17 కుటుంబాల ఇండ్లు గాలి ధుమారం, భారీ వర్షానికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాంతో విషయం తెల్సుకున్న ఆయన వి.ఆర్. పురం తాశీల్దార్ సహకారంతో సర్వే నిర్వహించి మంగళవారం భాధిత కుటుంబాలను పరమర్శించారు. 24గంటల వ్యవధిలో ఇచ్చిన మాట ప్రకారం దాదాపు రూ॥లక్ష వెచ్చించి 17 కుటుంబాలకు రేకులు ఇతర సామాగ్రిని బుధవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తుల సమయంలో ,ప్రజలకు కష్టం వచ్చినప్పుడు ఆదుకోవటానికి తాను ఎప్పుడు ముందు ఉంటానని ,ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నవాడే ఆప్త మిత్రుడు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో వి.ఆర్.పురం తాశీల్దార్ మౌలానా ఫజిల్,జెడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి,మాజీ జెడ్‌పిటిసి ముత్యాల రామారావు, జెకె సిటి చారి టబుల్ ట్రస్ట్ అధినేత ,ప్ర ముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్, ఆచంట శ్రీనివాస్, బురక కన్నారావు, బీరక ప్రకాష్‌రావు, సవలం రాజు, నరేష్, ముత్యాల మల్లి ఖార్జున, శేఖర్, సూరి, వైస్ యంపిపి భాగ్య లక్ష్మి, సరఫ రాజ్ అలీ, సుఫి, షా జహాన్, రియాజ్, ఇంతియాజ్, నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.


## వార్త CLASSIFIEDS

### CHANGE OF NAME

★ I, KADAMBARI NAGA VENATA SRI LAKSHMI W/O KADAMBARI SRINIVASA RAO R/O 1-33/A, CHINNA VIDHI, MAMIDIKUDURU, DR.BR AMBEDKAR KONASEEMA, changing my name from KADAMBARI NAGA VENATA SRI LAKSHMI to KADAMBARI NAGA VENKATA SRI LAKSHMI W/O KADAMBARI SRINIVASA RAO, henceforth being called as KADAMBARI NAGA VENKATA SRI LAKSHMI for all purposes. (Ro.No. 11714)

★ I, KADAMBARI SRINVASA RAO S/O KADAMBARI CHINAVEERABHADRA RAO, R/O 1-33/A, CHINNA VIDHI, MAMIDIKUDURU, DR.BR AMBEDKAR KONASEEMA, changing my name from KADAMBARI SRINVASA RAO to KADAMBARI SRINIVASA RAO S/O KADAMBARI CHINA VEERABHADRARAO, henceforth being called as KADAMBARI SRINIVASA RAO for all purposes. (Ro.No. 11713)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



## DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. O.A. 1067/2022**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunals (Procedure) Rule, 1993

Canara Bank, Siripuram Branch, Visakhapatnam, Rep.by it's POA Holder & Authorized Signatory

VS

M/s. NETS Builders & Engineers

To

**D3: Dodla Raga Sravani,** D/o. Dodla Seshagiri Rao, 7-24-8-41, F-2, Sea Surf Apartments, Opp. Palm Beach Hotel, Visakhapatnam - 17.

**SUMMONS TO DEFENDANTS BY PAPER PUBLICATION**

WHEREAS, **OA/1067/2022** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **25/06/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.51,93,631.20 Ps** (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **25-06-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 10th June, 2024**

**Sd/- Signature of the Officer**
**Authorized to issue summons**



## DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. O.A. 936/2022**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunals (Procedure) Rule, 1993

Canara Bank, MVP Branch, Visakhapatnam, Rep.by it's POA Holder & Authorized Signatory

VS

Pulagam Sai Kumar Reddy

To

**D1: Shri Pulagam Sai Kumar Reddy,** S/o. Sesha Reddy, D.No.7-15-2/3, Padmaja Hospital Road, Old Gajuwaka, Visakhapatnam - 530026. **Also at:** D.No.29-13-30/A, Lalitha Colony, Dabagardens, Visakhapatnam - 530020.

**D2: Tetala Chandra Mouli Reddy,** S/o. Narayana Reddy, D.No.20-19-28, Golla Veedhi, Visakhapatnam - 530001. **Also at:** D.No.29-13-30/A, Lalitha Colony, Dabagardens, Visakhapatnam - 530020.

**SUMMONS TO DEFENDANTS BY PAPER PUBLICATION**

WHEREAS, **OA/936/2022** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **11/09/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.20,70,419.26 Ps** (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **11-09-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 10th June, 2024**

**Sd/- Signature of the Officer**
**Authorized to issue summons**


# మావోయిస్టుల ఆరోపణలను ఖండించిన గుత్తేదారు

**చింతూరు, జూన్ 19, ప్రభాతవార్త:**



ఏడుగురాళ్ళపల్లి తునికాకు కార్మికులను పింగళి సంపత్‌కుమార్‌రెడ్డి మోసం చేసినట్టు మావోయిస్టులు లేఖలో ఆరోపించడాన్ని గుత్తేదారు ఖండించారు. ఏడు గురాళ్ళపల్లిలోని గౌడౌన్‌లో ఉన్న తునికాకు తనకు ఎటువంటి సంభంధం లేదని.తాను నెల్లిపాక,కుం దులూరు యూనిట్‌లోని కల్లాలో మాత్రమే తునికాకును ప్రభుత్వం నిర్ణ యించిన ధరల ప్రకారం కట్ట రూ. 3.70 పైసలకు కొనుగోలు చేశానని,ఎక్కడ తాను కూలీలను బెదిరించటం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించటం చేయలేదని ఆయన లేఖలో స్పష్టం చేశారు.సిపిఐ (మావోయిస్టు) భద్రాద్రి కొత్తగూడెం –అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటి (బికే–ఏఎస్ఆర్) ఆజాద్ పేరుతో వెలువడిన లేఖలో తనపై చేసిన ఆరోపణలను సంపత్‌కుమార్ రెడ్డి ఖండించారు.తాను కల్లాలోని ఇతర పనులకు, మోడెం కొట్టిన కార్మికులకు కూలీ సొమ్మును గ్రామ పెద్దల సమక్షంలో చెల్లించి, తన గౌడౌనుకు తరలించానని, గత 40సం॥ తునికాకు గుత్తేదారుగా పనిచేస్తున్న తాను ఎక్కడ ఎవరిని బెరించటం,మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించటం చేయలేదని,ఎక్కడ ఒక్క రూపాయి కూడా బాకి లేదని,తాను అత్యాశతో లాభాల కోసం ప్రయత్నం చేసినట్టు ప్రజలు నిరూపిస్తె తాను ఏశిక్షకు అయినా సిద్ధమని,అందరు గుత్తేదారుల వలే తాను కూడా ప్రభుత్వం నిర్వహించిన టెండర్లలో పాల్గొని వ్యాపారం చేయటం జరిగిందని,తనకు సంబంధం లేనివాటిలో తనపై ఆరోపణలు చేయటాన్ని ఆయన ఖండించారు.

# సికిల్‌సెల్ అనిమియా కార్యక్రమం విజయవతం

**చింతూరు , జూన్ 19, ప్రభాతవార్త:**



చింతూరు మండలంలోని లక్కవరంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో బుధవారం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన సికిల్‌సెల్ అనిమియా దినోత్సవం విజయవంతం అయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున విజయవంతం చేయటానికి ఐటిడిఎ,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గత కొంత కాలంగా తీవ్రంగా కృషి చేస్తున్నారు.గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ బాధితులు ఎక్కువగా ఉండటం గుర్తించిన అధికారులు పూర్తి స్థాయిలో అన్ని పిహెచ్‌సిలు,ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో సికిల్‌సెల్ అనిమియా స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి భాధితులను గుర్తించారు.ఈ రుగత్మకు గల కారణాలు,జన్యుపరంగా సంక్రమణ,ఆరోగ్యంపై దీని ప్రభావం,వీటి లక్షణాలను ప్రజలకు తెలిసేలా చేయటంతో పాటు భాధితులను పూర్తి స్థాయిలో గుర్తించి వారికి అవసరమైన మందులు పంపిణి వంటి కార్యక్రమాలను ఐటిడిఎ ద్వారా ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం నిర్వహించిన కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన చింతూరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య,డి ప్యూడి డియంఅండ్‌హెచ్‌ఒ డా॥పుల్లయ్య,వైద్యా ధికారులు డా॥ఉదయ్‌కుమార్‌లు ఈ వ్యాధి సోకినవారు తీసుకోవలసి జాగ్రత్తలు,తీసుకోవలసి మందులు ,ఆహారం తదితర అంశాలను వివరించటంతో పాటు దీనిపై ఎటువంటి అనుమానాలు ఉన్న ప్రభుత్వ వైద్యాధికారులను వెంటనె సంప్రదించాలని ప్రజలను కోరారు.కేంద్ర ప్రభుత్వం 2047నాటికి ఈ వ్యాధి భారతదేశంలో లేకుండా చేయాలన్ని సంకల్పంతో చర్యలు చేపడుతుందని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. చదలవాడ సర్పంచ్, వి.ఆర్.పురం జెడ్‌పిటిసి, ఏకలవ్య ప్రన్సి పాల్,వైద్యాధికారులు, వైద్యఆరోగ్య సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.



# వెన్నా శ్రీరామమూర్తికి గంట్ల శ్రీనుబాబు సత్కారం

**విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త:**



శ్రీ వరహాలక్ష్మీ నృసింహస్వామి వారి సోదరిగా ఏడు గ్రామాల ప్రజల ఆరాధ్య దేవతగా పూజలందు కుంటున్నా శ్రీ పైడితల్లమ్మ వార్షిక పండుగ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ప్రత్యే ఆహ్వానితునిగా విచ్చేసిన ఏపీ స్టేట్ బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తిని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ మీడియా జర్నలిస్టుల యూనియన్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు దుశ్శాలువతో సత్కరించి శ్రీవరహాలక్ష్మీ నృసింహ స్వామి వారి చిత్రప టానిన బహుకరించారు భక్తులను ఆకట్టుకునేలా అమ్మవారి ఆలయ ప్రాంగణం ఉందని ప్రశంసించారు. భక్తులను ఆకుట్టుకునేలా అమ్మవారి ఆలయ ప్రాంగణం ఉందని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఇటువంటి గ్రామ దేవతల పండుగలు హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవ డానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తండాన వెంక ట్రావు కృష్ణరాజు, గీతాసింగ్, సత్యనారాయణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసీ 4వ జోన్‌లో వేలంపాట నిర్వహణ

**విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త**

విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ పరిధిలో డైక్స్ ట్యాంక్ జగదాంబ పాత బస్ స్టాండ్ ఫేజ్-2 పద్మనగర్ సూర్యాబాగ్ నందు వాణిజ్య సముదాయాలు అంబేద్కర్ కళా ్యణ మండపం ఎస్ వి పి (పూర్ణమార్కెట్) రామకృష్ణా రైతు బాజారు రెల్లివీధి (రోడ్ సైట్) ఫిష్ మార్కెట్లు ఆశీలు కొరకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. పైన తెలుపబడిన వాణిజ్య సముదాయాలలో గల దుకాణాలకు కళ్యాణ మండపం మూడు మార్కెట్లకు 3 సంవత్సరాలు కాలపరిమితికి గుత్తకిచ్చుటకు గాను ఈనెల 28 ఉదయం 11గంటలకు జీవీఎంసీ 4వ జోనల్ కార్యాలయ ం సూర్యబాగ్ నందు బహిరంగ వేలం నిర్వహించబడునని కావున ఆసక్తి గల వ్యక్తులు గాని సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసిందిగా తెలియజేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయం నందు పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆయన తెలిపారు.


## यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**అసెట్ రికవరీ బ్రాంచి**

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియజేస్తూ ఋణగ్రహీతకు నోటీసు**

టు

1) శ్రీ వెంకటరమణ చావా, తండ్రి సత్యనారాయణ, హౌస్ నెం.38-39-14/8/6, బాపూజీనగర్, లక్ష్మీనరసింహ థియేటర్ దగ్గర, 104 ఏరియా, విశాఖపట్నం. (2) శ్రీమతి సాయి అలేఖ్య, తండ్రి సత్యనారాయణ, డోర్ నెం.38-39-14/8/6, బాపూజీనగర్, 104 ఏరియా, మర్రిపాలెం, విశాఖపట్నం-530007.

**డియర్ సార్/మేడమ్**

**విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద బ్యాంకు బకాయి మొత్తము వసూలు చేయుట కొరకు శ్రీ చావెంకటరమణ గార్లకు చెందిన అస్తులు అమ్మకం.**

1\. బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డాబాగార్డెన్స్ బ్రాంచ్, విశాఖపట్నం సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది. **20-03-2023**న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి వారు **29-05-2023** న స్వాధీన పరుచుకున్నారు.

2\. సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులు తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేది మరియు సమయంతో పాటు ఆస్థి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు చెల్లించినచో, ఆస్థి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు మరియు సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ ఆస్థిని మీరు విడిపించుకోవచ్చును.

**స్థిరాస్థి వివరాలు :** విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్, విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్‌రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, బక్కన్నపాలెం గ్రామం, విశాఖపట్నం రూరల్ మండలం, సర్వే నెంబర్లు 64/4, 31/12ఎ, 63/9బి, 63/12, 61/13 వుడా అప్రూవ్డ్ ఎల్.పి.నెం. 17/2003, వాయుపుత్రానగర్ లే అవుట్, ప్లాట్ నెం.25లో, మొత్తం 556.90 చ॥గ॥లలో 69.60 చ॥గ॥లు లేదా 58.18 చ॥మీ॥లలో "RAPID JEWEL" మూడవ అంతస్తులో 1700 చ॥అ॥లు (కామన్ ఏరియాలు కలిపి) మరియు స్టిల్ట్ ఫ్లోర్ 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో ఆర్‌సిసి ఫ్లాట్ నెం. 402 కు హద్దులు : **స్థలమునకు హద్దులు :** తూర్పు : ప్లాట్ నెం. 26 స్థలం, దక్షిణం : ఇతరుల భూమి, పడమర : ప్లాట్ నెం.24 స్థలం, ఉత్తరం : 40 అ॥ల వెడల్పు రోడ్,

తేది. : 10-06-2024
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి



## यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**అసెట్ రికవరీ బ్రాంచి**

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియజేస్తూ ఋణగ్రహీతకు నోటీసు**

టు

మెసర్స్ ఎమ్.ఎస్.కన్‌స్ట్రక్షన్స్, డి.నెం. 5-5-17/1, ముస్తఫానగర్, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507001.

**పార్టనర్స్ చిరునామా :** 1) **శ్రీ మహబూబ్ సుభానీ ఖాన్,** డి.నెం. 10-51-12-7, ఫ్లాట్ నెం. 1సి, ప్రగతి రాయల్ అపార్ట్‌మెంట్, లతా హాస్పిటల్ దగ్గర, కైలాసమెట్ట, విశాఖపట్నం-530003. (2) **శ్రీమతి ముక్తియార్ బేగం,** భర్త ఇస్మాయిల్ ఖాన్, డి.నెం.1-165, వుయ్యూరు, కృష్ణా జిల్లా-521165.

**డియర్ సార్/మేడమ్**

**విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద బ్యాంకు బకాయి మొత్తము వసూలు చేయుట కొరకు శ్రీ మహబూబ్ సుభానీ ఖాన్ మరియు శ్రీమతి ముక్తియా బేగం గార్లకు చెందిన అస్తులు అమ్మకం.**

1\. బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డాబాగార్డెన్స్ బ్రాంచి, విశాఖపట్నం సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది. **30-01-2023**న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి వారు **17-08-2023 & 19-08-2023**న స్వాధీన పరుచుకున్నారు.

2\. సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులు తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేది మరియు సమయంతో పాటు ఆస్థి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు చెల్లించినచో, ఆస్థి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు మరియు సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ ఆస్థిని మీరు విడిపించుకోవచ్చును.

**ఆస్థి నెం. 1 (క్రయదస్తావేజు నెం. 4833/2004) షెడ్యూలు - ఎ :** విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, వాల్తేర్ వార్డు, టి.యస్ నెం. 78, బ్లాక్ నెం.9, ప్లాట్ నెంబర్లు 5,6 & 7 కలిగిన ఎకరా 1999.98 చ॥గ॥ల భూమి. **హద్దులు :** తూర్పు : లతా హాస్పిటల్ రోడ్, దక్షిణం : 40 అ॥ల వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నెం. 4, ఉత్తరం : ఇతరుల భవనం.

**షెడ్యూలు -బి :** మొత్తం 1999.98చ॥గ॥లు లేదా 1672.243 చ॥మీ॥లలో 45 చ॥గ॥లు లేదా 37.625 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు భాగంతో "రాయల్" గ్రౌండ్ ఫ్లోర్ (లెవల్ -1)లో 1325 చ॥అ॥ల ఫ్లాట్ నెం. 1సి (బాల్కనీలు, కారిడార్లు మరియు ఇతర కామన్ ఏరియాలతో కలిపి) **హద్దులు :** తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం : ఓపెన్ స్పేస్ ఫేసింగ్ రోడ్, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : ఎంట్రన్స్ మరియు కామన్ కారిడార్.

**ఆస్థి నెం. 2 (దస్తావేజు నెం.1137/1978, తేది. 27-03-1978):** కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, పటమట సబ్ రిజిస్ట్రార్ లిమిట్స్, రఘు గార్డెన్ రోడ్, ఫరూఖ్‌నగర్, ఆర్.యస్ నెం. 229/2, ప్రస్తుత డోర్ నెం. 74-31/3-10 వద్ద 302.58 చ॥గ॥లు లేదా 6230.00 చ॥లింకులు లేదా 0.0253 హెక్టార్లలో 2092 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి భవనం (గ్రౌండ్ ఫ్లోర్ -777 చ॥అ॥లు + మొదటి అంతస్తు-777 చ॥అ॥లు + రెండవ అంతస్తు-538 చ॥అ॥లు).

**దస్తావేజు నెం.1137/1978, తేది. 27-03-1978 ప్రకారం హద్దులు :** తూర్పు : ధనేకుల విమలమ్మ ప్రక్కన ఉన్న ఉమ్మడి బోదె కాలువ, దక్షిణం : అమ్మకందారుని యొక్క మిగిలిన భూమి, పడమర : రజియాబి గారికి అమ్మిన భూమి, ఉత్తరం : షేక్ ఆలీ యొక్క భూమి.

**అప్రూవ్డ్ ప్లాన్ ప్రకారం ప్రస్తుత హద్దులు :** తూర్పు : ధనేకుల విమలమ్మ యొక్క ఆస్థి, దక్షిణం : ఇతరుల ఆస్థి, పడమర : 20.0 అ॥ల వెడల్పు రోడ్, ఉత్తరం : షేక్ ఆలీ యొక్క ఆస్థి.

**ఆస్థి నెం. 3 (దస్తావేజు నెం.2480/2010, తేది. 07-06-2010):** కృష్ణా జిల్లా, ఉయ్యూరు నగర పంచాయితీ మరియు మండలం, వల్లూరు రోడ్, ఆర్.యస్ నెం. 1026/3, అసెస్‌మెంట్ నెం. 1144009044, రెవెన్యూ వార్డు నెం. 17, డోర్ నెం. 7-164 వద్ద 672.60 చ॥గ॥లు లేదా 562.30 చ॥మీ॥ల స్థలంలో ఏసి షీట్ షెడ్. హద్దులు : తూర్పు : పంచాయితీ రోడ్ - 78.60 అ॥లు, దక్షిణం : మేరుగ కోదండరామ కోటేశ్వరరావు యొక్క స్థలం-75.60 అ॥లు, పడమర : గెద్దం సుబ్బారావు వగైరాల స్థలం-85.60 అ॥లు, ఉత్తరం : గట్టా లక్ష్మీ సుజాత యొక్క స్థలం- 72.20 అ॥లు.

తేది. 10-06-2024
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

## దళిత పక్షాన నిలబడతాను : ఎమ్మెల్యే

శృంగవరపుకోట, జూన్ 19, ప్రభాతవార్త



దళిత పక్షాన నిలబడతానని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. ముందుగా ఎస్సీ నాయకులు అనకాపల్లి చెల్లయ్య పొంగ కృష్ణ తదితరులు బుధవారం లక్కవరపుకోటలోని కోళ్ల నివాసంలో ఆమెను కలుసుకున్నారు. గతంలో అంబేద్కర్ విదేశీ విద్యా పథకానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్న విదేశీ విద్య పేరుగా మార్పు చేసి అంబేద్కర్‌ను దళిత సమాజాన్ని చిన్నచూపు చూసిన విషయం విదితమే. అయితే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి ఈ పథకానికి అంబేద్కర్ పేరుని మళ్ళీ పెడతామని చంద్రబాబు హామీ ఇవ్వటం జరిగింది. చ్చిన మాట ప్రకారం సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు ఒక వారంలోనే పథకం పేరు మార్చేందుకు హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబుకు అలాగే ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారిను నేరుగా కలిసి ఎస్సీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ నాయకులు మాట్లాడుతూ దళితుల కోసం అసెంబ్లీలో గళం ఎత్తాలని లలితకుమారిని కోరగా తప్పకుండా దళతుల పక్షాన నిలబడతానని కోళ్ళ హామీ ఇచ్చారు.

## ప్రకృతి వ్యవసాయ సాగు ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన

పాచిపెంట, జూన్ 19, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయం సాగుపై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. ప్రకృతి పరిరక్షణ నేలతల్లి ఆరోగ్యం పెరటి తోటల పెంపకాలపై అవగాహన కలిగి పాఠశాల ఆవరణలో ఈ విధానాలను పాటించి వాటి ఫలితాలను తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని ఆయన అన్నారు. పాచిపెంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్ జానకి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రకృత వ్యవసాయ అవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి జీవవైవిద్యం సెంపొందించే విధంగా రాసాయన ఎరువుల స్థానంలో ఎరువులు అజోల్ల అజలో టక్టర్ బ్లూ గ్రీన్ ఆల్గే అజోస్పైర్లం వంటి జీవన ఎరువులను వినియోగించినట్లయితే భూమి ఆరోగ్యం బాగుపడి పర్యావరణం పరిరక్షణతో పాటుగా జీవ వైవిద్యాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు, ఎన్ఎఫ్ఎఫ్‌లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విదేశీ విద్యగా పేరు మార్పు పట్ల హర్షం



గరివిడి, జూన్ 19, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విదేశీ వద్యను అంబేద్కర్ విదేశీ విద్యగా పేరు మార్చడం పట్ల గరివిడి మండల టీడీపీ కూటమి నాయకులు, దళిత సంఘాల ప్రతి నిధులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు నిర్ణయాన్ని స్వాగతించారు. గతంలో జగనన్న విదేశీ విద్యగా పేరు ఉండటం పట్ల కూటమి, దళిత నాయకులు వ్యతిరేకించారు. కాగా బుధవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహోర్లు అర్పించారు. జగన్మోహన్‌రెడ్డి నుంచి భారత రాజ్యాంగానికి విముక్తి కలిగిందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టీడీపీ అద్యక్షుడు సారిపాక సురేష్‌కుమార్, ప్రదాన కార్యదర్శి మహంతి రమణమూర్తి, రేగాన అప్పలనాయుడు, దళిత నాయకులు చీడి రామకృష్ణ, రేగాన రామారావు తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సికెల్ సెల్ వ్యాధి పట్ల మహిళలకు అవగాహన

గరివిడి, జూన్ 19, ప్రభాతవార్త



సికెల్‌సెల్ వ్యాధికి సంబంధించి వైఎస్సార్ క్రాంతి పదం ఆధ్వర్యంలో మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం మహిళలు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఐకెపి ఏపీఎం లోపింటి పద్మ, ఎస్‌పిఐ ఏపీఎం విజయలక్ష్మి, ఎస్.వి.ఈపి ఏపీఎం పద్మావతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రగతిని సత్యంనాయుడు, మహిళా సంఘ సభ్యులకు సికెల్‌సెల్ వ్యాధి వల్ల కలిగే దుష్పరిణామాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. 40 ఏళ్ళ వయస్సు కలిగిన మహిళలుకి సంక్రమించే ఈ వ్యాధి రక్తంలో హియోగ్లోబిన్‌పై ప్రభావం చూపుతుందని అందుకు మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రక్తకణాలు సంఖ్య తగ్గటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగే పరిస్థితులు ఉత్పన్నమవుతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు నుంచి వారసత్వంగా ఈ వ్యాధి సంక్రమిస్తుందని వారు వివరించారు.

## దేవాడలో రైతులకు వరివిత్తనాలు పంపిణీ

గరివిడి, జూన్ 19, ప్రభాతవార్త



మండలంలోని దేవాడ గ్రామంలో బుధవారం రైతులకు వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల టీడీపీ కార్యదర్శి మాజీ ప్రాదేశిక సభ్యుడు యజ్జిపురపు సత్యం, మాజీ సర్పంచ్ సూరి సత్యం, సర్పంచ్ అప్పలనాయుడు, వ్యవసాయశాఖ అధికారి స్రవంతి రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యం యజ్జిపురపు తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సబ్సిడీ వరి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం రైతు పక్షపాతిగా ఉంటుందన్నారు. కరైతులు ఉత్సాహంగా విత్తనాలు స్వీకరించారు. రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి సంధ్యారాణి



సాలూరు, జూన్ 19, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని బుధవారం ఉదయం స్త్రీ శిశు సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సందర్శించారు. ముందుగా వైద్యులను ఆసుపత్రిలో రోగులను సేవలు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రభుత్వం పేదలకు సక్రమమైన సరైన వైద్యం అందించాలని లక్ష్యంతో ముందుకు వెళుతుందని వైద్యులు సేవే దృక్పథంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఇక్కడికి వచ్చిన రోగులకు వైద్యం అందించిక ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళి వైద్యం చేయించుకోవాలని ఎవరైనా సూచనలు ఇచ్చినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. పార్టీ పట్టణ అధ్యఓఉడు నిమ్మాది చిట్టి, కొణిశి చిన్ని యశోధ, శోభారాణి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

శృంగవరపుకోట, జూన్ 19, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎస్.కోటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలప్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ కేశవరావు, స్కిల్ ఆప్ కోఆర్డినేటర్ డాక్టర జి.వీరన్న సంయుక్తంగా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులకు 18 నుంచి 26 సంత్సరాల ఇంటర్మీడియట్, డిగ్రీ పాసైన యువతీ యువకులు అర్హులని ఈ కోర్సు మూడు నెలలు పాటు ఉంటుందని కోర్సు పూర్తయిన తరువాత ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని కోర్సుల్లో జాయిన్ అవ్వడానికి చివరి తేదీ జూన్ 24అని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9000234642 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

## అన్నా క్యాంటిన్ అంటే వైఎస్సార్ సొంత ఆస్తా...

బొబ్బిలి, జూన్ 19, ప్రభాతవార్త



బొబ్బిలి అన్నా క్యాంటీన్ వైఎస్ఆర్ ప్రభుత్వం సొంత అస్తిలా చూసి గేట్లు కూడా తీయలేదని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినానయన) అధికార్లు, వైఎస్ఆర్ నాయకులు పై విరుచుకు పడ్డారు. గత 725 రోజులుగా అన్నా కా ్యంటిన్ మూత వేసి నాంత నిధులతో అన్నాక్యాంటిన్ నిర్వహిస్తున్నా ఆరుబైయిట, కాలువ దగ్గరే అన్నం తింటున్నా చెలించని హృదయాలు ప్రభుత్వ ఆదేశాలతో నేటు అన్నాకా ్యంటిన్ గేట్లుతీయడం ఆనందంగా ఉందని అన్నారు.కొద్దిరోజుల్లో అన్యాకా ్యంటిన్ మరల అధికారకంగా నిర్వహించబడతాయని అన్నారు.రానున్న రోజులలో అన్నా క్యాంటిన్లు రైతు కా ్యంటిన్లుగా తెరువబడతయని అన్నారు. ఈభనాన్ని 53లక్షతో నిర్మించారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఈక్యాంటిన్ తెరవడానికి పూర్తి ఆదేశాలు వస్తాయిని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీసనర్ రామలక్ష్మి సిబ్బంది , పార్టీనాయకులు పాల్గొన్నారు.

## మంత్రి సంధ్యారాణిని కలిసిన విరేష్ చంద్రదేవ్

కురుపాం, జూన్ 19, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మహిళ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని మర్యాద పూర్వకంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి విరేష్‌చంద్రదేవ్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా విరేశ్‌దేవ్ మంత్రికి సన్మానం చేశారు. ఇరువురు పార్టీ విషయాలను చర్చించారు. ఆయనతో పాటు పలువురు కురుపాం మండల నాయకులు పాల్గొన్నారు.

## నేను బడికి పోతా.. కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

భోగాపురం, జూన్ 19, ప్రభాతవార్త

పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న నేను బడికి పోతా అనే బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ జి.చంద్రకళ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంఈఓలు రమణమూర్తి, చంద్రమౌళి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులతో నేను బడికి పోతా కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ఆరు సంవత్సరాలు నుంచి 14 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న బడిఈడు పిల్లలందరూ వందశాతం పాఠశాలల్లో నమోదయ్యేటట్లు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ నెల 13 ఉంచి వచ్చే నెల జూలై 12 వరకు సమగ్ర శిక్షణా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. దాదాపు నెల రోజుల పాటు జరిగే నేను బడికి పోతా కార్యక్రమం ద్వారా పిల్లలను అధికారులు సమన్వయంతో పాఠశాలలో చేర్పించాలని కోరారు. దీనికి సంబంధించి ఇప్పటికే మండల గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఎంఈఓలు రమణమూరి , చంద్రమౌళి మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యత, పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, ప్రయోజనాలు, విద్యకు సంబందంచిన పథకాలపై అవగాహన కల్పించడం ద్వారా డ్రాపౌట్ రేటును తగ్గించవచ్చనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీడిపివోలు ఎస్తేరు రాణి, అంగన్వాడీ సూపర్‌వైజర్లు గ్రామ విద్యా సహాయకులు సీఆర్ఎంటులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు షాపు యజమానిపై చర్యలేవి...

బొబ్బిలి, జూన్ 19, ప్రభాతవార్త

బొబ్బిలి సుధా జ్యూయలర్స్ కి చెందిన బంగారం 20,5,17లో బంగారం వై అప్పలనాయుడు కొనుగోలు చేసాడు. పోలీసులు అందించిన వివరాలుకు బాడంగి మండలం గొల్లాది గ్రామంనకు చెందిన వృద్ధు రాలు బంటు సూరమ్మ 20.5.17లో బొబ్బిలి సుధా జ్యూవెలరీ షాపు లో అదేగ్రామనికి చెందిన యామల అప్పలనాయుడు బంగారం కొనుగోలు చేయడానికి వెల్లింది.పుస్తులుతాడు కోసం పాతబంగారం తులం ఇవ్వగా కొత్త బంగారం మరోతుం కొనుగోలు చేసింది. కుమారుడుకు తెలియకుండా బీరువాలో దాచింది. నెలరోజుల క్రింతం వేసుకొవాడనికి తీయగా నల్లగా మాడిపోయింది. అనుమానం వచ్చి నాణ్యత పరిశీలించగా నకిలీదని తేలడంతో షాపువద్దకు వెల్లగా నేను ఇచ్చిన బంగారం కాదని అనడంతో బొబ్బిలి పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీనిపై విచారణ చేస్తామని ఎస్సై లోవరాజు తెలియజేసారు.

## కూటమి గెలుపు ప్రజా విజయం

చీపురుపల్లి, జూన్ 19, ప్రభాతవార్త



కూటమి గెలుపు ప్రజా విజయమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు అన్నారు. బుధవారం నాడు జన సేనపార్టీ కార్యాలయంలోని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిలు విసినిగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కల్యాణ్ మొదటిసారిగా ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాద్యతలు చేపట్టడం పట్ల ఆ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో కిమిడి మల్లిక్‌నాయక్ పాల్గొని కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో తొలిసారిగా ఘనమైన విజయాన్ని ఎన్డీఏ కూటమికి ప్రజ అందించారన్నారు. అదేవిధంగా జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ పాలనలో విసిగి వేశారిన ప్రజల జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రాకతో ధైర్యంగా ముందుడుగు వేసి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి గెలిపించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం ,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గడసాంలో వరివిత్తనాలు పంపిణీ

దత్తిరాజేరు, జూన్ 19, ప్రభాతవార్త



మండలంలోని గడసాం శికారుగంజి మరడాం గ్రామాలలో టీడీపీ నాయకులు వైసీపి సర్పంచ్‌లు ఆధ్వర్యంలో బుధవారం రైతుభరోసా కేంద్రాల వద్ద ప్రభుత్వ రాయితీపై అందిస్తున్న వరి విత్తనాల రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల ఉపాధ్యక్షుడు మజ్జి మహేష్ మాట్లాడుతూ రైతులకు కావాల ఇసన విత్తనాలన్నీ ఆర్‌బికే కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేపటి దీపిక, వెంకటరమణ, శంకరరావు, సత్యారావు, విఏఒలు మోహన్ గణపతి రైతులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి పనితీరుపై అసంతృప్తి: ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర

పార్వతీపురం, జూన్ 19, ప్రభాతవార్త



ఏరియా ఆసుపత్రి పనితీరుపై స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర న అసంతృప్తిని వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మాత్తుగా పర్యటించి రికార్డులను, ఆసుపత్రి ఉద్యోగుల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న రోగులను వారి బెడ్ వద్దకు వెళ్ళి స్వయంగా కలిసి ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి ప్రదాన వైద్యురాలు డాక్టర్ వాగ్దేవి సమక్షంలో రికార్డ్సిఇ పరిశీలించారు. విధులకు హాజరైన వైద్యులు అక్కడ ఉన్న హాజరు పట్టికలు సంతకాలు చేయకపోవడానికి గమనించి దానిపై తన అసంతృప్తిని తెలియజేశారు. అలాఏగ ఆసుపత్రి ఉద్యోగుల పనితీరు కూడా సరిగా లేదని రోగులు వారిపై అనేక ఆరోపణ చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ఆసుపత్రి ఉద్యోగులందరూ రోగులపై ప్రేమ, దయ, జాలి, కరణ చూపాలన్నారు. వచ్చేది వర్షకాలం అని రోగాలు వచ్చే అవకాశం ఉన్నందున ఇకనైనా ఉద్యోగులందరూ తమ తీరుని మార్చుకుని బాద్యతగా మెలుగుతారని ఆశిస్తున్నానని అన్నారు.

## ఘనంగా సిరి సహస్ర జన్మదిన వేడుకలు...!

ఇచ్ఛాపురం, జూన్ 19, ప్రభాతవార్త



చిన్న శ్రీను సోల్జర్స్ గౌరవాధ్యక్షురాలు సిరి సహస్ర పుట్టిన రోజు వేడుకలను ఆ సంస్థ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆమె పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకుని సభ్యులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ఉత్తరాంధ్రా కల్పవల్లి, విజయనగరం ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు మూడు వందల మందికి పలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద నిరు పేదలకు అల్పాహారంతో పాటు ప్రేమ సమాజంలోను, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిరు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

పబ్లిక్ నోటీసు
ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి. నెం ABC – CS/006/2015
HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.

ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్తి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్ మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము.

| Sl.No | Applicant Name & Present Address | Description of the Mortgaged Property |
|---|---|---|
| 1 | Sri SOMAYAJULA KISHORE<br>GI no : 73620<br>S/o LATE SOMAYAJULA ANNAJI RAO,<br>Plot no 56 ,T.C Layout ,<br>Ring road , VIZIANAGARAM-535002<br>Ph No: 9494308172/ 9703690715 | The property which is an extent of 1/3rd undivided and unspecified site of 55.66 Sq.yards out of 167 Sq.yards of house site along with 800.25 sft RCC roofed First Floor residential building, R.S.NO:6/47,Plot no :56, Asst No: 1093046207, Situated at Dharmapuri Village and Gram panchayat,Vizianagaram mandal, Vizianagaram Municipal corporation, Vizianagaram District.<br>Value: Rs. 32.69 Lakhs. |
| VIZIANAGARAM<br>Date: 18.06.2024 | | Branch Manager<br>M V N MURTY<br>Cell: 9281029462/8555833588 |

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచి
డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001,
ఫోన్ : 0891-2537792/82, 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియజేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

టు
మెసర్స్ సుప్త మహాలక్ష్మీ స్టీల్స్, విశాఖపట్నం, ప్రొప్రైటర్ : శ్రీ పి కె ఎన్ జగన్నాథం, డి.నెం. 9-5-53/2/1, శివాజిపాలెం, విశాఖపట్నం-530017. కో-ఆబ్లిగెంట్స్/హామీదారు / తనఖాదారు : (2) శ్రీమతి పాలకూరి కన్యాకుమారి, భర్త. పి.సూర్యనారాయణ, డి.నెం. 4-4-11/ఎ, 3వ వీధి, కొత్త అగ్రహారం-535001 విజయనగరం జిల్లా. (3) శ్రీ పి కె ఎన్ జగన్నాథం, తండ్రి పి.సూర్యనారాయణ, ఎస్ నెం. 42/1పి, ఎన్.హెచ్-5 ప్రక్కన, మ్యాట్రిక్స్ ల్యాబ్ జంక్షన్, గైతుల చోడవరం గ్రామం, పూసపాటిరేగ మండలం, విజయనగరం జిల్లా.
డియర్ సార్/మేడమ్
విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద బ్యాంకు బకాయి మొత్తము వసూలు చేయుట కొరకు శ్రీ పాలకూరి కనక నాగ జగన్నాథం గార్లకు చెందిన అస్తులు అమ్మకం.
1. బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దాబాగార్డెన్స్ బ్రాంచి, విశాఖపట్నం సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది. 01-01-2018న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ అస్తులను అధీకృత అధికారి వారు 17-04-2018 న స్వాధీన పరుచుకున్నారు.
2. సెక్యూర్డ్ అస్తులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులు తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన అస్తులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేది మరియు సమయంతో పాటు ఆస్థి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి.
కాబట్టి, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు చెల్లించినచో, ఆస్థి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు మరియు సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ అస్తిని మీరు విడిపించుకోవచ్చును.
స్థిరాస్తి వివరాలు : విజయనగరం జిల్లా, చోడమ్మ అగ్రహారం పంచాయితీ, పూసపాటిరేగ గైతుల చోడవరం గ్రామం, మ్యాట్రిక్స్ ల్యాబ్ జంక్షన్ దగ్గర, ఎన్.హెచ్-5 ప్రక్కన, సర్వే నెం. 42/1 వద్ద ఎకరా 3.06 (నివేదిక ప్రకారం వాస్తవంగా ఎకరా 2.03 సెంట్లు) భూమి శ్రీ పాలకూరి కనక నాగ జగన్నాథం, ప్రొప్రైటర్ : మెసర్స్ సుప్త మహాలక్ష్మీ స్టీల్స్, విశాఖపట్నం వారికి చెందినది.
(క్రయదస్తావేజు నెం. 8843/2015, తేది. 13-11-2015లో పేర్కొన్న విధంగా ఆస్థి వివరణ)
తేది. 10-06-2024
ప్రదేశం : విశాఖపట్నం
అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచి
డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001,
ఫోన్ : 0891-2537792/82, 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియజేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

టు
(1) మెసర్స్ శ్రీ అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్, ప్రొప్రయిటర్ శ్రీ ద్వారంపూడి సాయిష్ రెడ్డి, కుకేవర్ మానుఫ్యాక్చరింగ్, ఎస్ నెం. 90/1, 93/1, రాంపురం, పెందుర్తి, విశాఖపట్నం. (2) శ్రీమతి లక్ష్మి భాయి ద్వారంపూడి, భర్త లేటు సత్యనారాయణ రెడ్డి, ఫ్లాట్ నెం. 102, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి అపార్ట్‌మెంట్, వాయుపుత్ర లేఅవుట్, బక్కన్నపాలెం, మధురవాడ, విశాఖపట్నం.
డియర్ సార్/మేడమ్
విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద బ్యాంకు బకాయి మొత్తము వసూలు చేయుట కొరకు శ్రీ ద్వారంపూడి సాయిష్ రెడ్డి గార్లకు చెందిన అస్తులు అమ్మకం.
1. బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దాబాగార్డెన్స్ బ్రాంచి, విశాఖపట్నం సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది. 02-07-2018న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ అస్తులను అధీకృత అధికారి వారు 06-12-2018 న స్వాధీన పరుచుకున్నారు.
2. సెక్యూర్డ్ అస్తులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులు తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన అస్తులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేది మరియు సమయంతో పాటు ఆస్థి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి.
కాబట్టి, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు చెల్లించినచో, ఆస్థి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు మరియు సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ అస్తిని మీరు విడిపించుకోవచ్చును.
స్థిరాస్తి వివరాలు : ఐటమ్ నెం. 1 : ఆస్తి నెం. 1 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 533 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : సెక్యూర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ కంపెనీకు చెందిన ఖాళీ స్థలం, పడమర : ప్లాట్ నెం.534, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 542.
ఆస్తి నెం. 2 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 534 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 533, పడమర : ప్లాట్ నెం.535, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 541.
ఆస్తి నెం. 3 :విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 538 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 539, పడమర : లే అవుట్ రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం. 537, దక్షిణం : లే అవుట్ రోడ్డు.
ఆస్తి నెం. 4 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 541 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 542, పడమర : ప్లాట్ నెం. 540, ఉత్తరం : ప్లాట్ నెం. 534, దక్షిణం : లే అవుట్ రోడ్డు.
ఐటమ్ నెం. 2 :
ఆస్తి నెం. 5 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 543 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : సెక్యూర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ కంపెనీకు చెందిన ఖాళీ స్థలం, పడమర : ప్లాట్ నెం. 544, ఉత్తరం : లే అవుట్ రోడ్డు. దక్షిణం : ప్లాట్ నెం. 556.
ఆస్తి నెం. 6 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 544 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 543 పడమర : ప్లాట్ నెం. 545, ఉత్తరం : లే అవుట్ రోడ్డు. దక్షిణం : ప్లాట్ నెం. 555.
ఆస్తి నెం. 7 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 545 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 544, పడమర : ప్లాట్ నెం. 546, ఉత్తరం : లే అవుట్ రోడ్డు. దక్షిణం : ప్లాట్ నెం. 554.
ఆస్తి నెం. 8 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 553 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 554, పడమర : ప్లాట్ నెం. 552, ఉత్తరం : ప్లాట్ నెం. 546, దక్షిణం : లే అవుట్ రోడ్డు.
ఆస్తి నెం. 9 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 554 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 555, పడమర : ప్లాట్ నెం. 553, ఉత్తరం : ప్లాట్ నెం. 545, దక్షిణం : లే అవుట్ రోడ్డు.
ఆస్తి నెం. 10 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 555 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 556, పడమర : ప్లాట్ నెం. 554, ఉత్తరం : ప్లాట్ నెం. 544, దక్షిణం : లే అవుట్ రోడ్డు.
ఆస్తి నెం. 11 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 559 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 558, పడమర : ప్లాట్ నెం. 560, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 570.
ఆస్తి నెం. 12 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 560 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 559, పడమర : ప్లాట్ నెం. 561, ఉత్తరం : లే అవుట్‌రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 569.
ఆస్తి నెం. 13 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 571 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 572, పడమర : ప్లాట్ నెం. 570, ఉత్తరం : ప్లాట్ నెం. 558, దక్షిణం : లేఅవుట్‌రోడ్డు.
ఆస్తి నెం. 14 : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ప్లాట్ నెం. 572 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం హద్దులు : తూర్పు : సెక్యూర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ కంపెనీకు చెందిన ఖాళీ స్థలం, పడమర : ప్లాట్ నెం. 571, ఉత్తరం : ప్లాట్ నెం. 557, దక్షిణం : లే అవుట్‌రోడ్డు.
తేది. : 10-06-2024
ప్రదేశం : విశాఖపట్నం
అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

## బోద్దాంలో పరస్పర దాడులు

### గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితుల మధ్య పోలీస్ పికెటింగ్



రాజాం, జూన్ 19, ప్రభాతవార్త

రాజాం నియోజకవర్గంలోని ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసిన కోండ్రు మురళీమోహన్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో రాజాం మండలం బోద్దాం గ్రామంలో తెదేపా కార్యకర్తలు అమ్మ వారికి మొక్కులు చెల్లించుకుంటున్న తరుణంలో అదే గ్రామానికి చెందిన కొందరు వైసీపీ ఆకతాయి కార్యకర్తలు తెదేపా కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నంలో ఇరువర్గాల మధ్య కొట్లాటకు దారి తీసింది. ఇది తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ పికెటింగ్ నిర్వహిస్తున్నారు. దీనిపై స్థానిక ఎస్సై వై.రవికిరణ్‌ను వివరణ కోరగా కొట్లాటకు దారి తీసిన సంఘటన వాస్తవమేనని కొట్లాటకు పాల్పడిన ఇరువర్గాల వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కిరాణా, ఇతర నిత్యావసర ఉత్పత్తులు వేగవంతమైన డెలివరీకి ప్రణాళికలు

టెక్కలి, జూన్ 19, ప్రభాతవార్త

పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్ బాస్కెట్ కిరణా సరుకుల సర్వీస్ అమెజాన్ ఫ్రెష్ 130కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. అమెజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరాం మాట్లాడుతూ అమెజాన్ ఫ్రెస్ సెల్లర్స్ పండ్లు, కూరగాయలను 11వేలుకు పైగా రైతుల నుంచి సేకరిస్తారన్నారు. 4 స్టెప్ నాణ్యతా తనిఖీ ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్‌పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్‌ను రూపొందిస్తున్నప్పుడు అమెజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుంచి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమెజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్‌ను పునః రూపు దిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తామన్నారు.

## వైసీపీ కార్యకర్తలపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదు : మాజీ ఎంపీ బెల్లాన

రాజాం, జూన్ 19, ప్రభాతవార్త



రాజాం మండలం బోద్దాం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త, రాజాం సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఆగిరెడ్డి వీరాస్వామి మంగళవారం సాయంత్రం రోడ్డుపై నడిచి వెళ్తున్న సమయంలో అగంతకులు తెచ్చుకున్న కర్రలతో దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, రాజాం వైసీపీ ఇన్‌చార్జ్ తలే రాజేష్ బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బెల్లాన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన కార్యకర్తలపై దాడులకు పాల్పడుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో తెలుస్తుందన్నారు. రాజకీయ నాయకులు గెలుపోటములు సహజం కాని ఇలాంటి దాడులకు చోటు లేదు. తక్షణమే పోలీసు ఉన్నతాధికారులు దాడి ఘటనపై దర్యాప్తు జరిపి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని వైఎస్సార్‌సీపీ మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలే రాజేష్, పాలవలస శ్రీనివాసరావు, కార్యకర్తలు డిమాండ్ చేశారు.

## పవన్‌కళ్యాణ్‌కు అభినందనలు తెలిపిన జనసేన నాయకులు



వీరఘట్టం, జూన్ 19, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రూరల్ వాటర్ సప్లయ్ శాఖ అటవీ పర్యావరణ సైన్స్ అండ్ డెవలప్‌మెంట్ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బి.పి.నాయుడు మరియు సంయుక్త కార్యదర్శి పాలకొండ నియోజకవర్గం జనసేన జానీలు కలిసి విజయవాడ క్యాంపు కార్యాలయంలో కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పవన్‌కళ్యాణ్ శ్రమ, అభిమానుల కల, ప్రజల కోరిక తీరే సమయం ఈ రోజు ఆసన్నమైందని వారన్నారు. పవన్ కళ్యాణ్ సీఎం కావాలని అనే కోట్లాది మంది జనసైనికుల కల నెరవేరబోతున్న రోజు ఇదేనని సేనాని ద్వారా రేపటి రాబోయే మార్పుకి బాధ్యతలు అప్పచెబుతున్న రోజు ఈ రోజేనని వారు చెబుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి జనసేనాని పవన్‌కళ్యాణ్ పైన నమ్మకం, విశ్వాసం పూర్తిగా ప్రజలకు ఉందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఉద్యానవన శాఖపై దృష్టి సారించండి



వీరఘట్టం, జూన్ 19, ప్రభాతవార్త

రానున్న వర్షాకాలం దృష్ట్యా ఉద్యానవన శాఖపై దృష్టి సారించాలని ఏపీడి జి.శ్రీహరి అన్నారు. బుధవారం స్థానిక ఉపాధి పథకం కార్యాలయంలో ఎంపీడీఓ ఎం.వి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని 44 ఎకరాల్లో జీడి మొక్కలు ఆరు ఎకరాల్లో మామిడి మొక్కలు నాటే విధంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన అన్నారు. అలాగే ప్రహరీగోడ ఉన్న ప్రతి పాఠశాలలో కనీసం 50 మొక్కలు నాటి తీరాలని అదే విధంగా మండలంలో 100 నీటి గుంతలు గుర్తించి అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ నెల 21వ తేదీన ఇంటర్నేషనల్ యోగాడే సందర్భంగా అమృత్ సరోవర్ సైట్‌లో ఉపాధి కూలీలకు యోగాపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.సత్యమునాయుడు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ

కోటబొమ్మాళి, జూన్ 19, ప్రభాతవార్త



మండలంలో గల నిమ్మాడ గ్రామంలో ఖరీఫ్‌లో రైతులు సాగు చేసేందుకు వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ పీఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ కింజరాపు లలితకుమారి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు కావల్సిన వరి విత్తనాలను సబ్సిడీపై అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వి.తిరుమలరావు మాట్లాడుతూ రైతులకు కావల్సిన ఎంటాయు 214, స్వర్ణ, సాంబ, ఎంటాయు 1061, ఎంటికు 1221 రకాల విత్తనాలు గ్రామస్థాయిలో రైతులకు అందజేయడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, వ్యవసాయ సహాయకులు ఎస్.శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

## భారత్ గౌరవ యాత్ర టూరిస్ట్ రైలు సద్వినియోగం చేసుకోవాలి

### రీజనల్ మేనేజర్ డా.క్రాంతి పి.సావర్కర్

ఆముదాలవలస, జూన్ 19, ప్రభాతవార్త



భారత్ గౌరవ యాత్ర టూరిస్ట్ రైలును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఐఆర్‌సిటిసి రీజనల్ మేనేజర్ క్రాంతి పి సావర్కర్ అన్నారు. బుధవారం స్థానిక స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ అయోధ్య నుంచి కాశీ పుణ్యక్షేత్రాలు గురువాయు టూరిస్ట్ ట్రైన్ 9-7-24 న బయలుదేరి 17-7-24న తిరిగి వస్తుందని వివరించారు. ఒక్కొక్కరికి 16వేల 525 రూపాయలు ప్యాకేజీగా నిర్ణయించామని అన్నారు. ఈ యాత్ర 9 రాత్రులు, పది రోజులుగా ఉంటుందని వివరించారు. పూర్తి ఖర్చులు ఐఆర్‌సిటిసి భరిస్తుందని వివరించారు. అంతేకాకుండా స్పెషల్ ఎయిర్ ప్యాకేజ్ యాత్ర లెహెలడక్ ప్యాకేజ్ ఆరు రాత్రులు ఏడు రోజులు మొత్తానికి 57660 అవుతుందని తెలిపారు. మెగాకాల్ థాయిలాండ్ 5 రాత్రులు ఆరు రోజులు నిమిత్తం రూ.57,815 ఒక్కొక్కరికి ఖర్చవుతుందని వివరించారు. ఈ ప్రయాణ ఖర్చులు నిమిత్తం ఎకామిడేషన్, ఖర్చులు బ్రేక్‌ఫాస్ట్, డిన్నర్ మొత్తం ఖర్చులు ఐఆర్‌సిటీసీ భరిస్తుందని తెలిపారు. బయలుదేరిన నుంచి వచ్చినంత వరకు ఐఆర్‌సిటీసీ బాధ్యత అని అన్నారు. ప్రతి టూరుకు ఒక గైడ్ ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని యాత్రికుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం ఐఆర్‌సిటిసి 8287932203 నెంబర్‌కు సంప్రదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కమర్షియల్ అధికారి తాప, సంఘ మిత్ర రామిల్, స్టేషన్ మేనేజర్ మొదలవలస రవి, ఐఆర్‌టిసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ మృతి



శ్రీకాకుళం, జూన్ 19, ప్రభాతవార్త

టెక్కలి మండలం అక్కవరం గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని వేగంగా వచ్చిన మరో లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ కేబిన్‌లో డ్రైవర్, క్లీనర్ తీవ్ర గాయాలతో చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు హైవే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్రేన్ సహాయంతో అతికష్టం మీద మృతదేహాలను బయటకు తీశారు.

## రైతులందరికీ వరి విత్తనాలు పంపిణీ : మండల టీడీపీ నాయకుడు తమ్మినేని

ఆముదాలవలస, జూన్ 19, ప్రభాతవార్త



రైతులందరికీ సకాలంలో విత్తనాలు అందించడం ప్రభుత్వ ధ్యేయమని మండల టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కొర్లకోట గ్రామంలో విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులకు కావల్సిన విత్తనాలన్నీ రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ప్రైవేటు దుకాణంలో కొనుగోలుచేయవద్దని ప్రభుత్వం ప్రకటించిన ధరలకే ఆర్‌బికేలో దొరుకుతాయని అన్నారు. రైతులకు కావల్సిన ఎరువులు, పురుగుమందులు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసమే టీడీపీ ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని విద్యాసాగర్, నూకరాజు, సనపల ఢిల్లేశ్వరరావు, అప్పలనాయుడు, అన్నెపు భాస్కరరావు, సనపల చెల్లమ్మనాయుడు, వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు పాల్గొన్నారు. అంతకు ముందు నెల్లిపర్తి గ్రామంలో విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శెట్టి పద్మ, శెట్టి నర్సింగరావు, మామిడి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేస్తాం : పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

శ్రీకాకుళం, జూన్ 19, ప్రభాతవార్త



ఖరీఫ్ సీజన్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు న్యాయం చేస్తామని, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. చినబడాం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆమె రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి రైతుకు ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలు, ఎరువులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రైతులకు సేవలు అందించేందుకు అధికారులతో పాటు తాను కూడా సిద్ధంగా ఉన్నానని చెప్పారు. నియోజకవర్గంలో 3163 క్వింటాలు విత్తనాలు వచ్చాయని, మందస మండలం సబ్‌ప్లాన్ మండలంగా ఎంపిక కావడంతో గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై 560 క్వింటాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని గిరిజనులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, పి.విఠల్‌రావు, లోడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వా హేంబాబు చౌదరి, గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, దువ్వాడ శ్రీకాంత్, సూరాడ మోహనరావు, పుచ్చ ఈశ్వరరావు, కుత్తుం లక్ష్మణ్‌కుమార్, టి.గంగారాం, వ్యవసాయశాఖ ఎడిఎ ఎల్ మధుసూదనరావు, ఎఓలు పోలారావు, నాగరాజు, ఎఈఓ పాపారావు, టీడీపీ నాయకులు రైతులు, వ్యవసాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గం ద్వారా ఎక్కువ కేసులు పరిష్కారానికి కృషి చేయాలి

### జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత



కోటబొమ్మాళి, జూన్ 19, ప్రభాతవార్త

ఈ నెల 29వ తేదీన జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్ ప్రసన్నలత అన్నారు. బుధవారం కోర్టు ఆవరణలో ఆమె న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 29న జగరబోయే జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు ముందుగానే గుర్తించి రాజీ చేయాలని, ప్రీలోక్‌అదాలత్‌లు రోజు చేస్తున్నామని ముందుగాఆనే రాజీ పడే కేసులను గుర్తించి పార్టీలను రప్పించి కేసులు రాజీ చేసుకుని ఎక్కువ సంఖ్యలో సివిల్, క్రిమినల్ అదే విధంగా భార్యభర్తల కేసులు అన్ని రకాల కేసులు రాజీ చేసుకుని జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని న్యాయవాదులను కోరారు. ఈకార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసరావు, కార్యదర్శి తిరుమలరావు, సీనియర్ న్యాయవాదులు నరసింహమూర్తి, ఏజీపీ సంపత్‌రావు, తిరుపతి, బి.ధర్మారావు, వై.వెంకటరావు, సంపత్‌రావు, శ్రీధర్‌రాజు, ఎస్.అప్పలనాయుడు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

సంతబొమ్మాళి, జూన్ 19, ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు బుధవారం పంపిణీ చేశారు. సంతబొమ్మాళి పంచాయతీ అభివృద్ధి కమిటీ సభ్యులు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఈ పుస్తకాలు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో కూచెట్టి కాంతారావు, చల్ల జగ్గారావు, అల్లు రమేష్‌కుమార్, తంగి భాస్కరరావు, పప్పు కృష్ణారావు, విద్యాకమిటీ చైర్మన్ అల్లు భాస్కరరావు, హెచ్‌ఎం అంగూరు రామారావు ఉపాధ్యాయులు ఎల్.వి.రమణ, కానూరు ఆనందరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ

సంతబొమ్మాళి, జూన్ 19, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడ, మేఘవరం రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు తెదేపా నాయకులు, అధికారులు బుధవారం విత్తనాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం రూ.1050ల విత్తనాల బస్తా ప్రభుత్వం సబ్సిడీపై రూ.746లకు పంపిణీ చేస్తుందని అధికారులు రైతులకు వివరించారు. ప్రస్తుతం పంచాయతీ పరిధిలో రైతులకు అందజేసేందుకు విత్తనాలు నిల్వ ఉన్నాయని రైతులు వినియోగించుకోవాలని ఆర్‌బికె అధికారి మృదుల సుప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి, టీడీపీ యువ నాయకులు శాంతి స్వరూప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కర్రి విష్ణుమూర్తి, సూరాడ ధనరాజు, వాడరేవు కృష్ణ, తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఇచ్ఛాపురంలో ఈదురుగాలుల భీభత్సం

ఇచ్ఛాపురం, జూన్ 19, ప్రభాతవార్త

ఇచ్ఛాపురం పట్టణ పరిధిలో మంగళవారం అర్ధరాత్రి ఈదురు గాలులు భీభత్సం సృష్టించాయి. సుమారు గంటన్నర పాటు ఉరుములు, మెరుపులు, పిడుగులతో భారీ ఈదురుగాలులు సంభవించాయి. ప్రజలను భయబ్రాంతులకు గురి చేశాయి. సుమారు 11 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆటోపై చెట్టుపడి ఆటో ధ్వంసమైంది. ఫకీరుపేటలో చెట్లు పడి డాక్టర్ ఉలాల శేషుయాదవ్‌కు చెందిన కారు స్వల్పంగా ధ్వంసమైంది. పక్కనే మరో స్కూటీపై చెట్టు ఒరగడంతో స్కూటీ పూర్తిగా దెబ్బ తింది. గత కొద్ది రోజులుగా విద్యుత్ సమస్య ఇచ్ఛాపురం వాసులను పట్టి పీడిస్తోంది. ఎట్టకేలకు మంగళవారం రాత్రి పునరుద్ధరించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్న లోపే గాలి వాన భీభత్సం రూపంలో మరోసారి కరెంటు కోత ఏర్పడింది. బుధవారం రాత్రి కరెంటు పునరుద్ధరణ కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కేవలం ఎఎస్‌పేట ఫీడర్ మాత్రమే విద్యుత్ పునరుద్ధరించగలిగారు. పట్టణ ఫీడర్ రూరల్ ఫీడర్‌లో కరెంటు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.



# శ్రీకాకుళం వార్త



## యువత రక్తదానంకు ముందుకు రావాలి : ఎండీ పద్మ



రేగిడి, జూన్ 19, ప్రభాతవార్త

జిల్లాలో రక్త నిల్వలు నిండుకున్నాయని, యువత రక్తదానానికి ముందుకు రావాలని శ్రీవిజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ దూబ పద్మ, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన అధ్యక్షులు పిసని చంద్రమోహన్, మామిడి ఆనందరావు యూపీ రాజు, గర్భాన సత్తిబాబు అన్నారు. ఈమేరకు బుధవారం శ్రీవిజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఉంగరాడమెట్ట జూట్‌మిల్లు ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానంతో మరొకరికి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ఇప్పటికే జిల్లాలో రక్త నిల్వలు లేక ఎంతో మంది అభాగ్యులు ప్రాణాలు వదిలారని అన్నారు. యువత ఎక్కువ మంది రక్తదానం చేయాలని కోరారు. జనసేన అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్‌కళ్యాణ్ పదవీబాధ్యతలు చేపట్టినందుకు రక్తదానం చేస్తున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పేదవాడే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించాలన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్దసంఖ్యలో యువత పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలకు సీల్డ్, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవిజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజర్ ధర్మ, రేగిడి మండల జనసేన అధ్యక్షులు రెడ్డి బాలకృష్ణ, గొర్లె గోవిందరావు, ఆటో జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ఇచ్ఛాపురం, జూన్ 19, ప్రభాతవార్త



ఎఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ అలీంఖాన్ ఆధ్వర్యంలో గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అజిత్‌కుమార్‌రెడ్డి, ధర్మ, ముకింద, గోపి, పాల్గొన్నారు.



## కర్ణాటక యూనివర్సిటీనకు ఇచ్ఛాపురం విద్యార్థిని ఎంపిక

ఇచ్ఛాపురం, జూన్ 19, ప్రభాతవార్త

స్థానిక రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఎస్సీ చదివిన బెహరా కుసుమ అనే విద్యార్థిని కర్ణాటక కేంద్ర విశ్వవిద్యాలయంకు ఎంపికైంది. ఎంఎస్‌సి (మ్యాథ్స్)నకు కర్ణాటకతో పాటు ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్శిటీ కూడా ఎంపికైంది. కుసుమబెహరా ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ రొబిన్ కుమార్‌పాడి, గణిత అధ్యాపకులు దుర్యోధన దొళాయి, శ్రీనివాసరావు, శివకుమార్, సంతోష్‌కుమార్ నగేష్, తిరుపతి, నిత్యానంద పట్నాయక్‌లు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

కోటబొమ్మాళి, జూన్ 19, ప్రభాతవార్త



మండలంలోని బాలుర, బాలికల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం పాఠ్యపుస్తకాలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు పంపిణీ చేశారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చు కోవాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్టేట్ బ్యాంక్ నందు రక్తదాన శిబిరం

కంచిలి, జూన్ 19, ప్రభాతవార్త

స్టేట్‌బ్యాంక్ యూనియన్ దినోత్సవం, తారకనాథ్ వర్ధంతి సందర్భంగా 20వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు కంచిలి స్టేట్‌బ్యాంక్‌లో రక్తదాన శిబిరం నిర్వహించబడుతుందని, అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కంచిలి యూనిట్ సభ్యులు కోరారు.

## నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు : ఎస్సై కళాధర్ హెచ్చరిక



వీరఘట్టం, జూన్ 19, ప్రభాతవార్త

ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపితే చర్యలు తప్పవని స్థానిక ఎస్సై జి.కళాధర్ హెచ్చరించారు. బుధవారం ఎం.రాజపురం జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన పత్రాలు అన్ని తప్పనిసరిగా తమ వెంట ఉంచుకోవాలని ఆయన సూచించారు. అలాగే ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని కారును డ్రైవ్ చేసేటప్పుడు తప్పకుండా సీట్ బెల్ట్‌ను ధరించాలని ఆయన అన్నారు. అలాగే మీతిమీరిన స్పీడుతో వాహనాలను నడిపినా, మద్యం సేవించి డ్రైవ్ చేసినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అదే విధంగా మైనర్ వయసు కలిగిన పిల్లలకు వాహనాలు ఇచ్చే యజమానిపైన నడిపే వారిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కళాధర్ స్పష్టం చేశారు.

## తీర ప్రాంత గ్రామాల్లో అశ్లీల నృత్యాలు

### లింగూడు, గంటపేట రికార్డు డ్యాన్సు జోరు

సంతబొమ్మాళి, జూన్ 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని కె.లింగూడు, గుంటపేట గ్రామాలలో సభ్య సమాజం తలదించుకునేలా గత రాత్రి మహిళలతో అశ్లీల నృత్యాలు ప్రదర్శన జరిగింది. గ్రామదేవత పండుగలు పేరుతోపై రెండు గ్రామాల్లో మహిళలతో రికార్డింగ్ డాన్సులు గ్రామస్తులు నిర్వహించారు. ప్రభుత్వం మహిళలతో సాంఘిక నాటకాలు, డ్యాన్సులు నిషేదించినప్పటికీ కొన్ని చోట్ల పోలీసుల కళ్లు గప్పి వీటి ప్రదర్శన తీర ప్రాంత గ్రామాల్లో విచ్చలవిడిగా జరుగుతుంది. ఈ ప్రదర్శనలో గ్రామస్తులు అనుమతితో మహిళలు మరి బరి తెగించి అత్యంత జిగుస్సాకరంగా ఓపెన్‌టాప్ డ్యాన్స్ చేయడం మహిళా లోకానికే సిగ్గుచేటు. ఇలా గ్రామాల్లో మహిళలు, పిల్లలు, విద్యార్థులు గ్రామ పెద్దలు ఒకే చోట ఉండి ఇలాంటి ప్రదర్శన చేయిస్తే భవిష్యత్తు తరాలకు ఎటువంటి మెసెజ్ వెళ్తుందోనన్న ఆలోచన చేయాలని పలువురు కోరుతున్నారు. ఇదంతా పోలీసుల కనుసన్నల్లో జరిగిందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఇటువంటి ప్రదర్శన జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థులకు విద్యా కానుక కిట్లు పంపిణీ



ఆముదాలవలస, జూన్ 19, ప్రభాతవార్త

పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితంగా విద్యా కానుక కిట్లు పంపిణీ చేయనున్నట్లు మండల టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కలివరం గ్రామంలో విద్యాకానుక కిట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. టీడీపీ హయాంలో విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉన్నత చదువులు చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# న్యూజిలాండ్ కెప్టెన్సీకి విలియమ్సన్ గుడ్ బై



**ఢిల్లీ:** న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. సెంట్రల్ కాంట్రాక్ట్ నుండి తప్పుకున్నట్లు ప్రకటించాడు. ఏడాది కాలానికి అంటే 2024-25 గాను తాను బ్లాక్ కాప్స్‌కు దూరంగా ఉండనున్నట్లు స్పష్టం చేశాడు. అదే విధంగా పరిమిత ఓవర్ల క్రికెట్ కెప్టెన్సీకి వీడ్కోలు పలుకుతున్నట్లు తెలిపాడు. న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు ఈ విషయాన్ని ధృవీకరించింది. దీనిపై స్పందిస్తూ విలియమ్సన్ నిర్ణయాన్ని తాము గౌరవిస్తున్నామని పేర్కొంది. సెంట్రల్ కాంట్రాక్ట్ నుండి తప్పుకున్నా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లకు మాత్రం అందుబాటులోనే ఉంటానని అతడు చెప్పినట్లు వెల్లడించింది. తమ అత్యుత్తమ బ్యాటర్‌కు ఈ వెసులుబాటు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. కాగా ప్రస్తుత టీ 20 ప్రంచ కప్-2024లో న్యూజిలాండ్ చేదు అనుభవం ఎదుర్కొంది. గ్రూప్ దశలో 4 మ్యాచ్‌లకు గాను 2 మాత్రమే విజలియమ్సన్ టీమ్ గెలిచింది. సూపర్-8 స్టేజ్‌కు కూడా చేరకుండానే వరల్డ్ కప్ టోర్నీ నుండి నిష్క్రమించింది.

ఈ నేపథ్యంలో కెప్టెన్ విలియమ్సన్ టీ 20 కెరీర్‌పై నీలి నీడలు కమ్ముకోగా, ఇప్పట్లో రిటైర్ కాబోనని మాత్రం చెప్పాడు. అయితే అనూహ్యంగా సెంట్రల్ కాంట్రాక్ట్ నుండి వైదొలగుతున్నట్లు ప్రకటించాడు. ఇందుకు విదేశీ లీగ్ (టీ20)లలో అవకాశాలు అందిపుచ్చుకోవడం, కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేన్ విలియమ్సన్ కివీస్ బోర్డుకు వెల్లడించాడు. సుదీర్ఘకాలం పాటు న్యూజిలాండ్‌కు సేవలు అదించే క్రమంలో తన కెరీర్‌ను పొడిగించుకునేందుకే ఈ ఏడాది కాలం పాటు దూరంగా ఉండనున్నట్లు వివరించాడు.



# రెండో వన్డేలోనూ భారత్ విక్టరీ

## ఉత్కంఠ పోరులో పోటా పోటీగా శతకాలు

## భారీ లక్ష్య ఛేదనలో 5 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి

## విరుచుకుపడుతున్న టీమిండియా మహిళలు

**ఢిల్లీ:** స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మహిళల వన్డే సిరీస్‌లో టీమిండియా బ్యాటర్లు విరుచుకుపడుతున్నారు. దీనికి తగినట్లుగా దక్షిణాఫ్రికా బ్యాటర్లు కూడా అదే రేంజ్‌లో ఎదుర్కొన్నారు. అయితే భారీ లక్ష్య ఛేదనలో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 321 పరుగులు చేసి 5 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమిపాలైంది. భారత్, దక్షిణాఫ్రికా బ్యాటర్లు విరుచుకుపడుతూ ఒకరిపై ఒకరు పోటా పోటీగా శతకాలతో చెలరేగిపోయారు. దీంతో ఇరు జట్ల మధ్య ఉత్కంఠ పోరు జరిగినా చివరకు రెండో వన్డేలో 5 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. టీమిండియా నిర్ణీత 50ఓవర్లలో 3వికెట్ల నష్టానికి326 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు దక్షిణాఫ్రికా చివరి వరకూ అలుపెరగని పోరాటం చేసినా ఫలితం దక్కలేదు. బెంగుళూరులో బుధవారం జరిగిన రెండో వన్డేలో తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియా బ్యాటర్లు పట్టపగ్గాలు లేకుండా విధ్వంసం సృష్టించారు. భారత్ ఇన్నింగ్స్‌లో మంధన, హర్మన్ సెంచరీలతో విజృంభించగా, షఫాలీ వర్మ, దయాలన్ హేమలత, రిచా ఘోష్ ఓ మోస్తరు స్కోరు చేశారు. ముఖ్యంగా వైస్ కెప్టెన్ స్మృతి మంధన, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పట్టపగ్గాలు లేకుండా ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ఈ సిరీస్‌లో భాగంగా తొలి వన్డేలో 127 బంతుల్లో 117 పరుగులు, 12 ఫక్షర్లు, సిక్సన్ సాధించిన మంధన రెండో వన్డేలోనూ శతకొట్టింది. 120 బంతుల్లో 136 పరుగులు, 18 ఫోర్లు, 2 సిక్సులు చేసి తన సత్తా చూపించింది. ఈ మ్యాచలో మంధన మెరుపు శతకంతో విరుచుకుపడితే హర్మన్‌ప్రత్ కౌర్ సుడిగాలి చెంచరీతో అలరించింది. 88 బంతుల్లో 103 పరగులు, 9ఫోర్లు, 3 సిక్స్‌లతో నాట్‌గా నిలిచింది. ఇక షఫాలీ వర్మ 38 బంతుల్లో 20 పరుగులు, 3 ఫోర్లు, దయాలన్ హేమలత 41 బంతుల్లో 24 పరుగులు, 1 ఫోరు, 2 సిక్స్‌లు, రిచా ఘోష్ 13 బంతుల్లో 25 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్ చేసి నాటౌట్‌గా నిలిచింది. దీంతో 3 వికెట్ల నష్టానికి 50 ఓవర్లలో 325 పరుగుల భారీ లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా ముందుంచింది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా బ్యాటర్లు లూరా వల్వార్డ్ 135 బంతుల్లో 135 పరుగులు, 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో నాటౌట్‌గా సత్తా చాటింది, మరో బ్యాటర్ మార్జినే కాప్ 94 బంతుల్లో 114 పరుగులు, 11 ఫోర్లు, 3 సిక్స్‌లతో టీమిండియా బౌలర్లను పటిష్టంగా ఎదుర్కొన్నారు. వీరితో పాటు నదీని డి కెర్లాక్ 22 బంతుల్లో 28 పరుగులు, అన్నెక్ బోష్క 23 బంతుల్లో 18 పరుగులు చేసి జట్టు స్కోరు పెంచేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. టీమిండియా బౌలర్లు అరుంధతీరెడ్డి, దీప్తి శర్మ, మంధన తలా ఒక వికెట్, పూజా వస్త్రాకర్ 2 వికెట్లు పడగొట్టారు. దీంతో 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 321 పరుగులతో దక్షిణాఫ్రికా పరాజయం చెందింది.




## పావో నుర్మీ గేమ్స్‌లో..

# నీరజ్ చోప్రాకు స్వర్ణం

**ఢిల్లీ:** పావో నుర్మీ గేమ్స్‌లో ప్రపంచ, ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రా స్వర్ణ పతకాన్ని దక్కించుకున్నాడు. దీంతో ఈ సీజన్‌లో తన జోరును కొనసాగిస్తూ ఇప్పుడు మూడో పతకాన్ని సాధించడం విశేషం. ఫిన్‌లాండ్‌లోని టర్కులో జరిగిన పావో నుర్మీ గేమ్స్‌లో భారత్ స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా జావెలిన్‌ను 85.97 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానాన్ని సంపాదించి విజేతగా నిలిచాడు. ఇక ఫిన్‌లాండ్‌కు చెందిన టోనీ కెరనెన్ 84.19 మీటర్ల దూరం విసిరి రెండో స్థానంలో రజతాన్ని నెగ్గగా, ఫిన్‌లాండ్‌కే చెందిన ఒలివెర్ హెలాండర్ 83.96 మీటర్ల దూరం విసిరి మూడో స్థానం కింద కాంస్య పతకాన్ని సంపాదించాడు.

ఇక గ్రెనెడాకు చెందిన, రెండుసార్లు ప్రంచఛాంపియన్ అండర్సన్ పీటర్స్ 82.58 మీటర్ల దూరం విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ ఏడాది నీరజ్ దోహా డైమండ్ లీగ్ మీట్‌లో రెండో స్థానాన్ని పొందగా, భువనేశ్వర్‌లో జరిగిన ఫెడరేషన్ కప్ మీట్‌లో పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు.

# టీమిండియా 'హెచ్ కోచ్'పై ఉత్కంఠ!

## అడ్వైజరీ కమిటీ ఇంటర్వ్యూకు గంభీర్, రామన్

## కమిటీ సిఫార్సు మేరకు బిసిసిఐ నిర్ణయం

**ఢిల్లీ:** భారత్ మాజీ ఓపెనర్లు గౌతమ్ గంభీర్, డబ్ల్యూవీ రామన్‌లు టీమిండియా హెడ్ కోచ్ పదవి కోసం క్రికెట్ అడ్వైజరీ కమిటీ (సీఏసీ) ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఆన్ లైన్ వేదికగా అడ్వైజరీ కమిటీ హెడ్ అశోక్ మల్హోత్రా నిర్వహించిన ఇంటర్వ్యూలో వీరిరువురూ పాల్గొన్నారు. కమిటీ సభ్యులు వారిని పలు ప్రశ్నలు అడిగారు. తదుపరి గంభీర్, రామన్‌లు తమ అనుభవాలు తదితర వివరాలను ప్రజెంటేషన్ ఇచ్చారు. సుమారు 40 నిముషాల పాటు ఈ ఆన్ లైన్ ఇంటర్వ్యూ జరిగింది. టీమిండియా కోసం వచ్చే మూడేళ్ల పాటు తమ అనుభవాలను ఎలా ఉపయోగిస్తారనే దానితో పాటు, పూర్తి స్థాయిలో సర్వీసు అందించేందుకు ఉన్న అవకాశాలను గూర్చి ఇరువురూ ఇంటర్వ్యూలో విపులీకరించారు. కాగా ప్రస్తుత టీ 20 వర్ల్ కప్-2024 టోర్నీ పర్యటనలో ఉన్న టీమిండియాతో పాటు, వారితో ఉన్న హెచ్ కోచ్, బ్యాటింగ్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం గత ఏడాది నవంబరు నెలతో ముగిసింది. అయితే అమెరికా, వెస్టిండీస్‌లలో జరుగుతున్న టీ 20 ప్రపంచ కప్ కోసం ద్రవిడ్‌కు తాత్కాలికంగా పొడిగింపు ఇచ్చారు. ఈ నేపథ్యంలో కొత్త కోచ్ కోసం ఇది వరకే భారత్ క్రికెట్ కంట్రోలు బోర్డు (బిసిసిఐ) అన్వేషణ ప్రారంభించింది. ఇందులో భాగంగా హెడ్ కోచ్ పదవి భర్తీ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు, దరఖాస్తుల స్వీకరణ, స్క్రూటినీ పూర్తియ్యాయి. స్క్రూటినీ పూర్తయ్యాక చివరకు ఇద్దరిని ఎంపిక చేసింది. వీరిలో గంభ్రుర్, రామన్‌లలో ఒకరిని ఖాయం చేసేందుకు క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగానే తుది ఇంటర్వ్యూను ఏర్పాటు చేసింది. ఇంటర్వ్యూ ముగిసిన తర్వాత క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఇచ్చిన నివేదికలో సిఫార్సు చేసిన మేరకు నిర్ణయాన్ని వెలువరించాలనే యోచనలో క్రికెట్ కంట్రోల్ బోర్డు ఉంది.




# భారత్ ఆర్చరీ టీమ్‌కు టాప్ సీడింగ్



**ఢిల్లీ:** ప్రపంచ కప్ ఆర్చరీ స్టేజ్-3 టోర్నీ కాంపౌండ్ విభాగంలో భారత్ మహిళల, పరుషుల జట్లకు టాపన సీడింగ్ లభించింది. టర్కీలోని అంటాల్యాలో జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో ఆసియా క్రీడల ఛాంపియన్, ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ వెన్నం జ్యోతి సురేఖ, ప్రపంచ చాంపియన్ అదితి స్వామీ, ప్రణీత్ కౌర్‌లతో కూడిన భారత్ మహిళల జట్టు 2100 పాయింట్లు స్కోర్ చేసి టాప్ ర్యాంక్‌లో నిలిచింది. ఫలితంగా టీమ్ విభాగంలో భారత్ జట్టు నేరుగా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. జ్యోతి సురేఖ 705 పాయింట్లతో 2వ స్థానంలోన, అదితి 699 పాయింట్లతో 10వ స్థానంలో, పరిణత్ 696 పాయింట్లతో 14వ స్థానంలో నిలిచారు. నఅలాగే భారత్ పురుషుల కాంపౌండ్ జట్టు క్వాలిఫయింగ్‌లో భారత్ జట్టు అగ్రస్థానాన్ని దక్కించుకుంది. 710 పాయింట్లతో ప్రియాంశ్, 710 పాయింట్లతో అభిషేక్ వర్మ, 705 పాయింట్లతో ప్రథమేశ్‌లతో కూడిన భారత్ పురుషుల కాంపౌండ్ జట్టు క్వాలిఫయింగ్ రౌండ్‌లో 2125 పాయింట్లు సాధించి అగ్రస్తానాన్ని దక్కించుకుంది.

# చెస్ టోర్నమెంట్‌లో టైటిల్ దక్కించుకున్న అర్జున్

**ఢిల్లీ:** తెలంగాణ యువ చెస్ ఆటగాడు ఇరిగేసి అర్జున్ ఖాతాలో మరో ప్రతిష్టాత్మక టైటిల్ చేరింది. ఆర్మేనియాలోని జెర్ముక్ వేదికగా జరిగిన స్టెపన్ అవగ్యన్ మెమోరియల్ చెస్ టోర్నీమెంట్‌లో అర్జున్ విజేతగా నిలిచాడు. ఈ చెస్ టోర్నమెంట్ చివరి 9వ రౌండ్‌లో నల్లపావుతో బరిలోకి దిగిన అర్జున్, ఆర్మేనియాకే చెందిన పెట్రోస్యన్‌తో గేమ్‌ను 43 ఎత్తుల్లో డ్రా చేసుకున్నాడు. దీంతో 6.5 పాయింట్లతో అర్జున్ టైటిల్ నెగ్గాడు.

ఈ టోర్నీలో 9 గేములు ఆడిన అర్జున్ నాలుగింటిలో గెలిచి 5గేమ్‌లను డ్రా చేసుకున్నాడు. పెట్రోస్యన్‌తో మ్యాచ్ కంటే ముందే రష్యా ఆటగాడు వోలోడర్ ముర్జిన్‌ను ఓడించి మరో రెండు రౌండ్లు ఉండగానే టైటిల్ ఖాయంచేసుకున్నాడు. తాజావిజయంతో ప్రపంచ చెస్‌లైవ్ ర్యాంకింగ్స్‌లో2,778 పాయింట్లతో నాలుగోస్థానానికి దూసుకెళ్లాడు. కార్ల్‌సన్, నకమురి, ఫాబియానో తొలి మూడు స్థానాల్లో ఉన్నారు.

# వాణిజ్యం

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో బుధవారం ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన సూచీలు ఆద్యంతం అదే జోరును కొనసాగించలేకపోయాయి. కొత్త గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా ఆరంభ లాభాలు ఆవిరయ్యాయి. చివరికి సెన్సెక్స్ 36 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 41 పాయింట్లు నష్టపోయింది. ఉదయం 77,543 పాయింట్ల వద్ద ఉత్సాహంగా మొదలైన సెన్సెక్స్ ఒక దశలో 77,851 పాయింట్ల వద్ద సరికొత్త జీవనకాల గరిష్టానికి చేరింది. అయితే దేశీయంగా దిగ్గజ రంగ షేర్లలో అమ్మకాలు సూచీలను దెబ్బ తీశాయి. దీంతో ఇంట్రాడేలో 76,954 పాయింట్ల కనిష్టానికి చేరిన సూచీ, చివరికి 36.45 పాయింట్ల స్వల్పంగా లాభపడి 77,337.59 పాయింట్ల వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 23,412-23,664 పాయింట్ల మధ్య కదలాడింది. మార్కెట్ ముగిసే సమయానికి 41.90 పాయింట్లు నష్టపోయి 23,516 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.45 వద్ద ముగిసింది. బ్యాంకింగ్, ఐటి మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టాలను చవిచూశాయి. మెటల్, చమురు, రియాల్టీ, ఆటో మొబైల్ సూచీలు 1-3 శాతం మేర నష్టపోయాయి. నిఫ్టీలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి, ఎల్‌అండ్‌టి, హిండాల్కో, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# 'టాటా' వాహనాల ధరల పెంపు




**ముంబై, జూన్ 19:** ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటామోటార్స్ మరోసారి వాహనాల ధరల పెంపునకు సిద్ధమైంది. వాణిజ్య వాహనాల ధరలను పెంచనున్నట్లు బుధ వారం ప్రకటించింది. ఎక్స్ షోరూం ధరలపై 2 శాతం వరకు పెంపు ఉంటుందని పేర్కొంది. కొత్త ధరలు జులై 1 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. నిర్వహణ వ్యయాలు, ముడి సరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాటా మోటార్స్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. నిర్దిష్ట మోడల్, వేరియంట్ ఆధారంగా ధరల పెంపులో మార్పు ఉంటుంది. అయితే కంపెనీ వాణిజ్య వాహన ధరల్ని పెంచడం ఈ యేడాదిలో ఇది మూడోసారి. మరోవైపు కంపెనీ టాటా మోటార్స్‌ను రెండు వేర్వేరు నమోదిత సంస్థలుగా ప్రకటించింది. ఇకపై కమర్షియల్ వాహనవిభాగం, దాని పెట్టుబడులు ఓ సంస్థగా ఉంటాయి. ప్యాసింజర్, ఎలక్ట్రిక్, జాగ్వార్ ల్యాండ్‌రోవర్‌తో కూడిన ప్రయాణికుల వాహనవిభాగం, దాని పెట్టుబడులు ఇంకో సంస్థగా ఉండనున్నాయి.

# ఎంపిక చేసిన మార్గాల్లో ప్రీమియం ఎకానమీ సేవలు

**న్యూఢిల్లీ, జూన్ 19:** దేశీయంగా ఎంపిక చేసిన కొన్ని మార్గాల్లో జులై నుంచి ప్రీమియం ఎకానమీ సేవలు ఆరంభిస్తున్నట్లు ఎయిరిండియా ఓ ప్రకటనలో తెలియచేసింది. దేశీయ సంస్థల్లో ప్రస్తుతం విస్తారా మాత్రమే డొమెస్టిక్ మార్గాల్లో ఈ శ్రేణి సేవలు అందిస్తోంది. ఇప్పటికే మూడు శ్రేణుల కాన్ఫిగరేషన్‌తో రెండు ఏ320 నియో విమానాల్లో మార్పులు చేయించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. వీటిల్లో 8 బిజినెస్ క్లాస్, అదనపు లెగ్ రూమ్‌లతో మరో 24 ప్రీమియం ఎకానమీ, 132 ఎకానమీ సీట్లు ఉండనున్నట్లు వెల్లడించింది.

తమ అతిథులకు మెరుగైన ఆప్షన్లు ఉండాలనే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు సంస్థ పేర్కొంది. తమ చిన్న శ్రేణి విమానాల్లో తొలిసారి ఎయిరిండియా ఇటువంటి సేవలను అందుబాటులోకి తెచ్చింది. 'మా విమానాల్లో ప్రయాణ అనుభవాన్ని మెరుగుపర్చేలా చిన్నశ్రేణి విమానాల్లో ఇంటీరియర్‌లో మార్పులు చేసి త్రీక్లాస్ క్యాబిన్‌ను అందుబాటులోకి తెచ్చాం' అని ఎయిరిండియా సిఇఒ, ఎండి క్యాంప్‌బెల్ విల్సన్ పేర్కొన్నారు. కంపెనీ నిర్వహిస్తున్న దేశీయ, స్వల్పదూరం ప్రయాణించే అంతర్జాతీయ విమానాల్లో ఈ సౌకర్యాలను తొలుత అప్‌గ్రేడ్ చేయనున్నాయి. వీటిల్లో ఎయిర్ బస్ ఏ350, బోయింగ్ బి777 విమానాలు ఉండ




నున్నాయి. ఇక పెద్ద విమానాల్లో రానున్న రెండేళ్లలో ఇటువంటి అప్‌గ్రేడ్లు చేసే అవకాశం ఉంది. వచ్చే యేడాదిలోపు ఎయిరిండియా త్రీక్లాస్ కాన్ఫిగరేషన్‌ను మొత్తం చిన్న ఆకారం విమానాల్లో సిద్ధం చేయాలని ప్లాన్ చేస్తోంది. ప్రస్తుతం ఉన్న విమానాలను మెల్లగా రీఫిటింగ్‌కు పంపనున్నారు. కొత్తగా వచ్చేవి మాత్రం త్రీక్లాస్ కాన్ఫిగరేషన్‌తోనే వస్తాయి.

# ఇండస్ టవర్స్‌లో ఎయిర్‌టెల్ వాటా విక్రయం..

**ముంబై, జూన్ 19:** బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లో ఇండస్ టవర్స్ లిమిటెడ్ కంపెనీ షేర్లు ఫోకస్‌లో కొనసాగుతున్నాయి. వాస్తవానికి వొడాఫోన్ సంస్థ తన టవర్స్ వ్యాపారంలో దాదాపు 20శాతం విక్రయించడంతో పెద్ద ప్రకంపనలు నమోదయ్యాయి. ఈ క్రమంలో భారీగా కంపెనీ షేర్లు బుధవారం చేతులు మారాయి. టెలికం దిగ్గజం ఎయిర్‌టెల్ బుధవారం ఇండస్ టవర్స్ కంపెనీలో ఒకశాతం వాటాను కొనుగోలు చేయడం విశేషం. ఈ క్రమంలో టెలికం దిగ్గజం ఏకంగా 2.695 కోట్ల ఈక్విటీ షేర్లను కొనుగోలు చేసింది. అయితే దీనికి ముందు ఇండస్ టవర్స్ వ్యాపారంలో ఎయిర్‌టెల్ 47.95 శాతం వాటాను హోల్డ్ చేస్తోంది. వొడాఫోన్ గ్రూప్ ఇండస్ టవర్స్ కంపెనీకి చెందిన 53.3 కోట్ల షేర్లను విక్రయించి రూ.17,065 కోట్లను సమీకరించింది. వొడాఫోన్ తన ఆర్థిక పరిస్థితులను క్రమబద్ధీకరించడానికి ఈ విక్రయం తీసుకుందని వెల్లడైంది. అయితే ఇంట్రాడేలో ఇండస్ టవర్స్ కంపెనీ షేర్లు దాదాపు 6శాతం పడిపోయాయి. బ్రిటన్‌కు చెందిన వొడాఫోన్‌గ్రూప్ ఇండస్ టవర్‌నస కంపెనీలో దాదాపు 19శాతం వాటాను బ్లాక్ డీల్ ద్వారా విక్రయించింది. అయితే బ్లాక్ డీల్ లావాదేవీకి ముందు, వొడాఫోన్ గ్రూప్ 567.2 మిలియన్ షేర్లను లేదా టవర్ కంపెనీలో 21శాతం వాటాను కలిగి ఉంది. అదే సమయంలో బ్లాక్ డీల్ కోసం ధర బ్యాండ్ ఒకోనక షేరుకు రూ.310-341 మధ్య నిర్ణయించబడింది.




# 49% పెరిగిన డిజిటల్ రుణాలు

**ముంబై, జూన్ 19:** డిజిటల్ రుణాల గురించి ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ, వాటి డిమాండ్ మాత్రం గణనీయమైన వేగంతో పెరుగుతోంది. తాజాగా పరిశ్రమల సంఘం ఫిన్‌టెక్ అసోసియేషన్ ఫర్ కన్స్యూమర్ ఎంపవర్‌మెంట్ (ఫేస్) నివేదిక 2023-24 ఆర్థిక సంవత్సరంలో డిజిటల్ రుణాలు ఏకంగా 49శాతం పెరిగి రూ.1.46 లక్షల కోట్లకు చేరుకున్నాయని వెల్లడించింది. అలాగే డిజిటల్ రుణాలసంఖ్య 35శాతం పెరిగి 10కోట్లకుపైగా చేరాయని తెలిపింది. మొత్తం 37 రిజిస్టర్డ్ ఫిన్‌టెక్ కంపెనీల నుంచి ఫేస్ సమాచారం సేకరించింది. డిజిటల్ రుణాల విషయంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆందోళనలు వ్యక్తం చేస్తూనేఉంది. అటువంటి రుణాల్లో జరిగే మోసాలను అరికట్టేందుకు ఆర్‌బిఐ మార్గదర్శకాలను రూపొందిస్తోంది. నివేదిక ప్రకారం, ఈ యేడాది మార్చి త్రైమాసికంలో ఫిన్‌టెక్ కంపెనీలు సగటున రూ.13,418 రుణాన్ని అందించాయి. మొత్తం రూ.40,322 కోట్ల విలువైన 2.69 కోట్ల రుణాలను పంపిణీ చేశాయి. గతేడాది ఇదే సమయంలో సగటు డిజిటల్ రుణం రూ.12,648గా ఉందని పేర్కొన్నాయి.

# భారీగా బంగారం, వెండి దిగుమతులు

**న్యూఢిల్లీ, జూన్ 19:** యుఎఇ నుంచి బంగారం, వెండి దిగుమతులు గత ఆర్థిక సంవత్సరంలో గణనీయంగా పెరిగాయి. 210 శాతం అధికంగా 10.7 బిలియన్ డాలర్ల విలువైన బంగారం, దిగుమతులు నమోదైనట్లు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీయేటివ్ (జిటిఆర్ఐ) సంస్థ అధ్యయనంలో తెలిసింది. 2022-23లో బంగారం, వెండి దిగుమతుల విలువ 3.5 బిలియన్ డాలర్లుగానే ఉంది. భారత్-యుఎఇ సమగ్ర అర్థిక భాగస్వామ్య ఒప్పందం (సిఇపిఎ) కింద యుఎఇకి భారత్ కల్పించిన కస్టమ్స్ డ్యూటీ రాయితీలే ఈ పెరుగుదలకు కారణమని జిటిఆర్ఇ ఓ నివేదికలో వెల్లడించింది. పెరిగిన దిగుమతులను నియంత్రించేందుకు కస్టమ్స్ డ్యూటీ రాయితీలను సమీక్షించాల్సిన అవసరాన్ని ప్రస్తావించింది. యుఎఇ నుంచి వెండి దిగుమతులపై 7శాతం టారిఫ్ రాయితీని భారత్ కల్పిస్తోంది. దిగుమతుల పరిమాణంపై ఎలాంటి పరిమితి విధించలేదు. అదే బంగారం అయితే ఒక ఆర్థిక సంవత్సరంలో 160 మెట్రిక్ టన్నుల వరకు ఒక శాతం డ్యూటీ రాయితీ కింద అనుమతించింది. 2022 మే నుంచి రెండు దేశాల మధ్య సిఇపిఎ అమల్లోకి వచ్చింది. దీనికి తోడు గిఫ్ట్ సిటీలోని 'ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్ఛేంజ్' ద్వారా యుఎఇ నుంచి ప్రైవేట్ సంస్థలు బంగారం, వెండి దిగుమతులకు ప్రభుత్వం అనుమతించింది. బంగారం, వెండి మినహా యుఎఇ నుంచి ఇతర ఉత్పత్తుల దిగుమతులు గత ఆర్థిక సంవత్సరంలో క్షీణించాయి. 2022-23లో 48బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు యుఎఇ నుంచి భారత్‌కు రాగా 2023-24లో 9.8శాతం తక్కువగా 48బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. యుఇఎ నుంచి బంగారం, వెండి దిగుమతులు ఇక ముందూ ఇదే స్థాయిలో కొనసాగకపోవచ్చని జిటిఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. ఎందుకంటే యుఎఇలో బంగారం లేదా వెండితవ్వకాలు లేవని, ఆ దేశానికి ఈ ఉత్పత్తుల ఎగుమతులతో ఒనగూడే అదనపు విలువ ఏమంత ఉండదన్నారు. 'ప్రస్తుతం భారత్‌లో బంగారం, వెండి ఆభరణాల దిగుమతులపై 15శాతం సుంకం అమలవుతోంది. ఇదే అసలు మూలంలోని సమస్య. టారిఫ్‌లను 5శాతానికి తగ్గించినట్లయితే అక్రమ రవాణా, దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుది' అని శ్రీవాస్తవ అభిప్రాయపడ్డారు. యుఎఇ నుంచి దిగుమతులపై తక్కువ టారిఫ్ నేపథ్యంలో ఆర్బిట్రేజ్ ట్రేడింగ్‌ను నియంత్రించేందుకు రాయితీతో కూడి కస్టమ్స్ సుంకాలను సమీక్షించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.



# 4% తగ్గిన డీజిల్ డిమాండ్

**న్యూఢిల్లీ, జూన్ 19:** దేశవ్యాప్తంగా జూన్ ప్రథమార్థంలో డీజిల్ వినియోగం 4శాతం క్షీణించింది. కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న తీవ్ర వేడి వాతావరణ పరిస్థితులు రవాణాపై ప్రభావం చూపించడం వల్లే వినియోగం తగ్గినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఎన్నికల తరుణంలో ఇంధన విక్రయాలు పెరుగుతుంటాయి. కానీ ఈ యేడాది ఎన్నికల సమయంలో వినియోగం నెలవారీగా క్షీణిస్తూ వచ్చింది. ఎన్నికలు ముగిసిన మరుసటి నెలలోనూ వినియోగం తగ్గడం వాతావరణ పరిస్థితుల వల్లేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. జూన్ 1 నుంచి 15 మధ్య 3.95 మిలియన్ టన్నుల డీజిల్ విక్రయాలు నమోదైనట్లు ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ సంస్థల గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. క్రితం యేడాది ఇదే కాలంలోని గణాంకాలతో పోలిస్తే 3.9శాతం తక్కువ కావడం విశేషం. అంతేకాకుండా ఈ యేడాది మార్చిలో 2.7శాతం, ఏప్రిల్‌లో 2.3 శాతం, మే నెలలో 1.1 శాతం చొప్పున డీజిల్ విక్రయాలు క్షీణించాయి. ఇక జూన్ మొదటి 15 రోజుల్లో పెట్రోల్ అమ్మకాలు 1.42 మిలియన్ టన్నులుగా ఉన్నాయి. క్రితం యేడాది ఇదే కాలంలోనూ 1.41 మిలియన్ టన్నుల విక్రయాలే జరిగాయి. మే నెల మొదటి అర్థ భాగంలోని విక్రయాలతో పోల్చి చూస్తే అమ్మకాలు 3.6శాతం తగ్గాయి. వేసవిలో అధిక వేడి నుంచి ఉపశమనం కోసం కార్లలో ఏసీ వినియోగం పెరుగుతుంది. ఇది అధిక ఇంధన వినియోగానికి దారితీస్తుంది. అయినా కానీ, ఈ వేసవిలో ఇంధన అమ్మకాలు క్షీణించాయి. ఏప్రిల్‌లో పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.2 చొప్పున ప్రభుత్వ రంగ సంస్థలు తగ్గించడం కూడా అమ్మకాలకు ప్రేరణ నివ్వలేదని తెలుస్తోంది. పెట్రోలియం ఉత్పత్తుల మొత్తం అమ్మకాల్లో డీజిల్ వాటా 40శాతంగా ఉంటోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.